Vol. II
No. 2

22nd February, 1980,
(Friday)
3 Phalgun, 1901 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 99 |
| Short Notice Question and Answer. | .. 122 |
| Matters Under Rule 329: | |
| re: (1) Non-fixing up of Rates and Grades by the Tobbacco Board. | .. 123 |
| re: (2) Non-purchase of F.V.C. Tobbacoo by the Companies. | ... 123 |
| re: (3) Acute Shortage of Drinking Water in Eluru. | .. 127 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: (1) Non-payment of Purchase Money to the Natu Tobbacco Growers. | .. 130 |
| re: (2) Breaking open of the Houses of Harijans of Karidikonda Village of Gooty Taluk. | .. 132 |
| re: (3) Non-announcement of Results of the Entrance Test of the Post-Graduate Medical Courses. | .. 13[illegible] |
| re: (4) Steps proposed to be taken to protect the [illegible] Plants. | [illegible] |
| Papers Laid on the Table. | [illegible] |
| Papers Placed on the Table: | |
| B.A.C. Report | |

[illegible]

THE

# ANDHRA PRADFSH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Eighth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 22nd February, 1980.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Appointment of Lady Doctor in Every Primary Health Centre

85—

*5628 Q.—Sri B. Armugam (Vepanjeri):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there is any proposal to appoint one lady doctor in every Primary Health Centre of the Samithi; and

(b) if not, whether there is any other proposal under consideration to remove this draw back?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్):—(ఎ) లేదండి.

(బి) ఏట్టి ప్రతిపాదన లేదు.

శ్రీ బి. అర్ముగం,—అధ్యక్షా, పురుషుని వ్యాధి గురించి మేల్ డాక్టరుకు చెప్పుకోనడానికి అవకాశం వుంది. అదేవిధంగా కొన్ని సందర్భాలలో స్త్రీలు స్త్రీ డాక్టర్లకు చెప్పుకోవలసి వుంటుంది. మేల్ డాక్టర్లకు చెప్పడానికి వీలుండదు. ప్రతి సమితిలోను లక్ష జనాభా ఉన్నచోట 2, 3 మేల్ డాక్టర్సు ఉంటున్నారు కాని లేడీ డాక్టరు ఉండడం లేదు. కాబట్టి కనీసం ఒక లక్ష జనాభా వున్నచోట అయినా ఒక లేడీ డాక్టరును వేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్:—యార్డు స్టికు ప్రకారంగా ముగ్గురు మెడికల్ ఆఫీసర్స్‌ను 1/4 ఆఫ్ ది టోటల్ నెంబర్ ఆఫ్ ప్రయిమరీ హెల్తు సెంటర్స్‌లో వేయాలనే ప్రతిపాదన వుంది. మాకు 420 ప్రయిమరీ హెల్తు సెంటర్స్ వుంటే ఇప్పుడు మేము 1/4 పై థర్డు మెడికల్ ఆఫీసరును వేయాలని అనుకొంటున్నాం.

* An asterirsk before the name indicates confirmation by the Member.

ఎక్కడైతే భార్యాభర్తలిద్దరూ డాక్టర్స్‌గా వుంటారో అక్కడ వారిని వేయడానికి మాకు యిబ్బంది లేదు. ఆ విధంగా మేము వేయడం కూడా జరిగింది. 7 ప్రాథమిక కేంద్రాలను మాత్రమే 30 పడకగదుల హాస్పిటలుగా మార్చడం జరిగింది. అక్కడ మేము లేడీ డాక్టరును నియమిస్తున్నాము. లేడీ మెడికల్ ఆఫీసర్స్ మన దగ్గర చాలా తక్కువగా వున్నారు. అందుచేత పబ్లిక్ సర్వీసు కమీషన్ నుంచి ఈ పరిధను తీసివేసి ప్రభుత్వం కమిటీ వేసి వారిని సెలక్టు చేయమని చెప్పడం జరిగింది. దానిలో సుమారు 100 మంది లేడి మెడికల్ ఆఫీసర్స్‌ను రిక్రూట్ చేయబోతున్నాము దాని తరువాత కొంత ఇబ్బంది తగ్గుతుంది. అసలు తాలూకా హాస్పిటల్సులోనే చాలా చోట్ల లేడీ డాక్టర్సు లేరు. ఇప్పుడు వారిని రిక్రూట్ చేసుకోవడంవల్ల కొంతవరకు సౌలభ్యం కావచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :— రెండు పోస్టులు ఉన్నచోట ఒక పోస్టులో అయినా లేడీ డాక్టరును అప్పాయింటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇప్పుడు తాలూకా హాస్పిటల్సులోనే లేరు అంటే ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు పోయే పరిస్థితి లేదు. ఎక్కడైనా భార్యాభర్తలిద్దరూ మెడికల్ ఆఫీసర్సు అయితే వారి కన్‌సెంటుతో మేము వేస్తున్నాము. లేకపోతే ఈనాటి పరిస్థితులలో కొంత వీలు కాదు.

శ్రీ ద్రోణరాజు సత్యనారాయణ (పెందుర్తి) —ఈ రాష్ట్రంలో మొత్తం 420 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయని మంత్రిగారు చెప్పారు. ఇందులో 1/4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేడీ డాక్టర్సు ఉన్నారని అన్నారు. అంటే దాదాపు 105 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేడీ డాక్టర్సు ఉన్నారన్న మాట.

Sri A. Madan Mohan :—Sir, I have not said that, I said that within 420 Primary Health Centres, we propose to appoint a third Medical Officer in 1/4 of 420 PHC., It comes to about 105, but not about the Lady Medical Officers.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :—ఇప్పుడున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేడీ డాక్టర్సు ఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నారు. ఇప్పుడు ఏమైనా ఖాళీలు ఉన్నాయా ? ఉంటే వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేడీ మెడికల్ - ఆఫీసరును వేయాలనేది లేదని నేను మొదటే చెప్పాను ఎక్కడైనా భార్యాభర్తలుండి, వారి కన్‌సెంటు ఉంటే అక్కడ మేము వేసాము. అటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఇవి కాకుండా 30 పడకగదులగా తీసుకున్న 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. అక్కడ లేడీ మెడికల్ ఆఫీసరు నియామకం గురించి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—ఇప్పుడు కుటుంబ సంక్షేమ పథకం క్రింద ట్యూబెక్టమీ, తదితర ఆపరేషన్సు జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేడీ డాక్టర్సు చాలా అవసరం. ప్రభుత్వం తిరిగి పునరాలోచన చేసిన వెంటనే అక్కడ లేడీ డాక్టర్సును నియమించడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :—వీటికోసం మేము ఎన్నో క్యాంపులు జరుపుతున్నాము ఎక్కడెక్కడైతే ట్యూబెక్టమీ ఆపరేషన్సు కాంపు జరుపుతున్నామో అక్కడ స్పెషల్ మెడికల్ కంటిన్జెంటు, లేడీ మెడికల్ ఆఫీసర్సును పంపించి జరుపుతున్నాము.

Complaints against the Director of Post-Graduates Centre, Anantapur

87—

*3939-(K) Q.—Dr. V. Sivarama Krishna Rao (Badwel):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that about twenty Legislators submitted a memorandum in the month of September, 1978 to the Governor of Andhra Pradesh levelling certain complaints against the Director of Post-Graduate Centre, Anantapur:

(b) if so, the nature of charges;

(c) whether some members of executive council of the Centre also made some other complaints to the Government:

(d) if so, the action taken by the Government; and

(e) if no action has been taken the reasons therefor?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి):—(ఎ) అవునండి.

(బి) ఆ పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రంలో విద్య, ఆర్థిక, పరిపాలనా, వ్యవహారాలలో అక్రమాలు జరుగుతున్నట్లుగా కొన్ని ఫిర్యాదులు అందాయి.

(సి) అవునండి.

(డి) ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్‌ను విచారణాధికారిగా నియమించి, సదరు ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరిపించింది. ఆ కేంద్రంలో డా. శ్రీదేవి గారిని రిలీవు చేస్తూ క్రొత్త డైరెక్టరు చార్జి తీసుకొన్నారు. అందువల్ల, కార్యనిర్వాహక మండలిలో సంప్రదించి అవసరమైతే తగు చర్య తీసుకొనేందుకుగాను విచారణ నివేదిక ప్రతి ఒకటి ఆయనకు పంపటం జరిగింది ఇప్పటి డైరెక్టరు అప్పటి డైరెక్టరు డా. శ్రీదేవిగారికి ఆ విచారణ నివేదిక ప్రతిని పంపుతూ, ఆ నివేదికలో పేర్కొన్న వివిధ అంశాలపై

ఆమె అభిప్రాయాలను తెలియజేయవలెనందని కోరారు. తిరుగు రశీదు ముట్టే విధంగా రిజిస్టరు పోస్టులో పంపబడిన ఆ నివేదిక నిరాకరించబడింది అని తెలుపుతూ పోస్టాఫీసు వారు వాపసు వేశారు. అందుచేత పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రం ఈ విషయంలో తీసుకోదగు తదుపరి చర్యల గురించి యోచిస్తున్నది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :—ఆమెకు పోస్టులో పంపించినటువంటి దానిని తీసుకోకుండా నిరాకరించింది. అసలు ఆమె మీద ఉన్న కంప్లయింట్సు ఏమిటి ? ఆ కంప్లయింట్సు మీద దర్యాప్తు చేయబడింది కదా ? దానిపైన తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ యాక్టు ప్రకారంగా ఆమె మీద ఏదైనా చర్య తీసుకోవాలంటే ముందు ఎంక్వయిరీ చేసిన తరువాత ఆ ఎంక్వయిరీలో ఉన్న ఎలిగేషన్సు మీద ఏ రిపోర్టు అయితే ఎంక్వయిరీ ఆఫీసరు ఇచ్చాడో ఆ రిపోర్టు మీద ఆమె సంజాయిషీని తెలియజేయవలసిందిగా ఆమెకు ఎక్స్‌ప్లెయిన్ చేసేటటువంటి అవకాశం ఇవ్వాలి. ఇచ్చిన తరువాత ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆఫ్ ది పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు నిర్ణయం తీసుకున్న తరువాత మాత్రమే చాన్సలర్ ఏదైనా చర్య తీసుకోనడానికి అవకాశం ఉంటుంది. అయితే దురదృష్టవశాత్తు ఆమె టరం అయిపోయి ఆమె వెళ్ళిపోయిన తరువాత ఆమె ఎడమెంటు యాటిట్యూడ్ తీసుకున్నది కనుక ఆ రిపోర్టు కాపీని ప్రస్తుత డైరక్టరుకు పంపించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిలులో వారు తీసుకోదగినటువంటి చర్య సూచించినటువంటిది ఏమిటి అని వారికి నివేదించడం జరిగింది. వారు ఏమైనా చర్య తీసుకొనడానికి సజెస్టు చేసిన తరువాత తదుపరి చర్యను గురించి ఆలోచించడం జరుగుతుంది. ఆమెపైన దాదాపు 37 ఎలిగేషన్సు ఉన్నాయి. ఆ ఎలిగేషన్సు అన్నీ చదవమంటే చదువుతాను.

8-40 a.m. శ్రీ పూల సుబ్బయ్య :—ఆ 37 చదువనవసరం లేదు, అందులో ప్రధానమైనవి చదవండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ప్రధానం, అప్రధానం అని కాదు. వాటిని ఆ విధంగా చూడాలంటే టైము పడుతుంది.

I have no objection to pass on this to the hon'ble Member and he can look into this and pass it on to this House.

శ్రీ పూల సుబ్బయ్య:—మొత్తం టేబిల్ మీద పెట్టించండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—టేబిల్ మీద పెట్టడం అనవసరం ఇది రిపోర్టు స్టేజిలో ఉంది కాబట్టి. కావాలంటే చదివి వినిపిస్తాను.

Mr. Speaker:—Instead of reading all those allegations, you can just give the gist of the same.

Sri B. Venkatrama Reddy;—Yes Sir (1) Sri M. Kutumbha Rao Controller of Examinations S. V. University. was brought to the

Post-Graduate Centre as Administrative officer by Dr. Sridevi. He was sent back to the parent institution after 16 months without any charge. This is not held true.

(2) Former Director, P. G. C., appointed Dr. Venkata Reddy, as Admiministrative Officer on her own and against the specific recommendations of the Appointment Committee. The Officer Till-treated both the teaching and non-teaching staff and committed many administrative lapses.

This was proved beyond doubt that the former Director has not followed the prescribed procedure in appointing the Administrative Officer.

(3) The appointment of Dr. Unock as Reader in the leave vacancy of Sri Mahadev Sastry on the specific condition that he should leave the Centre....

శ్రీ పూల సుబ్బయ్య:—ఎలిగేషన్స్ కన్సరన్డ్ డిపార్టుమెంటుకి ఎప్పుడు వచ్చాయి. దానిపైన ఎప్పుడు ఎంక్వయిరీ కాల్ ఫర్ చేశారు?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—తేదీ ఏక్చువల్ గా నా దగ్గర సమాచారం లేదు గాని 20 మంది ఎం ఎల్.ఏలు రిపోర్టు ఇచ్చిన తరువాత మేము వెంటనే దానిమీద దర్యాప్తు చేయమని గవర్నమెంటులో డెసిషన్ తీసుకొని డైరెక్టరుని ఎప్పాయింటు చేయడం జరిగింది. జూలైలో అప్పాయింటు చేయడం జరిగింది. రెండు మూడు నెలలలో వారు రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. గవర్నరుగారి దగ్గర నుంచి 29-12-79 మాకు ఒక లెటరు వచ్చింది. దానికి మేము రిప్లయి యిస్తూ ఇట్లా డైరెక్టర్ ఆఫ్ హాయర్ ఎడ్యుకేషనుని అప్పాయింటు చేయడం జరిగిందని చెప్పడం కూడా జరిగింది. దీంట్లో ఏమీ జాప్యం జరగలేదన్న మాట ఖచ్చితంగా చెబుతున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—ఆలస్యం లేకుండా చేస్తున్నారు సరే. 20 మంది ఎం.ఎల్.ఏ. లు 1978 వ సంవత్సరం సెప్టెంబరులో ఇచ్చినట్లు ఉన్నది. మరి ఇంత ఆలస్యము అవడానికి కారణం ఏమిటి ? ఇప్పటికైనా సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి చర్య తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వారు 1978 సెప్టెంబరులో ఇచ్చారు అని అంటున్నారు. మేము ఫిబ్రవరిలో ఎంక్వయిరీ జరిపించడం జరిగింది. మొత్తం ప్రోసెస్ చేయాలి అంటే దానికి ఒక పద్ధతి ఉంది. నోటీసు పంపించవలసిన అవసరం ఉన్నది. 12-2-79 న రామచంద్రన్ గారిని అప్పాయింటు చేస్తూ జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. కాబట్టి దీంట్లో జాప్యం ఏమీ చేయలేదు. ఎంక్వయిరీ అన్నప్పుడు రికార్డ్సు అని తీసుకోవడం అది ఉంటుంది. ఆమె రికార్డ్సు ఇవ్వకుండా తటపటాయింపు చేయడం జరిగింది. అందుమీద చర్య తీసుకోవలసిన అవసరం వచ్చింది. ఆమె సక్రమంగా కోపరేట్ చేయలేదు. అందువల్ల ఏమైనా

జాప్యము ఉండవచ్చునేమో గాని ఎంక్వయిరీ ఆఫీసరుని అప్పాయింటు చేసేదానిలో ఏ మాత్రము జాప్యము లేదు అని మనవిచేస్తున్నాను.

### Conducting of Enquiry into various Complaints of Maladministration by Authorities of Nagarjuna University, Guntur.

88—

*4628 Q.—Sarvasri B. Sriramamurthy (Paravada) and S. Alwar Das (Visakhapatnam-I):—Will the Minister for Education be pleased to state:

(a) whether the Government have taken a decision to conduct an enquiry by a Commission into the various complaints of maladministration etc. by the authorities of the Nagarjuna University. Guntur; and

(b) the nature of complaints received and the final action taken thereon?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి):—(ఎ) అవునండి. అట్టి ఫిర్యాదులను గురించి విచారించడానికి ఒక సంఘం నియమించబడింది.

(బి) బోధన, బోధనేతర సిబ్బంది యొక్క అక్రమ నియామకాలు, పరీక్షలు నిర్వహించడంలో జాప్యంతో కూడిన అవకతవకలు, విశ్వవిద్యాలయం యొక్క కొన్ని భవనాల నిర్మాణంలో మోసం వంటి ఫిర్యాదులు వచ్చాయి ఈ విషయంలో విచారణ జరపడానికి ప్రభుత్వం నియమించిన సంఘం ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. ఆ నివేదిక పరిశీలనలో ఉంది. పరిశీలనలో ఉండడమే కాదు. ఈ సమాధానము తయారయిన తరువాత బహుశః నాగార్జున యూనివర్సిటీ సిండికేటుకి కామెంట్సు కోసం పంపడం జరిగింది. వెళ్ళిపోయిన వైస్ ఛాన్సలర్ కి కమ్యూనికేట్ చేయమని చెప్పి ఇప్పుడు ఉండే వైస్ ఛాన్సలర్ కి అది కమ్యూనికేట్ చేయడం జరిగింది చట్ట ప్రకారంగా.

### Irregularities in Declaration of Intermediate Results.

89—

*2078 Q.—Sri M, Venkaiah Naidu (Udayagiri):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that certain irregularities are found in declaration of intermediate results:

(b) whether the Government are aware that certain students who did not appear for the examinations were declared passed; and

(c) whether the Government ordered any enquiry into the publication of results?

శ్రీ భవనం వెంకట్రామరెడ్డి :—(ఎ) లేదండీ.

(బి) లేదండీ.

(సి) ఉత్పన్నము కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ఇంటర్ మీడియట్ రిజల్టులో కొన్ని తప్పులు పేపరులో పడితే నేను అది మంత్రిగారికి వ్రాశాను మంత్రిగారి నుండి మీ లెటర్ అందింది అని సమాధానం కూడా వచ్చింది ఇప్పుడు లేదని చెబుతున్నారు.

శ్రీ బి వెంకట్రామరెడ్డి:—మీరు వ్రాసిన లెటరులోని విషయాలు కరెక్టు కాదు అని తేలింది. అదే నేను ఇప్పుడు చెప్పాను. కరెక్టు కాదు అని మీరు రుజువుచేస్తే నాకు అభ్యంతరములేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— తమరు ఇప్పుడు ఇచ్చిన సమాధానంపైన నిలబడతారా ? Will the Minister is standing by his answer ? Can I take in that way ?

Mr. Speaker:—He shall stand by it . . .

Sri B. Venkatrama Reddy :—Sir, till such time he disapproves it.

(Laughter)

Losses Incurred by Agro Industries Corporation

90—

*5149 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy (Venka'agiri):— Will the Minister for Agriculture & Law be pleased to state:

(a) whether the Andhra Pradesh State Agro Industries Corporation is running on loss;

(b) if so, the reasons therefor;

(b) the names of industries started by the said Corporation since 1974; and

(d) the names of the industries that are going to be starred by the said Corporation before 31-3-1981?

శ్రీ వై. వెంకటరావు :—(ఎ) 1969-70 నుండి 1976-77 వరకు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు నష్టం వచ్చింది. కాని తాత్కాలిక లెక్కలను బట్టి 1977-78 నుండి దానికి లాభాలు వస్తున్నాయి. ఆ లెక్కలను ఆడిటు చేయవలసివుంది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) ఆ కార్పొరేషను ఈ క్రింది పరిశ్రమలను ప్రారంభించింది. ఆవి వాటికి కలిపిన పదార్థాలను ఉత్పత్తి చేస్తాయి.

| | | |
|---|---|---|
| 1. | సర్కార్ డీ-హైడ్రేట్సు లిమిటెడు. | డీ-హైడ్రేట్లు కూరగాయలు, దళ్వాలలో పండ్ల ఉత్పత్తులు, మామిడి గుజ్జు. |
| 3. | పారామౌంట్ ఆగ్రో కెమికల్స్ ప్రయివేటు లిమిటెడ్, జీడిమట్ల. | జింక్ సల్ఫేటు (ఎరువుల కోసం) |

(డి) ఈ క్రింది ప్రాజెక్టులు 1981 నాటికి ప్రారంభం కాగలవు. వాటి ఉత్పత్తి వివరాలు దిగువ విధంగా ఉండగలవు.

| | | |
|---|---|---|
| 1. | ఏ. సి. క్రోన్ ప్రొడక్ట్స ప్రయివేటు లిమిటెడు, నిజామాబాదు. | |
| 2. | సైటో కైమి ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడు, పటాన్‌చెరువు. | మొక్కలకు మైక్రోన్యూట్రియోట్సు |
| 3. | బి.హెచ్.సి. టెక్నికల్ కొవ్వూరు. | బి. హెచ్.సి. టెక్నికల్ మరియు ఫార్ములేషన్. |
| 4. | మలాథియాన్. పటన్‌చెరువు. | మలాథియాన్. |
| 5. | కోడూరులోని పండ్లు నిల్వచేయు ఫ్యాక్టరీని పెద్దదిచేయడం, హైదరాబాదు, కాకినాడ, అనంతరాజపేటలలో రడీటు సర్వ్ బెరేజి బాటిలింగ్ యూనిట్లను స్థాపించడం | పండ్ల రసాలు. |

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ సంస్థ మూడు సంవత్సరాల పూర్వం నష్టంలో ఉన్నట్లు ఆ మూడు సంవత్సరాల అవతల లాభంలో పడినట్లు చెబుతున్నారు ముందు నష్టము పోడిపోయి లాభంలో పడిందా? ముందు ఉన్న నష్టము ఎంత? ఇప్పుడు ఎంత లాభం వచ్చింది? అక్కడ పెట్టబోయే ఇండస్ట్రీస్ ఎప్పుడు ప్రారంభిస్తారు?

8-50 a. m. శ్రీ వై. వెంకటరావు: — అది 1969లో స్థాపించబడింది. స్థాపించిన సంవత్సరంలో 43 వేలు లాభం వచ్చింది అప్పటినుంచి వరుసన నష్టాలు వచ్చాయి. 1976 దాకా మొత్తం నష్టాలు మాస్తే దాదాపు 8 లక్షల 85 వేలు. 77-78లో 10 లక్షలు లాభం వచ్చింది. 78-79లో 6 లక్షలు, 79-70లో 27 లక్షలు ఉంటుందని అంచనా. నష్టాలు రావడానికి కారణం ఇది మొదటిలో అగ్రికల్చర్ ఇంజనీరింగు స్టాఫ్ దాదాపు 177 మందిని డిపార్టుమెంటాఫ్ అగ్రికల్చర్ నుంచి ఒక యూనిట్ 94 లక్షల మెషినరీ దీనికి ట్రాన్సఫర్ చేయడం జరిగింది. ఆ కారణంగా

స్టాఫ్ ఎక్కువ అయి మళ్ళా తిరిగి పంపడం, 6 లక్షల నుంచి 44 లక్షలదాకా వేజి బిల్లు కూడా ఎక్కువ అయితే 77లో నిర్ణయం తీసుకొని 430 మందిని తిరిగి డిపార్టుమెంటాఫ్ అగ్రికల్చర్ కి పంపడం జరిగింది, అలాగే డ్రాట్ ప్రోన్ ఏరియాలో బిల్డింగ్ ఏక్టివిటీస్ ఒక్కొక్కటి రు. 50 లక్షలు పెట్టి రిగ్గులు తీసుకువస్తే ఐడిల్ గా ఉండవలసిన పరిస్థితి వచ్చి తరువాత వాటిని పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు, గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంటుకు, ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు ట్రాన్స్ఫరు చేయడం జరిగింది. కొన్ని రిగ్గులు తీసుకోడం జరిగింది. సిస్టమాటిక్ ల్యాండు డెవలప్ మెంట్ క్రింద కమాండు ఏరియాలో తీసుకుంటే దానికి సెంటర్ నుంచి ఇటీవలే క్లియరెన్సు వచ్చింది. దానివల్ల కూడా కొంత ఐడిల్ గా ఉన్నందువల్ల ఆగివుంది. యూనిట్సు గురించి చూస్తే హెచ్.ఐ.ఎల్. యూనిట్ 5 కోట్ల ప్రాజక్టు పూర్తయింది. సదరన్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్స్ అన్నిటికీ దాంట్లో పార్టిసిపేషన్ ఉంది. దాదాపు 3,300 టన్నుల టెక్నికల్ గ్రేడు తయారు చేస్తుంది. అలాంటి వాటిలో అదే మొదటిది. ఇది కొవ్వూరులో స్థాపించాము. అక్కడ ఫోరైడు అనే రా మెటీరియల్ ఎక్కువగా ఉన్నందువల్ల అక్కడ స్థాపించడానికి నిర్ణయం జరిగింది. అది కొద్ది రోజుల్లో ప్రారంభించవచ్చు. అలాగే నైట్రోజన్ అనే కొత్త ప్రాజక్టు వస్తున్నది పటాన్ చెరువులో. ఇంతవరకు మనకు మేజర్ న్యూట్రియన్స్. ఎన్.పి.కె; ఉంది గానీ మైక్రోన్యూట్రియన్స్ రైతులకు కావలసింది లేదు. ఇది 50 లక్షలతో ప్రారంభించడం జరిగింది. ఇది అమెరికన్ కొలాబిరేషన్. ఈ ప్రాజక్టులో ప్రొడక్షను తయారు అయిన తరువాత ఖర్చు కాకపోతే మీ నష్టాలతో సంబంధం లేకుండా మేమే తీసుకుంటాము అని అమెరికన్ వారు వప్పుకోడం జరిగింది. అలాగే నిజామాబాదులో మైజు గ్రోయింగ్ ఏరియా కాబట్టి అక్కడ మైజు, కారన్ ప్రాజక్టు పెట్టడానికి నిర్ణయం జరిగింది,

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పుడు రిగ్స్ ఎన్ని రడీగా ఉన్నాయి. వ్యవసాయానికి సంబంధించి అండర్ గ్రౌండు వాటర్ టేప్ చేయడానికి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ దగ్గిర? అవి ఏ బేసిస్ మీద ఇస్తారు? నెల్లూరు, రాయలసీమ ప్రాంతంలో ఇరిగేషన్ సోర్సెస్ అండర్ గ్రవుండ్ వాటర్ టేప్ చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల వెంటనే విడుదల చేసే ఏర్పాటు చేస్తారా? నెల్లూరు, రాయలసీమ ప్రాంతములో కూడా ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వై. వెంకటరావు —రిగ్స్ ఇప్పుడు పంచాయతీరాజ్ డిపార్టుమెంట్ కు, ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు, అండర్ గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ కు ట్రాన్స్ఫరు చేశారు. ఇప్పుడు ఎక్కువగా ట్రాక్టర్స్, బుల్ డోజర్సు, సిస్టమాటిక్ ల్యాండ్ డెవలప్ మెంట్ కోసం పెట్టారు. కానీ రిగ్సు లేవు. రిగ్సు కావాలంటే గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంట్ నుంచి నెల్లూరులో సర్వే చేయించడానికి సిద్ధంగా ఉన్నాము. ఆగ్రో సర్వీసు సెంటర్సు అక్కడక్కడ పెడుతున్నాము. ఆంధ్రప్రదేశ్ లో ట్రాక్టర్సు పాపులేషన్ కు నెల్లూరుది ప్రథమ స్థానం. అందువల్ల అక్కడ ఈ సెంటర్సు కొన్ని పెట్టడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాయి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):—వీరి దగ్గిర ఉన్న రిగ్స్ ఐడిల్‌గా ఉంచుకొనే, మంచినీరు బోరింగులు వేయడానికి, ప్రయివేటు వారి నుంచి రిగ్గులు తీసుకొని, వారికి ప్రభుత్వం లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. అసలు వీరి దగ్గర ఐడిల్‌గా ఉండడం ఎందుకు, ప్రయివేటు వారికి డబ్బు చెల్లించి రిగ్గులు తీసుకోవడం ఎందుకు? ఆ పిరియడ్‌లో అట్లా డబ్బు చెల్లించారా లేదా?

శ్రీ వై. వెంకటరావు:—తెలుసుకుంటాను. దానిని విచారిస్తాము. వాస్తవంగా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మొదటి రోజుల్లో రైతులకు చేయవలసినంత చేయలేకపోయింది కూడా. ఇతర రాష్ట్రాలలో పోలిస్తే వ్యవసాయ అవసరాలకు మనం ఇచ్చేది చాలా ఫేవరబుల్‌గా ఉన్నాయి. ఇతర రాష్ట్రాలకంటే తక్కువ రేట్సుకు కూడా ఇస్తున్నాము.

శ్రీ జి. వెంకటేశ్వరరావు (చింతలపూడి):—మాకు గోదావరీ జలాలు లేవు, కృష్ణా జలాలు లేవు, అందువల్ల మాకు రిగ్గులు ఇస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. ఇన్ని రోజుల నుంచి ఎన్ని సార్లు అడిగినా ఇంతవరకు ఇవ్వలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా శ్రద్ధ తీసుకుంటుందా? ఎన్నాళ్లకు తీసుకుంటుంది?

శ్రీ వై. వెంకట్రావు:—రిగ్సు ఇప్పుడు గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంట్ క్రిందా, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ క్రిందా ఉన్నాయి. వెస్టు గోదావరిలో ఆర్టిషియన్ వెల్సు, ఫ్లోరింగు వెల్సు కూడా వస్తున్నాయి. కావాలంటే వెంకటేశ్వరరావుగారికి గ్రవుండ్ వాటర్ డిపార్టుమెంట్ నుంచి వెంటనే సప్లయి చేయిస్తాను.

శ్రీ పి. వెంకటరావు:—జరగవలసినంత పని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో జరగలేదని మంత్రి చెప్పారు. అది నిజం. దీనిని రీవోరియంట్ చేయడానికి సైంటిఫిక్ బేసిస్ మీద అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటారా? ఎందుకంటే దేశంలో మన రాష్ట్రం వ్యవసాయికంగా ముఖ్యమైన రాష్ట్రం. వ్యవసాయానికి సంబంధించినంతవరకు ఇది ఒకటే ఉన్న సంస్థ. ఫ్యాక్టరీ పెట్టామన్నారు. ప్రొడక్షను వచ్చేప్పుడు కావలసిన ఇంప్లిమెంట్స్ విషయంలో గానీ, వాటర్ రీసోర్సెస్‌ను టేప్ చేయడానికి గానీ సంబంధించి ఇది ఫెయిల్ అయిన సంస్థ కాబట్టి, దీనిని శాస్త్రీయ పద్ధతిలో పునర్‌నిర్మాణం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? దానిని ఒక కమిటీని నిర్మాణం చేసి, మొత్తం విషయాలు లోతుగా పరిశీలించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ వై. వెంకటరావు:—మనది వ్యవసాయ రాష్ట్రం. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఇంకా స్ట్రెంథెన్ చేయాలనే ఆలోచనలో ఉన్నాము, ఫెర్టిలైజర్స్ 150 కోట్ల రూపాయలు వాడుతుంటే, 4 లక్షలు నైట్రోజన్ వాడుతుంటే, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా 38 కోట్ల రూపాయలు ఫెర్టిలైజర్స్ మార్కెటు చేశాము. ఆర్.టి.ఎఫ్. వారు మనని కమెండ్ చేస్తూ మీ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ బాగా చేశారని ఒక లెటర్ ఇచ్చారు. సైక్లోన్ రిలీఫ్ వచ్చినప్పుడు, ఒంగోలు మొదలైన ప్రాంతాలలో, రైల్వేబ్యాంక్స్ నిర్మించడంలో చాలా అద్భుతమైన పనిచేస్తే భారత ప్రభుత్వంవారు కమెండు

లెటర్ యిచ్చారు. క్రొత్తగా ఏ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చేయంది మనంచేశాము నావల్ సిస్టమ్ అఫ్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ అని సెంటర్స్‌ను పెట్టి, ఐరన్ స్టీలు దాదాపు 24 వేల టన్నులు, సైలువాళ్ళ నుంచి తీసుకువచ్చి డిస్ట్రిబ్యూట్ చేశాము. అదనంగా ఈ సంవత్సరం 150 టన్నులు దాకా గ్రామ సీమలలో కొత్తగా రైతాంగానికి డిస్ట్రిబ్యూట్ చేయడానికి ఏర్పాటు చేసి, ఇంకా పెంచాలని కూడా ఆలోచన చేస్తున్నాము. ఇటువంటి ఇంకా చాలా స్కీమ్సు రైతాంగానికి ఉపయోగపడే, ధోరణిలో చేయాలని ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు):— ఈ అగ్రో ఇండస్ట్రీస్ సెంటర్స్ పెట్టిన చోట్లలో స్క్రేప్ చాలా పడివుంది. ఆ స్క్రేప్ అమ్మినా కూడా వీరి నష్టం పూడిపోతుంది. ఆ స్క్రేప్ అమ్మే ప్రతిపాదన వున్నదా? చిత్తూరులో కూడా ఎక్కువగా స్క్రేప్‌వున్నది. చిత్తూరులో మామిడిపండ్లు ఎక్కువగా పండే అవకాశం వుంది. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తరపున అక్కడ ఫ్రూటు ప్రాసెసింగు యూనిటు పెట్టే యోచన చేస్తారా ?

శ్రీ వై. వెంకటరావు:— వెంకటేశ్వరచౌదరిగారు చెప్పినట్లు స్క్రేప్ వున్నది. అమ్మాలని అనుకుంటున్నాము. ఎలక్షన్స్ టైములో అమ్మితే రక రకాల మాటలు వస్తాయని అమ్మలేదు. అమ్మి, దానిని జమకట్టి, మీకు ఏమేమో చేయాలనుకుంటున్నాము. చిత్తూరులో దామల్ పేట ఏరియాలో పండ్ల పరిశ్రమకు మంచి అవకాశం వుంది. ఇప్పుడు అప్పీ డ్రింకు వున్నది. అది చాలా ప్రసిద్ధి చెందిన డ్రింకు. దానిని యింకా స్ట్రెంథెన్ చేయాలి. బాట్లింగు యూనిట్ చేయాలి, హార్టికల్చర్ డిపార్ట్‌మెంటు కూడా పెట్టబోతున్నాము. అదీ, ఇదీ జోడించి, రైతాంగానికి ఏవిధంగా వీలవుతుందో ఆవిధంగా సహాయం చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—మన రాష్ట్రంలో అగ్రో ఇండస్ట్రీస్ ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం వున్నప్పటికీ ఇంతవరకు సరైన పథకం లేనట్లు కనిపిస్తున్నది. ఈ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కాంప్రిహెన్సివ్‌గా రాష్ట్రం మొత్తంమీద సర్వేచేసి, మనకువున్న వనరులు వుపయోగించుకుని పరిశ్రమలు పెట్టడంకోసం పథకం ఏమన్నా వున్నదా ? ఉంటే సభ ముందు పెడతారా?

శ్రీ వై. వెంకటరావు:—పథకం వుంది. నిధుల కొరతవల్ల ఆగింది. కొవ్వూరులో పెట్టబోయే 6 కోట్ల ప్రాజక్టు సదరన్ అగ్రో కెమికల్సుది. వాస్తవంగా అది భారతదేశంలోనే పెద్దది. టెక్నికల్ గ్రేట్ మెటీరియల్ 8800 టన్నులు తయారు చేస్తుంది. భారతదేశంలోనే 70 వేల టన్నులు టెక్నికలు గ్రేడ్ మెటిరియల్ యితర దేశాల నుంచి ఇంపోర్టుచేస్తే, దాంట్లో అయిదు వంతులు మన రాష్ట్రంలో 14 వేల టన్నులు వాడుకున్నాము. ఇట్లా ఇతర దేశాలనుంచి తెప్పించుకోవలసిన పరిస్థితి లేకుండా కొవ్వూరులో ఆ ఫ్యాక్టరీ పెట్టడానికి నిర్ణయించాము. స్థలం తీసుకున్నాము. ఎగ్రిమెంట్ అయింది. త్వరలో అది పని ప్రారంభించడానికి అవకాశం ఉంది. అట్లాగే అగ్రో ఇండస్ట్రీస్

ఎక్కడెక్కడ ప్రారంభించాలని ఆలోచిస్తున్నాము. మెస్టా ఉన్నది. విజయనగరం, విశాఖపట్టణం ప్రాంతాలలో. అక్కడ మెస్టా స్టిక్సు ఊరికే పోతున్నాయి. ఆ రామెటీరియల్‌తో ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభించవచ్చు. దానికి ఆలోచన చేస్తున్నాము. నిధుల కొరతవల్ల ఆగింది నిధులకోసం ప్రయత్నం చేస్తున్నాము. నిధులు దొరికినప్పుడు కొత్త పరిశ్రమలు తీసుకుని గ్రామసీమలలో పెట్టాలని, రైతాంగానికి ఉపయోగపడాలని ఆలోచన చేస్తున్నాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :—ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు నష్టాలు వచ్చిన కారణాలు మంత్రి చెప్పారు. నరసరావుపేట డిపోలో 25, 30 లక్షల ఖరీదు చేసే బుల్‌డోజర్సు ఉపయోగం లేకుండా పడి వున్నాయని చెప్పారు కొన్ని నెలల క్రిందట. వాటిని వినియోగంలోకి తెచ్చారా?

శ్రీ వై. వెంకటరావు :—బుల్‌డోజర్సు ఐడిల్‌గా ఉన్నమాట వాస్తవం. అవి కమాండు ఏరియాలో సిస్టమాటిక్ ల్యాండు డెవలప్‌మెంట్‌కు ఉపయోగం. అన్‌విల్లింగ్ ఫార్మర్స్ మధ్యలో చేయకపోతే మెట్ట మెట్టగానే ఉంటుంది. ఇప్పుడు లెజిస్లేషన్ సెంటర్ క్లియర్ చేసింది. ఇప్పుడు అన్‌విల్లింగ్ ఫార్మర్స్ మధ్యలో ఉంటే, చేసి, వారి దగ్గర వసూలు చేయవచ్చు. మొదటివారు చివరి వారు వప్పుకుంటారు. దానికి లెజిస్లేషన్ కూడా సెంటర్‌కు పంపించాము. వారు క్లియరెన్సు ఇచ్చారని కూడా తెలుస్తున్నది. అప్పుడు బుల్‌డోజర్సు అదనంగా కావలసి వస్తాయి. ఇంతవరకు అక్కడక్కడా ఐడిల్‌గా ఉన్న మాట వాస్తవం.

9-00 a.m. శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిర్సిల్ల) :—ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా చాలా గ్రామ స్థాయి అభివృద్ధి చేస్తామని మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటరీ స్వామినాథన్ చెప్పారు, ఆగ్రో సర్వీసెస్ సెంటర్సు విస్తారంగా ఏర్పాటు చేద్దామని, పథకం ఉంది అన్నారు. దీంట్లో ప్రధానమైన పాత్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ నిర్వహించవలసి ఉంటుంది కదా. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం కూడా పథకం తయారు చేస్తున్నారా? ఎంత కాలంలో ఏ పరిమితిలో, ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేయగలుగుతారు చెప్పగలరా?

శ్రీ వై. వెంకటరావు :—గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆగ్రో సర్వీసు సెంటర్సు గ్రామసీమలలో అవసరం. పంజాబు, హర్యానా రాష్ట్రాలలో ప్రతి ఫిర్కాలోను ఒక్కొక్క ఫోకల్ పాయింటు దగ్గర అగ్రికల్చరల్ సర్వీసు సెంటర్సు ఉన్నాయి. అవి ఎట్లా పని చేస్తున్నాయి అన్నది స్టడీ చేసి ఇక్కడ ఫిర్కాకు ఒకటి కాకపోయినా తాలూకాకు ఒకటయినా పెట్టి రైతాంగానికి సేవ చేయాలనే ఉద్దేశముతో ఉన్నాము. ఇప్పుడిప్పుడు అక్కడక్కడ ఆగ్రో సెంటర్సు పెట్టి ఫాస్టు మూవింగు ట్రాక్టర్ పార్ట్సు తరువాత ఫెర్టిలైజర్సు, కొంత వరకు ఎంటర్‌ప్రెన్యూయర్స్‌కి ఇన్‌సెన్‌టివ్స్ ఇచ్చి కొన్ని చోట్ల పెట్టగలిగాము. ఇంకా భారీ ఎత్తున చేయాలని ఆలోచిస్తున్నాము. ప్లాన్ చేస్తున్నాము. నిధులను బట్టి ఎంతవరకు తీసుకోగలిగితే అంతవరకు తీసుకుంటాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు చెప్పినట్లు అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ తరపున "అప్సా" కూల్‌డ్రింకు తయారు చేస్తున్నారు. ఇది మార్కెట్లో పాపులర్‌గా ఉంది. గవర్నమెంటు డిస్ట్రిబ్యూషన్

సిస్టమ్ మార్కెటింగు, ఎవైలబిలిటి ఇన్ ది మార్కెట్ పూర్తిగా లేకుండా ఉంది. మార్కెటింగు సిస్టం ఇంప్రూవ్ చేయడం కోసం బాటిలింగు యూనిట్సు అదనము పెట్టడం కోసం అవసరమైతే బైట వారికి ఇచ్చి మార్కెటింగు పెంచడం కోసం చర్యలు తీసుకొనే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ వై. వెంకటరావు :—గౌరవసభ్యులు మనవి చేసినట్లుగా ఇది పాపులర్ డ్రింకు, రోజుకు 15 వేల బాటిల్సు తయారు చేస్తున్నాము. రోజుకు 35 వేల బాటిల్సు తయారుచేసి దీనిని స్ట్రెంగ్తెన్ చేయడం కోసం కొన్ని సెంటర్సు పెట్టి, రాజమండ్రి మొదలైన అన్ని ప్రాంతాలలోను బాటిలింగు యూనిట్సు పెట్టాలనే ఆలోచన చేస్తున్నాము.

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి) :— ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో టెక్నికల్ ఎక్విప్‌మెంటు చాలా వరకు ఐడిల్‌గా ఉందని వారు ఒప్పుకున్నారు. వాటిని కండెమ్ చేసి అమ్మేస్తారా, లేక డివాల్యుయేషన్ చేసి ఏమైనా ఇచ్చే దానికి ఉందా, లేకపోతే వాటిని రెక్టిఫై చేసి అన్‌రోల్ చేసేదానికి ఏమైనా ప్రతిపాదన ఉందా, ఈ మూడింటిలో ఏమి చేస్తారు?

శ్రీ వై. వెంకటరావు :— ఐడిల్‌గా పనిలేని రోజులలో మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు బాగా పని ఉంది. ప్రైవేటు వారికి కూడా ఇస్తున్నాము. యూనెల్‌స్ అండ్ అన్‌సర్వీసబుల్ కండెమ్ చేసి వేలంపాట పెడతాము. బాగు పడే వాటిని వీలైనంత వరకు రెక్టిఫై చేస్తాము. అవసరమైతే కొత్తవి కూడా తెప్పిస్తాము.

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి) :— ఈ ఆగ్రో ఇండస్ట్రీసు కార్పొరేషను వారి వైపు నుండి ఈ మధ్యన వ్యవసాయాభివృద్ధి బ్యాంకులకు ఆయిల్ ఇంజన్సు సరఫరా చేయాలనే నిర్ణయం ఉంది.

శ్రీ వై. వెంకటరావు :—వేరే ప్రశ్న ఉంది.

## Village Adoption Scheme by A. P. State Co.operative Bank

91—

* 5200. Q.—Sri B. Ramasubba Reddy (Kanigiri) :—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that the A.P.State Co-operative Bank is takingup 3 or 4 villages in every District under the village Adoption Scheme ;

(b) the villages so far taken up by the Bank under the said scheme ; and

(c) the details of the said scheme ?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—(ఎ) అవునండి

(బి) మెదక్ జిల్లాలోని తొగరపల్లి,, పెద్దాపురంలను,చిత్తూరు జిల్లాలోని పాతిగడను, అనంతపురం జిల్లాలోని తుమ్మలను. నెల్లూరు జిల్లాలోని కడివేడును విజయనగరం జిల్లాలోని గుట్లాం గ్రామాలను దత్తత తీసుకొన్నది.

(సి) రాష్ట్ర సహకార బ్యాంకు వారు ప్రచురించిన గ్రామ దత్తత పథకపు వివరాలు గల పుస్తకాల ప్రతులు సభాసమక్షములో వుంచబడినాయి.

Paper placed on the Table of the House vide Clause (b) of L.A.Q. No. 5200

As an extension of its manifold activities in several directions, the APCOB has decided to adopt the villages to play a leading role to bring about socio-economic transformation in the rural areas. Village adoption may be symbolic for some but for APCOB it means intensive development of rural economy with a missionary zeal. The entire scheme of village adaption of APCOB is truely unique in that it lays stress on the upliftment of the poorest of the poor of the society. Indeed its motto is to provide finance first to the last quartile of the population in the village for any bankable and feasible programme and it is only after catering to the lowest strata that the APCOB will take up the other sections of the society.

1. Objectives of village adoption :

(i) Integrated rural development with special effort directed towards increasing the per capita income of the lowest strata of the village society.

(ii) Provision of finance after understanding the needs to better the lot of the people.

(iii) Provide in a package form all the requirements such as finance, technical assistance and marketing infrastructure for the borrower.

(iv) Infuse a sense of confidence in the borrowers that with the assistance of finance from APCOB they can chalk-out a profitable way of life.

(2) Methodology :

To realise the above objectives it is proposed to provide finance in the following manner ;

(i) Bridge the existing gap between demand and supply of short-term and medium term credit.

(ii) Meet the credit needs of non-agricultural sector with special emphasis on village and cottage industries,

(iii) Develop plans for utilising local available resources and talent to increase credit absorption and capacity.

(iv) Co-ordinate with various agencies to provide infrastructure including marketing facilities to ensure allround development of the village.

(2) Implementation :

Successful implementation of the scheme depends on various factors such as ;

(i) Selection of the village.

(ii) Identification of borrowers.

(iii) Systems and Proceducers of credit planning and provision.

(iv) Monitoring.

(v) Evaluation.

(i) Selection of the villages :—Before selecting a village it should be seen in general that the village is not fully developed and there is potential for development provided there is adequate credit flow into the village coupled with necessary infrastructure. The village should not be prone to repeated natural calamities. For purpose of selection the basis shall be as follows :

(a) Secondary data as revealed from the Census report etc.

(b) Expert Opinion of officers such as District Collector, Officials of the Central Bank, local bankers and officials of the specialised agencies.

(c) Macro level survey of the village by the State Co-operative Bank Officials.

In selection of the village the following criteria should be observed.

(a) There should be basic minimum infrastructure and facilities like a good working primary agricultural credit society with a Paid Secretary preferably with an Office building of its own.

(b) The village should be accessible with reasonable good means of transport. If there is no such means of transport it should be provided before a village is adopted.

(c) Marketing infrastructure should be available. This would mean that facilities for transport of produce marketing facilities such as regulated markets or organisations or individuals who market or buy the produce, exist.

(d) There should be enthusiastic local leadership for rendering voluntary service to make the village adoption scheme a success. The people in the area should be receptive to new methods of cultivation and new economic activities. In case such an atmosphere is not there it should be created by proper education,

(ii) Identification of borrowers : Every househould and member of the family should be surveyed to find out the nature of bankable economic activities they are taking or propose to undertake and the credit that is now being provided to them by the banks. In respect of each family or member the existing income from the activities and the income that can be generated after provisions of adquate finance should be worked out and after taking the surplus into account suitable instalments should be fixed. Indeed this would mean that a certain incremental income should be generated by the borrower after the utilisation of the loan.

(2) After listing out the members in the above manner priority should be given towards provision of credit to the lowest quartile of the population according to their economic and financial position.

(3) After the last quartile is provided, finance will be made available to the top three quartiles in that order. It is the intention that while every one who has got a bankable proposition should be financed,priority should be given to the neglected sections of the society. The finance is made available both for short term and medium term agricultural purposes. Finance will also be made available to the individuals who intend to set up small-scale industries or cottage or village industries.

(iii) System and procedures of credit planning and provision !

(a) After surveying each family in the village and after arriving at the credit that is required, the total of such requirements will be arrived at so that the amount can be made available to the primary society.

(b) Every member who seeks a loan should automatically become a Member of the Primary Society. The credit will be made available through the Central Bank and Primary Society to the ultimate borrower,

(c) Finance to be provided in adopted villages is to be routed through the normal channels of co-operative loaning in short term

credit structure, at the existing level of margins, i.e. the State Cooperative Bank will provide finance to the villagers through the District Cooperative Central Bank and PACS. Where a central cooperative bank is weak or not able to shoulder the responsibility the Apex Bank will make available the loan to the primary society, directly for lending it to the borrower. Maximum advantage will be taken of subsidies and concessional finance available from the agencies like SFDA, DPAP. The scale of finance will be as fixed by the Technical Group of the district. In case an unduly high scale of finance is fixed the matter will be discussed with the Technical Group and appropriate scales of finance will be recommended for adoption by the Technical Group

(d) The applications will be processed by the PACS and the officials of the central cooperative bank with active guidance of the State Cooperative Bank. It is of course open to any central cooperative bank or the Secretary of the PACS not to recommend a particular application if it could be proved to the satisfaction of the State Cooperative Bank that it is not desirable to grant a loan to a particular borrower. The defaulters either under M.T. or S.T. loans will not be provided credit for any purpose.

(e) It must be ensured that there is an intellegent Paid Secretary for each society in the adopted villages.

(f) The Central Co-operative Bank should post an intelligent and honest supervisor to be exclusively in charge of the implementation of the scheme in the adopted villages.

(g) It is to be ensured that all the members identified under the micro-level survey by the officials of State Cooperative Bank are shareholders of the PACS and necessary credit limit and drawal applications are prepared for each member both ST and MT purposes separetely to the extent recommended by the officials of State Cooperative Bank and agreed to by the Cooperative Central Bank.

(h) The by-laws of PACS have to be amended wherever necessary so that members will be able to draw necessary finance,

(i) The State Cooperative Bank will exempt the cooperative central banks from the normal financial disciplines in respect of the borrowings on behalf of the villagers in the adopted villages and provide finance to the extent recommended in the drawnl application. The discipline should be reckoned only at the society level.

(j) The disbursement of loan amount to the identified members is to be made by the Paid Secretary in the presence of a supervisor of the cooperative central bank and representatative of the State Cooperative Bank after taking the necessary documents. In cases like purchase of sheep or buffa-

loes, payments shall be made in favour of the vendor on behalf of the borrower.

(k) Regarding loans for M.T. purposes, priority should be given to such of those purposes which have immediate return to the borrower such as milch cattle plough bullocks, bullock carts etc. In respect of M.T. loans for purposes like milch cattle, plough bullocks, bullock carts etc., it may be examined whether daily or monthly collections can be effected from the borrowers to lessen the burden on the borrower.

(l) The Paid Secretary of the society with the assistance of official of the Apex Bank should supervise the end use of the credit provided and be in constant touch with the borrowers so as to ensure the recovery of the loans well in time.

(m) As regards security, wherever the immovable property is available, such immovable property should be taken as security. In the case of weaker sections who have no landed property at all and who are financed for buffaloes, sheep etc., under the scheme the society may obtain a guarantee from a person with landed property. There no such guarantor is available group guarantee with a minimum (membership of five) should be taken

(n) In case there is any problem of marketing of any product before financing the scheme the problem of marketing should be first tackled and necessary marketing arraggements provided. For example, in the case of dairy and poultry, the concerned Dairy Development Corporation or Poultry Development Corporation should be consulted to provided the marketing infrastructure.

(o) The loan should be sanctioned taking into account the credit worthiness with emphasis on the character of the borrower with reference to the repayment along with the projeet. Repayment capacity and repayment period should be decided keeping in view the post developmental income.

(iv) Monitoring

Monitoring is a very important aspect of the village adoption programme. A Staff Assistant of the State Co-operative Bank will be posted in the village adopted. He will be reviewing the utilisation of the credit provided by the Bank and send a fortnightly report to the Apex Bank and the Central Bank about the progress of the village adoption scheme. Once in a month, an officer of the Apex Bank along with an officer of the Central Co-operative Bank will visit the village and meet the borrowers to find out their problems and ensure proper utilisation. Once in two months a senior officer of the Apex Bank and a senior officer preferably the Secretary of the Central Co-operative Bank will visit the village to have an assessment of the implementation of the programme.

It should be ensured that the amount is properly utilised because proper utilisation will ensure prompt repayment.

The fortnightly returns should be so devised that they could furnish the information about the progress of utilisation and the result achieved.

(v) Evaluation :

The final picture that emerges as a result of finance should be evaluated once in six months or even once in four months so that if there are any defects or drawbacks in the working of the village adoption scheme they could be set right in time.

A suitable proforma devised for the purpose should be utilised for assessing and evaluating the results.

An inter-departmental meeting at the district level should be convened once in three months where the District Collector, with Managing Director of the Apex Bonk the Secretary and the Chief Executive Officer of the Central Co-operative Bank would be present and review the progress to resolve any bottlenecks in the implementation of the programme.

(4) Uniqueness of the Scheme:

The uniqueness of the village adoption scheme of the Andhra Pradesh State Cooperative Bank lies in the following features:

(1) It concentrates firstly on the lowest quartile of the strata of the society before it finances the rest of the society.

(2) Secondly prompt disbursement of loan to the member beneficiary is ensured in the adopted village.

(3) Thirdly an intensive supervision is provided to ensure proper utilisation.

(4) Fourthly it is the aim to provide adequate credit.

(5) Fifthly a positive attempt is being made to promote small-scale and cottage industries in the rural areas by proper appraisal and provision of suitable finance.

(6) Sixthly the mechanism to minitor and to evaluate the progress of the Bank is assured under the Scheme.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి :—మంత్రిగారు రెండు మూడు జిల్లాలలో ఈ పథకాలను తీసుకున్నామని చెప్పారు. ఈ పథకమును వెనుకబడిన ప్రాంతమయిన ప్రకాశం జిల్లాలో మరీ వెనుకబడిన తాలూకాలలో దీనిని అమలుజరుపుతారా ? ఏ ఏ గ్రామాలలో అమలుజరుపుతారు అన్న లిస్టు ఏమైనా ఉందా?

శ్రీ యస్. అమరనాథరెడ్డి :— కలెక్టర్లకు చెప్పడం జరిగింది వారికి వ్రాయడం కూడా జరిగింది. ఒక క్రయిటీరియా ఇస్తే దాని ప్రకారం కలెక్టర్లు రికమెండు చేసి పంపించడం జరిగింది. ప్రకాశం జిల్లాలో గ్రామాలను ఎడాప్ట్ చేసుకోనేనానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు టేబిల్ పైన పెట్టిన కాగితంలో వివరాలు చూస్తే, ప్రతి గ్రామంలో అత్యంత వెనుకబడిన వర్గాలు, వెనుకబడిన వర్గాలలో పూరెస్టు ఆఫ్ ది పూర్ ని పైకి తీసుకురావడం ఈ పథకంయొక్క ఉద్దేశమన్నారు. మరి పూరెస్టు ఆఫ్ ది పూర్ ని పైకి తీసుకురావాలి అన్నపుడు ఒక్క ఈ సహకార బ్యాంకు ద్వారా జిల్లాకు 1,2 గ్రామాలు తీసుకుంటే ఈ రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి అసాధ్యమవుతుంది. దీనిని ఒక ఇంటిగ్రేటెడ్ పథకంగా ఎక్కువకంటె ఎక్కువ జనాభాను ఈ పథకంలోకి తేవడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

శ్రీ యస్. అమరనాథరెడ్డి :- దీనిని మొదట కొన్ని గ్రామాలలో ప్రవేశపెట్టి అనుభవం సంపాదించుకొని, సాధకబాధకాలు అర్థం చేసుకొని మనము రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమం అంత్యోదయ కార్యక్రమం మాదిరి ప్రారంభించడానికి మొదలు ఒక ఎక్స్పెరిమెంటుగా కొన్ని జిల్లాలలో తీసుకోవడం జరిగింది.

శ్రీ బి. ఆర్. దొరస్వామి నాయుడు (కుప్పం) :—ఇప్పుడు మంత్రిగారు చిత్తూరు జిల్లాలో ఏదో గ్రామం పేరు చెప్పారు. నేను సరిగా వినలేదు. ఆ గ్రామం పేరు దయచేసి చెప్పాలి. ఈ సెలక్షను ఏ ప్రాతిపదికమీద తీసుకుంటారు అన్నది కూడా మంత్రిగారు చెప్పాలి. ఈ సెలక్షను చేసేటప్పుడు వెనుకబడ్డ ప్రాంతాలను గుర్తుకు ఉంచుకుంటారా అన్నదికూడా మంత్రిగారు చెపితే బాగుంటుంది.

శ్రీ యస్. అమరనాథరెడ్డి :—చిత్తూరు జిల్లాలో పాతిగడ అను గ్రామం. సెలక్షను ఎట్లాగ అన్నది బుక్ లెట్ లో ఇవ్వడం జరిగింది.

Before selecting a village it should be seen in general that the village is not fully developed and there is potential for development provided there is adequate credit flow into the village coupled with necessary infrastructure. The village should not be prone to repeated natural calamities. For the purpose of selection the basis shall be as follows;

(a) Secondary data as revealed from the census reports, etc.

(b) Expert opinion of officers such as District Collector, Officials of the Central Bank, local bankers and officials of the specialised agencies

(c) Macro level survey of the village by the State Co-operative Bank officials.

In selection of the village the following criteria should be observed.

There should be basic minimum infrastructure and facilities like a good working primary agricultural credit society with a paid Secretary, etc.

ఆ వివరాలు వారి దగ్గర పెట్టడం జరిగింది. ఈ సందర్భాలు ఉంటే సెలక్టు చేయాలి. అక్కడ పెర్ కేపిటా ఇన్‌కమ్ తక్కువ ఉంటే ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అక్కడ ఒక భవనము, ఒక అధికారి ఉండాలి. ఇటు వంటివి ఉన్నచోట సెలక్టు చేయాలని ప్రభుత్వ ఆలోచన.

శ్రీమతి యమ్. స్వరాజ్యం (తుంగతుర్తి) :— ఇప్పుడు రాష్ట్రంలో ఒక స్కీము తీసినప్పుడు కనీసం ఒకటి, రెండు గ్రామాలు అన్నప్పుడు దానిని అన్ని జిల్లాలలోను ఇంప్లిమెంటు ఎందుకు చేయలేదు. నల్గొండ జిల్లాలో సెలక్ట్ చేశారా? చేయకపోతే చేస్తారా ?

శ్రీ యన్. అమరనాథరెడ్డి:—ఇది అన్ని జిల్లాలలోను చేయాలనే ఉద్దేశంతో జిల్లా రిజిష్ట్రార్సుగా ఉన్న కలక్టర్సుకి వ్రాయడం జరిగింది. ఈ వర్ణించిన వారు సెలక్టు చేసి పంపించడం జరిగింది. అన్ని జిల్లాలలోను ఈ వర్ణించిన క్రైటీరియా ఉండే సొసైటీలను, సంఘాలను తీసుకొనేదానికి ఈ స్టేట్ కోపరేటివ్ బ్యాంకుకు ఎలాంటి అభ్యంతరము ఉండదు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—ఈ గ్రామాల దత్తత అనేది ఇంపార్టెంటు సబ్జక్టు. షెడ్యూల్డు బ్యాంకులు ఎడాప్టు చేసిన తరువాత రైతులకు ఏ మాత్రం సహాయము చేయకుండా పిల్లర్ టు పోస్టు తిప్పుతున్నారు కాబటి ఈ కోపరేటివ్ సెక్టార్‌లో ఎక్కువ గ్రామాలను తీసుకోవాలి. మా గుత్తి సమితి చాలా వెనుకబడిన ప్రాంతము. ఇప్పుడు చెప్పబడినటువంటి గైడ్‌లైన్స్ అన్నీ ఉన్నాయి. మా గుత్తి సమితిలో ఏదైనా గ్రామం తీసుకుంటారా ?

శ్రీ యన్. అమరనాదరెడ్డి :—గుత్తి సమితి అని చెప్పలేదు. అనంతపురం జిల్లాలో గ్రామం తీసుకుంటాము.

**Sri S.Jaipal Reddy (Kalwakurthi),—It looks like a very fine and long thesis.** పాయింటు ఏమిటంటే ఈ పర్పస్ కొరకు ప్రభుత్వం ఎంత డబ్బును రాష్ట్రస్థాయిలో కేటాయించగలదు. జిల్లా వారీగా చెప్పగలరా?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—డబ్బు ఇబ్బంది లేదు. Sky is the limit. We will get refinance from the Reserve Bank.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—అంటే మరి దానిగురించి ఏమాత్రము ఇండికేషన్ ఇందులో లేదు. Mr. Amarnath reddy is generous in his verbal gestures. when sky is the limit why only 3 or 4 villages in the district. A village could be taken for each taluk.

శ్రీ యన్. అమరనాథరెడ్డి :— ఈ సందర్భములో రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నరుగారు వ్రాసిన లెటర్ చదివి వినిపిస్తాను. వారు మీరు విలేజ్ ఎడాప్షన్ తీసుకుంటున్నారు, దానికి రీఫైనాన్సు చేసే దానికి ఎలాంటి ఇబ్బంది

లేదు అన్నారు. మన రాష్ట్ర సహకార బ్యాంకు దగ్గర కూడా వనరులు బాగా ఉన్నాయి. అది సెంట్రల్ బ్యాంకు అక్కడ ఫైనాన్స్ చేస్తే, తరువాత సహకార బ్యాంకు ఇస్తుంది. ఈ ఎడాప్షన్ స్కీమ్సు గాని మిగతా స్కీమ్సు గాని ఎవైలబిలిటీ ఉండి బ్యాంకులు తీసుకుంటే రిజర్వుబ్యాంకు ఎంతైనా ఇచ్చే దానికి ఏమీ లిమిట్ లేదు. మనము తయారు చేసిన స్కీములను బట్టి షార్టు-టెరమ్ కాని మీడియమ్ టెరమ్ కాని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఇచ్చే దానికి గాని ఒక లిమిట్ లేదు. ఒక్కొక్క సొసైటీకి రూ. 50 లక్షలు ఇచ్చేదానికి కూడా రిజర్వు బ్యాంకు తయారుగా ఉంది.

Sri S. Jaipal Reddy:—In that case, a village for each taluk can be taken up, Why only 3 to 4 villages in a district.

శ్రీ పూల సుబ్బయ్య :— స్కై ఈజ్ ది లిమిట్ అన్నారు. చాలా సంతోషం. అయితే అక్కడ స్కై లేదు, లిమిటూ లేదు.

మిస్టర్ స్పీకరు :— ఆకాశం గగనం శూన్యం అన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య :— స్కై లేదు బాటమూ లేదు. సెలక్షను ఆఫ్ ది విలేజి అన్న విషయము చూస్తే వారు చెప్పిన దానికి వ్యతిరేకముగా ఉంది The village should not be prone to repeated natural calamities అట్లా కరువో లేకపోతే ఈ సైక్లోనో వస్తుంది. సెలక్షన్ ఆఫ్ ది విలేజెస్ వచ్చినప్పుడు అట్లాంటి గ్రామాలను వైదొలగిస్తే స్కై ఈజ్ లిమిట్ అనేది వాళ్లకు ఎట్లా ఉపయోగపడుతుంది? ఇంకొక విషయం, దానికి కాంట్రాడిక్టరీగా After listing out the members in the above manner priority should be given towards provision of credit to the lowest quartile of the population according to their economic and financial position. ఈ విధంగా నేచురల్ కేలమిటీస్‌కు లోను అయినవాళ్లను మీరు తీసుకోకపోతే ఏ విధంగా వారు బాగుపడతారు? ఇది మీ పాలసీనా? ఏ విధంగా బాగుచేస్తారు?

9-10 a.m. శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి :— అధ్యక్షా, దానిఉద్దేశం ఏమిటంటే నేచురల్ కేలమిటీస్‌తో దెబ్బతిన్న గ్రామాలకు బాగా ఓవర్ డ్యూస్ ఉన్నాయి. అక్కడ మనం ఇంత పెద్దఎత్తున ఫైనాన్స్ చేస్తే రీఫైనాన్స్, రాదు, అందువల్ల మొదలు కొన్ని గ్రామాలు తీసుకొని దానివల్ల అనుభవం సంపాదించుకొని, నేచురల్ కాలామిటీస్ కుగాని, సైక్లోన్‌గాని, కరువుగాని వున్న ప్రాంతాలలో ఈ స్కీమ్స్ ఎడాప్టు చేయడానికి మనకు ఉన్న ఇబ్బందులు ఏమిటని ఆలోచించి ఈ స్కీమ్స్ అక్కడ కూడా పెట్టడానికి ఎలాంటి అభ్యంతరం లేదు..

శ్రీ పాలడుగు వెంకటరావు :— అధ్యక్షా, ఇది మాకు అర్థంకాలేదు, ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికావసరాలను తీర్చడానికి ఒక్కొక్క గ్రామాన్ని ఎడాప్టు చేయడం జరుగుతుంది, ఈ స్కీమ్స్ చెకప్ చేయమని మీకు రిజర్వుబ్యాంకునుంచి వచ్చింది. వచ్చిన తరువాత స్టేట్ గవర్నమెంట్ చేసిన స్కీం ఏమిటి? ప్రతి సెంట్రల్ బ్యాంకుకు ఎఫెక్స్ బ్యాంక్స్ మామూలుగా క్రింది లెవల్లో క్రియేట్ అయిన చిన్న చిన్న రూరల్ బ్యాంక్స్ ఉన్నాయి.

ఒక్కొక్క తాలూకాలో 8, 4 ఉన్నాయి. ఈ రెండు సంవత్సరాలలో ప్రతి తాలూకాలో సంవత్సరానికి ఒక్క విలేజ్ ఎడాప్టు చేసుకున్నా ఇప్పటివరకు కనీసం రెండు మూడు వందల గ్రామాలనైనా ఎడాప్టు చేసుకొని ఉండేవారు. ఇప్పటివరకు అసలు జరిగినింగే లేదు. మీరు ఇంకేదో ఎవాల్వ్ చేస్తామంటున్నారు. ఇది ఎప్పుడు చేస్తారు? ఇప్పటికే రెండు సంవత్సరాలై పోయింది మీ చేతులలోనే. ఏ రకంగా దీనిని ముందుకు తీసుకుపోతారు?

శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి :—అధ్యక్షా, ఇది రిజర్వుబ్యాంకు పెట్టిన స్కీము కాదు. గ్రామీణ ప్రాంతాల్లో పరపతి సౌకర్యాలు కలుగజేయడానికి ఎక్స్‌పరిమెంటల్‌గా రాష్ట్ర సహకార బ్యాంకు తీసుకున్న కార్యక్రమం ఇది. దీనికి రిజర్వుబ్యాంకు రీఫైనాన్సు చేస్తుంది. ఎవరి అనుమతి పొందవలసిన అవసరంలేదు. ఈ కార్యక్రమం ఇటీవలే మొదలైంది. ఈ కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్లకు వ్రాయడం జరిగింది. జిల్లా కలెక్టరు గ్రామాలను సెలక్టుచేసి పంపిస్తున్నారు. అక్కడ ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మిగతా జిల్లాలలో కూడా ఎక్స్‌పరిమెంటల్‌గా ఈ కార్యక్రమం తీసుకొని కేవలం స్వల్పకాలిక అప్పులు, దీర్ఘకాలిక అప్పులు, మధ్యకాలిక అప్పులే కాకుండా, వాటితోపాటు చిన్న ఇండస్ట్రీస్‌కు, ఆర్టిజాన్సుకు ఫైనాన్సు చేయడం ఈ కార్యక్రమంయొక్క ఉద్దేశం.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :—అధ్యక్షా, స్టేట్ బ్యాంక్, ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకు అనేక గ్రామాలను దత్తత తీసుకొని కార్యక్రమాలు నడుపుతున్నాయి. ఆ బేసిస్‌లోనే ఎంత తొందరగా వీలౌతుందో అంత త్వరగా మీరు కూడా తీసుకొంటే బాగుంటుంది. ఈనాడు మనకు కావలసిన అప్పులు వారు ఎలా ప్రొవైడ్ చేస్తున్నారో అదేవిధంగా మనం చేయవచ్చు. అది ఎంత త్వరలో చేస్తారు?

శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి :—అధ్యక్షా, అతి తొందరగా చేస్తాం.

## Protected Water Supply Scheme to Hanuman Junction

92—

*5596 Q.-Sri P. Venkata Rao:— Will the Minister for Panchayati Raj be pleased to state·

(a) whether the Government will provide protected water scheme to Hanuman Junction; and

(b) if so, the expenditure to be incurred for the same?

శ్రీ ఎం. బాగారెడ్డి (పంచాయతీరాజ్ శాఖామంత్రి):— ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన ఏదీ లేదండి.

(b) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. వెంకటరావు :—అధ్యక్షా, ఈ ప్రశ్న వేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందంటే పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు మధ్యన నాలుగు తాలూకాలకు సంబంధించి ఒక పాయింట్ డెవలప్ అయింది. అది రోజు రోజుకూ డెవలప్ అవుతూ పోతుంది. కనీసావసరాలు తీర్చకుండా ఎవరూకూడా దానిని పట్టించుకోకుండా ఉన్నారు. అవి ఏ పంచాయితీకి సరిగా రానటువంటి పరిస్థితులు ఉన్నాయి. అక్కడ ఏ రకమైనటువంటి రక్షిత నీటి సరఫరా పెట్టనందువల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. అందులోనూ ఆ ప్రాంతమంతాకూడా డ్రాట్ ప్రోన్ ఏరియా క్రింద ఉంది. అందువల్ల ఆ నాలుగు ప్రాంతాలకు సంబంధించి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీం టేకప్ చేయకపోతే చాలా ఇబ్బంది పడే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. నాగారెడ్డి :—అధ్యక్షా, ఈ హనుమాన్ జంక్షన్ క్లస్టర్ ఆఫ్ విలేజ్ గా వుంది. కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి బాకులపాడు మిగతా 3 గ్రామాలు వెస్టు గోదావరికి సంబంధించినవి ఉన్నాయి. కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి గ్రామంలో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీం ఒకటి ఇంతవరకు పని చేస్తున్నది, కాని అది సఫీషియంట్ గా లేదు. కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి బాకులపాడు గ్రామ పంచాయతీవారు మేము నార్మల్ స్కీంలో తీసుకొంటే కాంట్రిబ్యూషన్ ఇస్తామని వారు చెప్పడం జరిగింది. దానికి ఒక స్కీం కూడా ప్రిపేర్ చేసాము. సుమారు 4 లక్షలు ఖర్చు అవుతాయి. బోర్ వెల్స్‌లో సఫీషియంట్ వాటర్ లేదు కాబట్టి కెనాల్ నుంచి వాటర్ తీసుకొని దీనిని ఏర్పాటు చేయాలన్నది ఉంది. 1979 లో ఈ ప్రాబ్లమెటిక్ విలేజెస్ లిస్టు ఏదైతే పంపబడిందో అందులోగాని, దాని తర్వాత కూడా ఈ గ్రామాలు అందులో ఇంక్లూడ్ కాలేదు. కాబట్టి వారు సి. ఏ. పి. లో సెంట్రల్ ఎసిస్టెంటు క్రింద తీసుకొనడానికి వీలులేదు. ఇప్పుడు నార్మల్ ప్రోగ్రాంలో తీసుకోవాలి అంటె రిక్వైర్డ్ కాంట్రిబ్యూషన్ ఇస్తామని రిజల్యూషన్ రావాలి. కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి గ్రామం నుంచి మాత్రం రెజల్యూషన్ పంపినారు. వాళ్లు రిక్వైర్డ్ కాంట్రిబ్యూషన్ కూడా ఇస్తామని చెప్పారు. అదేవిధంగా వెస్టు గోదావరికి సంబంధించినటువంటి మూడు గ్రామాల నుండి కూడా రెజల్యూషన్ పంపాలి. రిక్వైర్డు కాంట్రిబ్యూషన్ ఇస్తామని, దానిని మెయింటెయిన్ కూడా చేస్తామని వాళ్లు రెజల్యూషన్ పంపినట్లయితే ఇవన్నీ కలిపి క్లస్టర్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము కొరకు నేను ఇన్వెస్టిగేట్ చేయిస్తాను.

శ్రీ పి. వెంకటరావు :—అధ్యక్షా, అక్కడ ఎవరూ చేయగలిగే పరిస్థితి లేదు. ఇది గన్నవరం, గుడివాడ, నూజివీడు మరియు ఏలూరు, ఈ నాలుగు తాలూకాలకు సంబంధించి ఉంది. ఈ నాలుగింటికీ మేము చేయాలంటే చేసే పరిస్థితి లేదు. కాబట్టి ఏదైనా కాంట్రిబ్యూషన్ కావాలంటే తీసుకొని ఇది డిపార్టుమెంట్ టేకప్ చేసి ఒక క్లస్టర్ స్కీం క్రింద డెవలప్ చేయకపోతే ఇబ్బంది. అక్కడ ఎవరూ ముందుకు వచ్చే సెంటర్ కాదు. అది బిజినెస్ సెంటర్ గా తయారైంది. దానిని దృష్టిలో పెట్టుకొని మీరు స్పాన్సర్ చేయమని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :—ఇన్వెస్టిగేట్ చేయిస్తాము అధ్యక్షా ?

Setting up of Toddy Tappers Corporation

93—

*4726 Q.—Sarvasri Ch. Rajeswara Rao and Poola Subbaiah:— Will the Chief Minister be pleased to state:

(a) the number of toddy trees allotted to the toddy tappers cooperati es and contractors separately, in 1978-79; and

(b) whether there is any proposal to setup a Toddy Tapper's Corpor tion so that the contractors are eliminated?

శ్రీ కె. రోశయ్య (రోడ్లు, భవనాల శాఖమంత్రి):—(ఎ) ఆంధ్ర ప్రాంతంలో చెట్ల లెక్కల సేకరణ జరగని దృష్ట్యా వాటిని కేటాయించటం జరుగ లేదు. కాని, గత మూడు సంవత్సరాలలో అత్యధిక వాడకాన్ని పరిశీలనలోనికి తీసికొంటూ, ఆంధ్ర ప్రాంతంలోని దుకాణాలకు రేషనును నిర్ధారణ చేయాలని ఆ ప్రాంతంలోని అబ్కారీ సూపరింటెండెంట్లందరకు ఆదేశాలు జారీ చేయ బడ్డాయి. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి వివరాలు క్రింద తెలియజేయ బడినవి

| | ఈత | తాటి | మొత్తం |
|---|---|---|---|
| గీతపనివారల సహకార సంఘాలకు | 8,90,489 | 5 07,699 | 13,98,188 |
| కంట్రాక్టర్లకు | 13,69,375 | 2,77,382 | 16,46,757 |
| మొత్తం | 22,59,814 | 7,85,031 | 30,44,895 |

(బి) లేదండీ.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—"గీచే వాడికే చెట్టు" అనే సిద్ధాంతాన్ని అమలుపరుచుతామని ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా కాలంగా చెబుతూ వచ్చింది. ఇప్పటికే అనేక సహకార సంఘాలు పెట్టాలనీ. "ట్రీ ఫర్ ట్యాపర్" అమలు పరుస్తామని చెప్పినాకూడా కార్మిక సహకార సంఘాలకు 13 లక్షల మేరకు, ప్రైవేటు కాంట్రాక్టర్లకు 16 లక్షల మేరకూ మంత్రి చెప్పిన ప్రకారంగా చెట్లు కేటాయించబడినాయి. అంటే ఈ ప్రైవేటు కాంట్రాక్టర్సుకు పెద్ద ఎత్తున ఉందనేది ఋజువు అవుతుంది. కాబట్టి తొందరగా ఈ బేసన్ను మార్చి గీచే వాళ్ళందరికీ కూడా చెట్లు లభించే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ? పోతే ఈ టేపర్సుకు ఉండే సహకార సంఘాలను నడపాలంటే వాళ్ళకు డబ్బు అవసరం కాబట్టి కుటీర పరిశ్రమలకు సహాయం చేసినట్లుగా ఈ గీత పారిశ్రామికుల అభివృద్ధికొరకు ఒక అభివృద్ధి బేంకు లాంటిదో, లేక కార్పొరేషన్ లాంటిదో తయారుచేసి దాని ద్వారా వాటికి ధన సహాయం చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, గీచే వారికే చెట్లు ఇవ్వాలనే ఆలోచనకు అనుగుణంగానే ఇటీవల 19-6-79వ తేదీన హైదరాబాదులో జరిగిన సూపరింటెండెంట్స్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని గట్టిగా అమలుచేయాలనే సూచనలు ఇవ్వబడ్డాయి. దానికి అనుబంధంగా డిప్యూటీ కమిషనర్స్ అందరికీ కూడా ఈ గీత చెట్లకు అంకెలు వేసేటటువంటి కార్యక్రమాలకు ఎందరు ఎన్యుమరేటర్స్ కావాలో వెంటనే ప్రపోజల్స్ పంపించమని ఒక సపరేట్ ఫైలు కూడా డీలుచేస్తున్నాం. వీళ్ళకు ఆర్థిక సహాయం చేయడానికి కార్పొరేషన్ పెట్టే ప్రతిపాదన లేదు కాని బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థికపరమైన తోడ్పాటు ఇవ్వడం జరుగుతుంది. వారికి వ్రాయడం కూడా జరిగింది అంతేకాకుండా గీత కార్మికుల సంక్షేమం దృష్ట్యా గ్రూప్ ఇన్‌స్యూరెన్స్ స్కీం కూడా అమలు పరచాలనే ఒక నిర్ణయం ఉంది. ఇక టోటల్ టాడీ రెవెన్యూనుంచి ఒక శాతం వెల్ఫేర్ ఫండు కోసం డైవర్ట్ చేసి, ఈ వెల్ఫేర్ ఫండు నుంచి కూడా వీరి సంక్షేమ కార్యక్రమాలకోసం వెచ్చించే కార్యక్రమం ప్రభుత్వం ఆలోచిస్తుంది.

9-20 a.m. శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) :— మన గవర్నమెంట్ బలహీన వర్గాలకు చేతివృత్తుల కొరకు సహాయం చేస్తాను అంటున్నది. ప్రభుత్వం సారాయి, బ్రాంది మీద వ్యాపారం చేసుకుంటే యిబ్బంది లేదు కాని ఈ వృత్తిదారుల మీద వ్యాపారం చేస్తున్నారు. సహకార సంఘాలకు యివ్వడం లేదు. ఇప్పటికైనా పునరాలోచన చేసుకొని సహకార సంఘాలకు యిస్తారా కంట్రాక్టర్ లను తీసివేసి?

శ్రీ కె. రోశయ్య :— దానికి అనుగుణమైన కార్యక్రమం తీసుకోబడుతుంది

శ్రీ ఎన్. రాఘవరెడ్డి —తెలంగాణ ప్రాంతంలో ఎడిషనల్ చెట్లు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రపోర్షనల్ రెంటల్ బేసిస్ మీద యివ్వమని అడుగుతూ కమీషనర్‌కు వ్రాస్తే నెలల తరబడి వెయిట్ చేయవలసి వస్తున్నది ప్రపోర్షనల్ రెంట్ తీసుకొని సూపరింటెండెంట్ అక్కడే యివ్వవచ్చునని ఆర్డర్ వేస్తారా ?

శ్రీ కె రోశయ్య :—ఆ సాధకబాధకాల గురించి ఆలోచించి పరిశీలించిన తరువాత నేను చెప్పగలుగుతాను

శ్రీ ఐ లింగయ్య దొమ్మాట్): – ఏస్సెంబెజ్ తీసివేసే ఆలోచన చేస్తాము అన్నారు. నాలుగైదు సంవత్సరాలుగా ఆలోచనలో ఉంటున్నది. ఇప్పుడైనా ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ కె రోశయ్య : – శాశ్వతంగా ఆలోచనలో పెట్టడం కాదు. కార్యరూపం యివ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తగ్గిన గతిన ఈ కార్యక్రమాలు పూర్తి చేయాలని అనుకుంటున్నది

శ్రీ డి. చిన్నమల్లయ్య :—కార్యరూపం దాలుస్తున్నది అన్నారు. ఒక రూపంలో చేయవచ్చు గదా ? హార్టికల్చర్ లు చేస్తే పద్ధతి ప్రకారం తీసుకొని గీసే వానికి-వాడే గీస్తున్నాడు కనుక చెట్ల ధర నిర్ణయించి యిస్తే బాగా ఉంటుంది. అది అమలు జరుపుతారా ?

శ్రీ కె. రోశయ్య :—ఎన్ని చెట్లు ఉన్నాయనే ఎన్యూమరేషన్ ఆంధ్ర ప్రాంతంలో కాలేదు. ఆ కార్యక్రమం తీసుకొని చేయాలని ఉత్తరువులు పంపబడినాయి. ఇప్పటికి కూడ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి గీసే వారికి చెట్లు యివ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. ప్రతాపలింగం (చేవెళ్ళ) :—మధ్యదళారీలను తొలగిస్తామని ప్రయోగాత్మకంగా సహకార సంఘాలను ప్రారంభించారు. తెలంగాణాకు సంబంధించినంతవరకు ప్రతి సంవత్సరం రెండు వేలు, రెండున్నర వేలు సహకార సంఘాలకు యిచ్చుకుంటూ పోతున్నారు. వాస్తవానికి చూస్తే ఈ 20 సంవత్సరాలలో ఎన్ని సహకార సంఘాలకు యిచ్చినట్లు, ఎన్ని ప్రమింగినట్లు తేల లేదు. ఇంకా అంతే సంఖ్య మధ్యదళారీల చేతికి యిస్తూ పోతే ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో చెపుతారా ? ఏ ఏ సంవత్సరాలలో ఎన్ని యిచ్చారు ? 20 సంవత్సరాలు ఎందుకు తక్కువ అవుతున్నాయి ? ఆ డిటెయిల్స్ యివ్వమని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :— 1970 నుంచి 79 సంవత్సరం వరకు ఫిగర్స్ వున్నాయి. సెపరేట్ ప్రశ్న వేయమనండి. సమాధానం తెప్పిస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :— ఆంధ్రప్రాంతంలో యావరేజ్ రెంటల్స్ మీద యిస్తున్నారు. గీసేవాడికే చెట్టు అనేది అసలు జరగడం లేదు. ఎంత కాలంలో సర్వే చేయిస్తారు ? వచ్చే సంవత్సరం ప్రారంభానికి అయినా గీసే వాడికి చెట్టు అనేది అమలు పరుస్తారా ?

శ్రీ కె. రోశయ్య :— ప్రయత్నిస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పారిశ్రామికుల ఆర్థిక సహాయానికి యిక్కడే అనేక ఏర్పాట్లు, యితర వనరుల ద్వారా సహకారం చేసుకోవచ్చునని చెప్పారు గాని దీనికి చెప్పలేదు. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఈ గీసే కార్మికుల గురించి గీసే పన్ను చెట్టు పన్ను రెండు ఉండకుండా కార్మిక సంక్షేమం దృష్టిలో పెట్టుకొని చెట్టు పైన యింత పన్ను అని ఒకటే పద్ధతి అమలుపరచినట్లయితే బాగా ఉంటుంది. డబ్బు కొరకు వేరే సౌకర్యం చేయకుండానే వారి సంక్షేమం కొరకు ఒక పద్ధతిపై నిర్ణయం తీసుకొని అమలు పరుస్తారా ?

శ్రీ కె. రోశయ్య :— గీసే వారందరు ఒకటే కాటగిరి కాదు. రెండు కాటగిరీస్ వున్నాయి. బలహీనవర్గాల వారికి తోడ్పాటు చేయాలని ఒక వైపు రెంటల్స్ పైన యిస్తూ, వెల్‌ఫేర్ ఫండ్ గాని గ్రూప్ యిన్‌సూరెన్స్ గాని, ఎవరైతే బలహీనవర్గాల వారు ఉన్నారో, వారికి తోడ్పాటు యివ్వవలసి వస్తుంది.

## Aid by TTD for Construction of New Temples

94—

*4877 (1) Q.—Sri B. Sammaiah (Parkal):—Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that T.T.D. has stopped giving aid for construction of new temples and renovation of temples; and

(b) if so, the reasons therefor?

దేవాదాయ, మున్సిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ పి. వి. చౌదరి):—
(ఎ) అవునండీ.

(బి) ఇతర హిందూమత సంస్థల దేవాలయాల నిర్మాణానికిగాని, వాటి మరమ్మతులకుగాని, నవీకరణకుకుగాని సహాయ మేందుకు 1979, తిరుమల తిరుపతి దేవస్థానముల చట్టం (1979లో 20వ చట్టం) లో నిధులను మళ్ళించే ఏర్పాటు ఏమి లేదు.

శ్రీ బి. సమ్మయ్య :— మంత్రిగారు సమాధానంలో లేదు అని చెప్పారు. గాని తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆపద మ్రొక్కుల వాడు అని ప్రతీతిగా వున్నది. ముఖ్యమైన దేవాలయాలు ఈ రాష్ట్రంలో అనేకం శిధిలావస్థలో వున్నాయి. మంచి పూజా స్థలాలు అయి ఉన్నాయి. తిరుపతిలో వచ్చే ఆదాయం చాల వున్నది. అటువంటి దానిని మిగతా దేవాలయాలకు కూడ పంచి యిచ్చి వాటిని కూడ అభివృద్ధి చేసేదానికి ప్రభుత్వం పునరాలోచించి చర్య తీసుకుంటుందా ?

శ్రీ పి.వి. చౌదరి :— 1966 దేవాదాయ చట్టంలో ఆ ప్రొవిజన్ ఉండేది. తిరుపతి తిరుమల దేవాదాయం నుంచి శిధిలావస్థలో ఉన్న దేవాలయాలకు సహాయం చేయడానికి. గత సంవత్సర 1979 లో ప్రత్యేకమైన చట్టం తిరుపతి తిరుమల దేవస్థానమునకు చేసిన తరువాత యిటువంటి ప్రొవిజన్ నేరుగా యిచ్చే అవకాశం లేదు. తిరుపతి తిరుమల దేవస్థానం నెట్ యిన్‌కం నుంచి 5 పర్సంట్ కామన్ గుడ్ ఫండ్‌కు యివ్వడానికి అనుమతించడం జరిగింది. 75 లక్షల రూపాయలు వస్తుంది. తద్వారా శిధిలావస్థలో ఉన్న దేవాలయాలకు సహాయం అందించడానికి అవకాశం వున్నది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—తిరుపతి తిరుమల దేవస్థానం ఆదాయం నుంచి శిధిలావస్థలో ఉన్న దేవాలయాలు బాగు చేయడం కోసం యింతకు ముందు నిధులు యిచ్చారు. అప్లికేషన్ పెట్టుకుంటే దేవస్థానం కమిటి పెట్టుకొని ప్రాసెస్ చేసి యిచ్చేవారు. ఇప్పుడు కామన్ గుడ్‌ఫండ్ ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో మిగతా నిధులు పూల్ చేసి ఆ నిధులు యివ్వాలనే ఆమోదించిన మాట వాస్తవం. రామాలయాలు కట్టడానికి ప్రత్యేకమైన పథకం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. ఆ పథకాల వివరాలు చెపుతారా ?

శ్రీ పి.వి. చౌదరి :— తిరుపతి తిరుమల దేవస్థానం నుంచి 75 లక్షల రూపాయలు యివ్వవచ్చు. శిధిలావస్థలో ఉన్న దేవాలయాలు అన్నిటికి కామన్ గుడ్ ఫండ్ నుంచి, తెలంగాణలో విరాళాల రూపంగా కొంత, రాయలసీమకు ఒక పర్సంట్ ఆ విధంగా తీసుకుంటారేమో పరిశీలించే అవకాశం వున్నది. హరిజన వాడలో ఎలాంటి విరాళం లేకుండా 10 వేల రూపాయలు శ్రీరామ దేవాలయం నిర్మించడానికి సి.జి.ఎఫ్.లో తీసుకున్న విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

9-30 a.m.

శ్రీ డి. సత్యనారాయణ :— అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన విషయం, ఈ రాష్ట్రంలో ఎంతో పవిత్రమైన దేవాలయాలున్నా అవి శిథిలావస్థలో వున్న

విషయం మీకు తెలుసు. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానంవారు వాటి పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయడం అవి పునరుద్ధరణ కావడం జరిగేది. 79వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు మళ్లించే పద్ధతివాదన లేదని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు అనేక కొత్త కొత్త గ్రామాలు, కాలనీలు బలహీనవర్గాలు, హరిజనులు, గిరిజనులకు ఇతర తరగతులకు సంబంధించి వస్తున్నాయి. అక్కడ బడి, గుడి రెండూ వుండడం చాలా ప్రధానం మనం బడి కట్టిస్తున్నాం. ఇటువంటి దేవాలయాలు తాలూకు నిధులనుంచి గుడి కట్టించడానికి నిధులు యివ్వాలి. ఆవిధంగా వీటికోసం నిధులేమైనా మళ్ళించారా? కామన్ గుడ్ ఫండ్ పేరుతో వున్న మొత్తం అంతా ప్రభుత్వం తనవద్దనే పెట్టుకున్నది. ఆ ధనాన్ని యీ సంవత్సరం ఏఏ ప్రాంతాలలో ఎంతెంత మంజూరు చేశారు ?

శ్రీ పి.వి.చౌదరి:—గౌరవసభ్యులకు తెలుసు శిథిలావస్థలో చాలా ప్రధానమైన దేవాలయాలు వున్నాయి. కామన్ గుడ్ ఫండ్ నుండి చాలా సహాయం జరిగింది. ఆ వివరాలు మాత్రం ప్రస్తుతం నావద్ద లేవు గత సమావేశంలో చెప్పాను - 60 లక్షల రూ.ల దాకా విరాళాల రూపంలో యీ దేవాలయాలకు సహాయం అందించడం జరిగింది,

Godowns built in private sectors

95—

*4789-Q.-Sarvasri N. Raghava Reddy, M. Omkar, (Narasampet) A. Lakshmi Narayana (Miryalaguda) K. Satyanarayana (Repalle) and M. Yerraiah Reddy (Bhadrachalam) :-- Will the Minister for Civil Supplies and Marketing be pleased to state :

(a) the districtwise number of godowns built in private sector from 1974 to 1978;

(b) the average cost of each godowns and the amount advanced from the bank to construct each godown (at average rate);

(c) the terms of repayment: and

(d) the responsibility of the State Government in this regard?

పౌర సరఫరాలు, మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ పి. గంగారెడ్డి) :— (ఎ).(బి).(సి) (డి) వాణిజ్య బ్యాంకులు మరియు భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వ పాలనా నియంత్రణ క్రింద లేవు. గోదాముల నిర్మాణం కోసం ప్రయివేటు వ్యక్తులకు సదరు వాణిజ్య బ్యాంకులు, భారత ఆహార సంస్థ ఇచ్చిన అడ్వాన్సులను గురించిన సమాచారం రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదు.

గోదాముల నిర్మాణం కోసం ప్రయివేటు వ్యక్తులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌసింగు కార్పొరేషను ఎట్టి ఋణాలు ఇవ్వడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ప్రభుత్వం వద్ద లెక్కలు లేవు అంటున్నారు. ప్రభుత్వం వద్దనే లేకపోతే యింక యీ లెక్కలు ఎక్కడ, ఎవరివద్ద వుంటాయి ? ఎవరివద్ద వుంటాయో చెప్పండి వారిని అడుగుతాము.

శ్రీ పి. గంగారెడ్డి :—స్టేటుగవర్నమెంటు సహాయంతో గోడౌన్స్ కట్టించారా అని అడిగితే లేదని చెప్పాను. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి, ఎఫ్.సి.ఐ నుంచి అగ్రికల్చర్ రిఫైనాన్సింగ్ కార్పొరేషన్ నుంచి యిచ్చిన వివరాలు కావాలంటే నేను చదువుతాను.

మిస్టర్ స్పీకర్ :—1974 నుంచి '78 వరకు ప్రయివేటు రంగములో నిర్మించిన గిడ్డంగుల జిల్లావారి సంఖ్య ఎంత ? అని అడిగారు ప్రశ్న

శ్రీ పి. గంగారెడ్డి :—రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏమీ కట్టించలేదని చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రాష్ట్రప్రభుత్వం కట్టించిందా అని మేము అడగలేదు జిల్లావారీగా ప్రయివేటు రంగములో ఎన్ని గోదాములు కట్టించారు ? అని అడిగాము. దానికి రాష్ట్రప్రభుత్వం కట్టించలేదు—అంటారేమిటి ?

శ్రీ పి. గంగారెడ్డి :—మీరు అనుమతిస్తే ప్రయివేటు వారు ఎన్ని గోదాములు కట్టారో నేను చదివి వినిపిస్తాను.

శ్రీ కోల సుబ్బయ్య :—అడిగింది ఒకటి, వారు చెప్పేదొకటి. మన గ్రామాలలో, రైతాంగం పండించిన పంటలకు వాటిని నిల్వ చేసుకోవడానికి గిడ్డంగులు నిర్మించడమనేది మన ప్రభుత్వంయొక్క లక్ష్యం. దానికొరకు అగ్రికల్చర్ రిఫైనాన్సింగ్ కార్పొరేషన్, వరల్డ్ బ్యాంకు యీ రెండింటిలో ఏదో నాకు జ్ఞాపకం లేదు—వారు తాము కట్టిస్తామని చెప్పారు. ఆ ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద వుందా ? వుంటే ఆ వివరాలు ఏమిటి ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ముందు మంత్రిగారిచేత మొదట వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పించండి.

మిస్టర్ స్పీకర్ :—ప్రయివేటు వారికి సంబంధించినది కాబట్టి దానితో మాకు సంబంధం లేదంటున్నారు వారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సెంట్రల్ గవర్నమెంటు ప్రయివేటు వారిద్వారా కట్టించారు. లాండ్ ఎక్విజిషన్ మొదలయిన విషయాలలో యీ గవర్నమెంటుకు సంబంధం వున్నది

శ్రీ పి. గంగారెడ్డి :—ప్రశ్న సరిగా వేస్తే, సమాధానం సరిగా వస్తుంది. హైదరాబాదులో—12, మహబూబ్‌నగర్‌లో—1, నల్గొండలో—3, వరంగల్లులో—10, ఖమ్మంలో—1, నెల్లూరులో—7, చిత్తూరులో—5, కర్నూలులో—2, కడపలో—1, అనంతపురంలో—1, కృష్ణాలో—2, గుంటూరులో—10, ప్రకాశంలో—1, శ్రీకాకుళంలో—2, ఈస్ట్‌గోదావరిలో—7, వెస్టుగోదావరిలో—1, నిజామాబాదులో—2, మొత్తం=68. కెపాసిటీ 4,36,456 టన్నులు.

శ్రీ ఎం ఓంకార్ :—ప్రశ్న క్లియర్‌గానే వున్నది. వెనకటికి మావాళ్లు చెప్పేవారు—ముఖం బాగుండలేదని అద్దం నేలకేసి కొట్టినట్లు—అని. 68 గోడౌన్స్ నిర్మించినట్లుగా మంత్రిగారు చెప్పారు. ఇందులో వరంగల్లులో పది ఉన్నాయి.

ఈ గిడ్డంగుల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత ఏమైనా వుందా ? అని అడిగితే—లేదు అన్నారు. కేవలం కమర్షియల్ బ్యాంకులు మాత్రమే యిస్తున్నవా లేక కేంద్ర ప్రభుత్వం సంస్థల సహాయం అంటూకూడా ఏదయినా వుందా ? తరువాత యీ ప్రశ్న వేయడంలోగల ప్రధానమైన ఉద్దేశం మంత్రిగారికి తెలుసు. బాగా ధనికులయినవారికి 5 నుండి 15 లక్షల వరకు యిచ్చి, వారు గోడౌన్స్ కట్టించినతరువాత వారినుండి ఆ గోడౌన్సు కిరాయికి తీసుకుని ఎఫ్.సి.ఐ. వారు కిరాయి క్రింద ఆ బాకీ చెల్లిస్తున్నారు. ఆ విధంగా ప్రయివేటు వారికి అప్పుగిచ్చే బదులు వాటిని గవర్నమెంటే కట్టించి గవర్నమెంటే పంచుకుంటే బాగుంటుందని ఉద్దేశం. ఆ విధంగా చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—ఎఫ్.సి.ఐ. కట్టించిన వాటికి సంబంధించి మన గవర్నమెంటు ఎట్లా బాధ్యత తీసుకుంటుంది ?

శ్రీ ఎం. ఓంకార్ :—మన రాష్ట్రంలో జరిగే అన్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం లేదా ? కేంద్రంతో మనం ఎన్ని విషయాలు సంప్రదించడంలేదు మన రాష్ట్రంలో ఎఫ్. సి. ఐ. వారు అక్రమాలు చేస్తున్నారు, అయ్యా దీనిగురించి మేము కేంద్రంతో మాట్లాడాము, వారు—ఇది మా పాలసీ విషయం కాబట్టి మీరు జోక్యం చేసుకోవద్దు—అని వీరికి చెప్పారా ? పాలసీ ఆ విషయం చెప్పమనండి.

శ్రీ పి. గంగారెడ్డి :—ఇవి కమర్షియల్ బ్యాంకుల్స్, అగ్రికల్చరల్ రిఫైనాన్సింగ్ కార్పొరేషనువారి సహాయంతో కట్టించారు. మాకు సంబంధం లేదని చెప్పాను

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మిగతా రాష్ట్రాలలో సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటువారు గోడౌన్స్ నిర్మించి కేంద్ర ప్రభుత్వానికి స్టోరేజ్ కొరకు ఇస్తున్నారు. ఇక్కడకూడా అదే విధంగా మన డిపార్టుమెంటువారే గవర్నమెంటు లాండ్ కోలెడు వుంది కాబట్టి ప్రయివేటు వారికి ఇవ్వకుండా మనమే నిర్మించి కేంద్రానికి యిచ్చే ప్రతిపాదన ఏదయినా కేంద్రప్రభుత్వంతో సంప్రదిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—మన వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు అజా 16 వేల మెట్రిక్ టన్నులు, 8 వేల మెట్రిక్ టన్నులు, 14 వేల మెట్రిక్ టన్నులు కెపాసిటీ ల గోడౌన్సు కట్టాలని ఉద్దేశం వుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—ఆ అప్పు మనరాష్ట్రప్రభుత్వమే తీసుకొని కట్టించి యిస్తే మనకు మిగులుతుందిగదా. ప్రయివేటు వ్యక్తులకు యిచ్చే బదులు రాష్ట్ర ప్రభుత్వమే ఆపని ఎందుకు చెయ్యగూడదు ?

శ్రీ పి. గంగారెడ్డి :—ఇది కేంద్రప్రభుత్వంయొక్క పాలసీ, అయినప్పటికి మేము కూడ కడుతున్నామని చెప్పాను.

## Release of stocks of Jagannadha variety of Paddy for Human Consumption

96—

*5079 Q.—Sarvasri K. V. Pathi (Punganur) and R. Changa Reddy (Nagari) :—Will the Minister for Civil Supplies and Marketing be pleased to state:

(a) whether it is a fact that APSTC has procured and stored 36,000 M. Tons of Jagannadha Variety of Paddy in the year 1974–76;

(b) if so, the present stage of the said stock; and whether there is a plan to release for human consumption;

(c) if not, the reasons therefor; and

(d) the persons responsible for the loss and whether any action is taken in this regard?

9-40 a. m. శ్రీ పి. గంగారెడ్డి :—(ఎ) లేవండి.

(బి) (సి) మరియు (డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కావు.

శ్రీ కె వి. పతి :—ఎ.పి.ఎస్.టి.సి. 36 వేల టన్నుల జగన్నాధ రకపు వరిధాన్యం ప్రొక్యూర్ చేసిన విషయం నిజం, అవి ముక్కిపోయి, హ్యూమన్ కన్‌సంప్షన్‌కు పనికి రాకుండా పోయిన విషయం వాస్తవం. మంత్రిగారు కాదంటే ఎట్లా?

శ్రీ పి. గంగారెడ్డి :—ఇది రాష్ట్రప్రభుత్వం ప్రొక్యూర్ చెయ్యలేదు. హ్యూమన్ కన్‌సంప్షన్‌కు ఫిట్ కాలేదనడం వాస్తవం కాదు. 20 వేల 492 టన్నులు ఎఫ్.సి.ఐ. వారు రాష్ట్ర ప్రభుత్వం కోరికపై ప్రొక్యూర్ చేశారు. హ్యూమన్ కన్‌సంప్షన్‌కు ఇవి ఉపయోగపడే విధంగానే ఉన్నాయి.

LAQ Postponed from 18—2—1980

## Restriction on Ryots to Purchase Pump Sets and Oil Engines from Agricultural Supplies Limited

48—

*4949—Sarvasri V. Sivaramakrishna Rao and A. Vasudeva Rao (Koolad) ;—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that there is a restriction on ryots who apply for a loan through Agricultural development banks to purchase Pump Sets and Oil Engines from only one source i.e., from Agricultural Supplies Limited; and

(b) if so, the reasons for implementing such orders only in 6 districts in the State?

వ్యవసాయ, న్యాయ శాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు):— (ఎ) అవునండీ. విద్యుత్ మోటారు పంపుసెట్లను ఆయిలు ఇంజన్లను అగ్రో పంపుసెట్సు ఇంప్లిమెంటు లిమిటెడు అన్న సంస్థ నుండి కొనుగోలు చేయవలసి వుంది.

(బి) ఆగ్రో సబ్సిడరి లిమిటెడ్ (దర్శిలా పేరు అగ్రో పంపుసెట్సు ఇంప్లిమెంట్సు లిమిటెడుగా మార్చబడింది). ఆయిలు ఇంజన్లను, విద్యుత్ మోటారు పంపుసెట్లను సరఫరా చేసే పథకము మొదట ప్రయోగాత్మక చర్యగా మూడు జిల్లాలలో ప్రవేశపెట్టబడింది. ఈ పథకాన్ని సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పథకాలు అమలులో వున్నట్టి కడప, నల్గొండ, శ్రీకాకుళం జిల్లాల్లో అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. 5 సంవత్సరాల తరువాత ఆ పథకం మరో మూడు జిల్లాలకు అనగా అనంతపురం, కరీంనగర్, విశాఖపట్నం జిల్లాలకు విస్తరించబడింది. మొదటి మూడు జిల్లాలలోని వ్యాపారం తగినంతగా లేదని ఆ పథకానికయ్యే ఖర్చుకు కూడా సరిపోవడం లేదని అగ్రో పంపుసెట్లు, పరికరాల సంస్థ మేనేజింగు డైరెక్టరు చేసిన అభ్యర్థనను పురస్కరించుకొని ఈ విధంగా విస్తరించడం జరిగింది.

శ్రీ వి. శివరామకృష్ణరావు :—అగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషను ద్వారా పంప్ సెట్స్ కొనాలంటే మాకు బాంకు వారు కొన్ని మోడల్సు ఇస్తారు. అక్కడకు పోతే కొన్ని నెలలైనా సప్లయి కావడం లేదు. దీనివల్ల రైతులకు చాలా నష్టం కలుగుతోంది. ఎక్కడైనా ఇష్టం వచ్చిన చోట తీసుకునే పద్ధతి ఉంటే రైతులకు అనుకూలంగా ఉంటుంది అది ప్రభుత్వ ఆలోచనలో ఉందా?

శ్రీ వై. వెంకటరావు :—ఇది మొనాపలీ స్కీము. ఎస్ ఎఫ్.డి.ఏ. అమలు అవుతున్న మూడు జిల్లాలలో అమలు చేశారు. బాగా జరుగుతోందనే నిర్ణయానికి వచ్చారు. మరొకచోట కొనవలసిన అవసరం లేదు. ఆయిల్ ఇంజన్లలో 20 మేక్స్. ఎలక్ట్రిక్ మోటార్ పంప్ సెట్స్‌లో 15 మేక్స్ బ్రాడ్ రేంజిలో వైడ్ ఛాయిస్ ఉంది. లోకల్ మాన్యుఫాక్చరర్స్‌ను ఎంకరేజి చేయాలనే ఉద్దేశం కూడా ఉంది. ఐ.ఎస్.ఐ స్టాండర్డ్స్ ప్రకారం అన్నీ చేస్తున్నారు. ఎ.డి.బి. లు డబ్బు ఇచ్చేచోట కొంత ఆలస్యం అవుతోంది. తొందరగా డబ్బు ఇస్తే ఒక శాతం అదనంగా డిస్కౌంటు వస్తుంది అక్కడ నుంచి డబ్బు రావడం ఆలస్యం అవుతోంది. త్వరగా అక్కడ నుంచి వస్తే ఒక శాతం బెనిఫిట్ను రైతులకు పాస్ ఆన్ చేయవచ్చు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎందువల్ల నిర్బంధం పెట్టారు?

శ్రీ వై. వెంకట్రావు :—ఇది మొనాపలీ స్కీము అని చెప్పాను ఎ.డి.బి. నుంచి డబ్బు తీసుకునే సందర్భంలో కొన్ని చోట్ల మోటార్లు కొనకుండా చేస్తున్నారు. తప్పకుండా కొనాలనే ఉద్దేశం, లోకల్ ఎంటర్‌ప్రిన్యూర్స్‌ను ఎంకరేజి చేయాలనే ఉద్దేశం ఉంది. ఐ.ఎస్ ఐ. స్టాండర్డ్స్ ప్రకారం ఉన్న రిప్యూటెడ్ మేక్స్. వాటి నుంచి కొనాలని పెట్టారు. హైకోర్టుకు వెళ్లారు. ప్రభుత్వం డబ్బు ఉంది కనుక ఇటువంటి రిస్ట్రిక్షన్స్ పెట్టవచ్చు అన్నారు. క్వాలిటీ గుడ్స్ ఇస్తున్నారు. ఫ్రీ ఆఫ్టర్ సేల్ సర్వీస్ ఉంది, ఇందుల్లో

మిగిలితే డబ్బు రైతుల వెల్ఫేరు ఫండ్‌కు ఇస్తున్నారు. దీనిపై ఒక ఇవాల్యుయేషన్ కమిటీని వేశారు మహబూబ్‌నగర్, నల్గొండ కంటిన్యుయస్ జిల్లాలను గడీ చేసి రైతులకు బెనిఫిట్ వస్తుందని దీనిని కంటిన్యూ చేయాలని అన్నారు. మిగిలిన చోట్లకు ఎక్స్‌టెండ్ చేయాలన్నారు. ఎ.డి.బి. తొందరగా రిలీజ్ చేస్తే ఒక శాతం బెనిఫిట్‌ను రైతులకు పాస్ ఆన్ చేయవచ్చు. అందుకు ప్రయత్నం చేస్తాం. ఆ డిఫెక్ట్ రెక్టిఫై చేస్తే ఈ స్కీము చాలా బాగుంటుంది.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Lockout of Printing Press in Guntur Town

96-A—

S. N. Q. No. 5761 - P-Sri Koratla Satyanarayana :—Will the Minister for Labour and Employment be pleased to state :

(a) whether the printing presses in Guntur town are locked out by management;

(b) if so, the reasons therefor; and

(c) steps taken by the Government to lift the above lockout ?

కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి) :—(ఎ) 1-2-80 నుండి ఉద్యోగ నిబంధనలలో కొన్ని మార్పులు ప్రతిపాదిస్తూ పారిశ్రామిక వివాదాల చట్టంలోని 9-ఎ విభాగం క్రింద మాస్టరు ప్రింటర్ల సంఘం గుంటూరు బ్రాంచి 9-1-80 తేదీన ఒక నోటీసును జారీ చేసింది. దానిపై కొన్ని ప్రింటింగ్ ప్రెస్సుల కార్మికులు ఉద్యోగానికి రావటము మానుకున్నారు. కొన్ని ప్రింటింగ్ ప్రెస్సుల కార్మికులు విధి నిర్వహణకు గైరుహాజరు అయినందువల్ల, ఇతర ప్రెస్సులలోని కార్మికులు, విధి నిర్వహణకు అనుమతించబడలేదని తెలియజేయబడినది. కాగా వాస్తవానికి కార్మికులే సమ్మెపై వున్నారని మేనేజిమెంటు ఆరోపించింది.

(బి) వేతన సవరణ - మొదలగువాటిని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రెస్ కార్మికుల సంఘము గుంటూరు బ్రాంచి 8-1-80 తేదీన ఒక కోర్కెల పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్ల సంఘము గుంటూరు బ్రాంచికి సమర్పించింది. పండుగ సెలవు దినాల తగ్గింపు, పనివేళలు, విశ్రామవేళలు, సెలవులో మార్పు ప్రతిపాదిస్తూ, పారిశ్రామిక వివాదాల చట్టంలోని 9-ఎ విభాగము క్రింద మాస్టరు ప్రింటర్ల సంఘము 9-1-80 తేదీన ఒక నోటీసును జారీచేసింది.

(సి) గుంటూరులోని కార్మిక శాఖ అసిస్టెంటు కమీషనరు ఈ వివాదాన్ని అనుసంధించారు. యజమానులు కార్మిక సంఘాలు ఒక అవగాహనకు వచ్చినందువల్ల కార్మికులు 20-2-1980 తేదీ నుంచి తిరిగి పనిలోకి చేరారు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—కార్మికులు సమ్మె చేస్తున్నట్లు మంత్రిగారికి సమాచారం వచ్చింది. ఇది వాస్తవం కాదు. ఇప్పటివరకు అనుభవిస్తున్న సెలవలను మేనేజిమెంటు 9-ఎ క్రింద తగ్గిస్తామని చెప్పినప్పుడు మేనేజిమెంటు ముందు నిరసనగా ప్రదర్శన చేశారు. దానితో వారు లాకౌట్ చేయడం

జరిగింది. ఇది వాస్తవమైన విషయం; వారు చెప్పింది వాస్తవం కాదు. అవగాహనకు వచ్చారన్నారు కదా; ఏమి అవగాహనకు వచ్చారు? సెలవలమీద వేతనాల మీద అవగాహనకు వచ్చారా? ఇంతవరకు పరిష్కారం కాలేదు. తాత్కాలికంగా పనిలోకి వెళ్ళాలని అనుకున్నారు. మిగిలినవి పెండింగ్‌గా అట్లాగే ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా అనుభవిస్తున్న సెలవలను తగ్గించాలని మేనేజిమెంటు పూనుకున్నది. ఇది అక్రమమైన లాకౌట్. వారి వేతనాలు ఇప్పించి వారికి న్యాయం చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. 9-50 a.m.

శ్రీ జి. వెంకటస్వామి :—సత్యనారాయణగారు చెప్పినది కరెక్ట్. 4వ తేదీనుంచి వారు స్ట్రయిక్ చేయడం, మిల్లును లాక్ ఔట్ చేయడం అనే సమస్య తీర్మానము కాలేదు అది యింకా చర్చలలోవుంది. కన్సిలియేషన్ ఆఫీసర్ దగ్గర పెండింగ్‌లో పెడుతూ, డిస్కషన్స్ చేస్తు స్ట్రయిక్, లాక్ ఔట్ కాల్ ఆఫ్ చేయాలని ఒప్పించి కార్మికులకు అడ్వాన్స్‌గా రూ. 50 లు యివ్వడం జరిగింది వారు స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేశారు. ఇది నాకు వచ్చిన సమాచారము.

శ్రీ పి. సుబ్బయ్య :— నేషనల్ హాలిడేస్ అని డిక్లేర్ చేశారు. ఆ హాలిడేస్ రోజున వారికి వేతనాలు యివ్వడం లేదు. జీతాల వ్యవహారం అట్లా వుంది. అది ఆలోచనలలో వుంది. వారిద్దర మధ్య చర్చలు జరుగుతాయి. హాలిడేస్ రోజున వేతనాలు యివ్వకపోతే ఇది జరుగుతున్నది. అందువల్ల ఆ రోజులకు వేతనాలను యిప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :— కన్సిలియేషన్ మీటింగ్‌లో అదే డిస్కస్ చేస్తున్నారు.

## MATTERS UNDER RULE 329

re: (1) Non fixing up of rates and grades by the Tobacco Board this year, thereby huge stocks are lying unsold.

(2) Non-Purchase of F.V.C. Tobacco by the monopoly companies.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, దీన్ని గురించి తమకు బాగా తెలుసు. మంత్రిగారికి కూడా బాగా తెలుసు. గత సంవత్సరం తుఫాను దెబ్బతిని పొగాకు సక్రమముగా అమ్మకం కాకపోవడంవల్ల, కంపెనీలు కుమ్మక్కు అయి సరియైన ధర చెల్లించకపోవడంవల్ల రైతులు చాల అవస్థపడ్డము జరిగింది. చాల స్టాక్ వుండి మార్కెఫెడ్ కొన్నామని చెప్పినప్పటికి చాల స్టాక్ ఇంకా అన్‌సోల్డుగా వుండి పోయింది. ఈ సంవత్సరం పొగాకు నెల క్రితము నుంచి రెడీగా వున్నప్పటికి కంపెనీలు యింతవరకు ముందుకు రాకపోవడంవల్ల స్టాక్స్ అట్లాగే వున్నాయి. అక్కడక్కడ కొన్ని సెంటర్స్‌ని కొన్ని కంపెనీలు ఓపెన్ చేసినప్పటికి సరిగా అమౌంట్స్ యివ్వకపోవడం జరుగుతున్నది. గత సంవత్సరం, 1250 రూపాయలవరకు వచ్చినది ఈ సంవత్సరం అంతవరకు కూడ రాలేదు.

డిమాండ్ వుంది. బోర్డు రైతుల సంక్షేమం కొరకు పెట్టారా, వారిని యిబ్బందుల పాలు చేయడానికి పెట్టారో అర్థం కావడం లేదు. బోర్డు దీన్నిగురించి ఆలోచించి పాలసీ డెసిషన్ తీసుకొని గ్రేడ్స్ డిసైడ్ చేసి రేట్లు ఫిక్స్ చేసి ఆ విధంగా కమ్యూనికేట్ చేయడానికి బదులు ఇంతవరకు ముందుకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇంట్రెస్ట్సు పరిరక్షించడానికి యిప్పుడైనా రంగంలోకి దిగి టొబాకో బోర్డును కదిలించి సక్రమమైన రేట్లు వచ్చే విధంగా చూడాలి. గ్రేడింగ్ వేరు. పలుకుబడి వున్నవారికి దొరుకుతుంది. పట్టణాలకు దగ్గరలో వున్నవారు టెక్నిక్స్ అర్థము చేసుకొని పండించే రైతులు వుంటారు. మిగతావారు అంతా వెనుకపడినవారు వుంటారు. పోయినసారి జరిగిన పొరపాటును దృష్టిలో పెట్టుకొని ఈ సారి పొగాకును కొనుగోలుచేసే ఏర్పాటుచేసి సక్రమమైన రేటువచ్చే ప్రయత్నము ఈ రాష్ట్ర ప్రభుత్వము మీద వుంది. గతసారి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో తుఫాను వచ్చింది. మొన్న తుఫానులో ప్రకాశం నెల్లూరు జిల్లాలలో దెబ్బతిన్నది. అంతకుముందు గుంటూరు దెబ్బతిన్నది. అక్కడ ఎక్కువ పొగాకు పడుతుంది. అందువల్ల పొగాకు కంపెనీలతో మీటింగ్ ఏర్పాటుచేసి ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడానికి, మంచి ధర వచ్చేదానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— అధ్యక్షా, తమకు బాగా తెలుసును. ఇది ప్రతి సంవత్సరం వస్తున్నది. రైతు పండించిన పంట గిట్టుబాటు ధరకు అమ్ముకోగల స్థితి ఈ దేశములో యిప్పటికీ ఏర్పడలేదు. పొగాకు ఉత్పత్తి ఈ సంవత్సరం బాగా తగ్గినది. 65 మిలియన్ల కంటే ఎక్కువ వుండదని పొగాకు బోర్డు అంచనా. ఎకరానికి క్వింటాలు. ఒకటింపావు క్వింటాలు పండినది. ఖర్చులు బాగా పెరిగాయి. ఖర్చులు కూడ గిట్టని పరిస్థితి ఏర్పడింది. మానిప్యులేషన్ ఆఫ్ మోనోపలీ ట్రేడ్ అనేది గమనములో పెట్టుకోవాలి. వ్యాపారస్థులు ఎక్కువ మంది వుంటారు. ఐ.యల్.టి.డి. వారు ప్రారంభించేవరకు ఎవ్వరూ కొనలేదు. వారు 14 వ తేదీన మార్కెటులో ప్రవేశిస్తే తరువాత నవభారత్ వారు వచ్చారు. ఇపుడు యితర కంపెనీలు కొంటున్నవి. ఐ.యల్.టి.డి. పాట్ ఫారమ్ వద్దకు తీసుకువెళ్ళి రైతులు యివ్వాలి. మంచి ధర యిచ్చే దానికి 2 బేల్స్ వస్తాయి. తగ్గినది 2 వి అంటారు. నిరుడు 1500 రూపాయలకు కొన్నారు. ఇపుడు మాగ్జిమమ్ 1060 రూపాయలు. ఆ కంపెనీల దయా దాక్షిణ్యాల మీద రైతులు ఆధారపడి బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడింది. కొద్ది సరుకు కొంటారు. తక్కినది కొనరు. వారం రోజుల తరువాత కొంటారు. వారం, పది రోజుల తరువాత ధర కొంత తగ్గించి వేస్తారు. చిన్న వ్యాపారస్థుల మీద ఆధారపడవలసివస్తుంది. చిన్న వ్యాపారస్థుల చేత ఈ పెద్ద కంపెనీలు ధరలు తగ్గించి కొనిపిస్తారు. గ్రేడింగ్ చేయించిన తరువాత కొంటారు. పొగాకు వ్యాపారములో గుత్త సంస్థలు 4, 5 వున్నాయి. రైతులు గొడవచేసిన తరువాత మార్కెటులో ప్రవేశించి

కొనడం కాదు. సీజను ప్రారంభమవగానే మార్కెటులో ప్రవేశించాలి కనీసం ఎక్స్‌పోర్ట్ ప్రైస్ వరకయినా గ్యారంటీ వుంది రైతులనుంచి కనీస ధరకు కొనాలని చెప్పలేదు. రైతులు కనీస ధరలను కోరుతున్నారు. కనీస ధరను అయినా నిర్ణయించి మార్కెటులోకి ప్రవేశించాలి. కాంపిటీషన్ వుండేటప్పటికి ధర పెరుగుతుంది. అందువల్ల మార్కెటులో మార్క్‌ఫెడ్ ప్రవేశించినట్లయితే రైతులకు రక్షణ కలుగచేసినవారవుతారు, పడిపోయిన బ్యారన్లను కట్టుకొని రైతు పొగాకు పండిస్తే వాటిని కొనుగోలు చేయకపోతే రైతు ఏమి కావాలి? అందువల్ల 5 మిలియన్ కిలోల పొగాకు పొగాకు బోర్డుగాని, మార్క్‌ఫెడ్ గాని మార్కెటులోకి వచ్చి కొంటే ధర పెరుగుతుంది. దానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. వెంకటరావు:—గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు, సత్యనారాయణగారు చాల ఆవేదనతో చెప్పారు. వాస్తవమే. పొగాకు రైతుల పరిస్థితి బాగా లేదు ఒప్పుకుంటున్నాను. ప్రభుత్వము ఏమి చేసినది మనవి చేస్తున్నాను. నార్మల్‌గా 1 లక్షా 65 వేల ఎకరాలు వుండేవి ఇపుడు 1 లక్షా 30 వేల ఎకరాలకు తగ్గినది పంట తగ్గినది. గత సంవత్సరం ఎక్కువగా వుంది ఈ సంవత్సరం ముందుగా పంట వేయడం వర్షాలు లేవు తరువాత వర్షాలు ఎక్కువ అయినందువల్ల గ్రోత్ తక్కువ అయి 24 ఆకులు వుండవలసినది తక్కువ వేయడం పెద్ద ఆకులకు బదులు చిన్న ఆకులు వేయడంతో క్వాంటిటీ తగ్గినది. తరువాత హార్వెస్టు సీజన్‌లో వర్షం పడలేదు, కాని మంచి క్వాలిటి వచ్చింది. అంతకు ముందు 40, 50 పర్సెంట్ వచ్చేది ఇప్పుడు 50, 60 పర్సెంట్ వచ్చింది. రైతులవద్ద నెల రోజులనుండి తయారవుతున్నా మార్కెటులోకి ఈమధ్య వరకూ ఎంటర్ కాలేదు. మేము ఐ ఎల్. టి డి. వారితో మాట్లాడము. వారు 12 తేది దక్షిణాదిని కనిగిరిలో ఒక సెంటర్ ఓపెన్ చేశారు. 18వ తేదీ కొవ్వూరు ప్రాంతంలో ఓపెన్‌చేశారు టుబాకో బోర్డువారు రైతాంగానికి ఉపయోగకరంగా లేరని నేనుఒప్పుకొంటున్నాను.ఎన్,టి.సి వారు క్రిందటి సంవత్సరం 15 వేల టన్నులు కొంటామనిచెప్పి 10 వేల టన్నులు కొన్నారు. ఈ ప్రశ్న నేడు వస్తుందని కాకుండా మేము ముందే కేంద్రానికి వ్రాసాము.మా వద్ద 105 మిలియన్ కె జి.లు వస్తుంది, క్రిందటి సంవత్సరం 21 మిలియన్ కె జి.లు వుంది.ఇలా మొత్తంగా 130మిలియన్ కె. జి. లు పొగాకు మా వద్ద వుంది. రాష్ట్రంలో 45 మిలియన్ కె. జి. లు కాగా విదేశాల ఎగుమతికి 75 మిలియన్ కె.జి. లు పోగా ఇంకా పది మిలియన్ కె జి.లు సర్‌ప్లస్ వుంటుంది. మీరు మార్కెటులోకి రావాలి అని ఫిబ్రవరి రెండవ తేదీన కేంద్రానికి వ్రాశాము, 12వ తేదీ.టెలెక్స్ మెసేజ్ ఇచ్చాము. నేను 15వ తేదీ ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర ఆఫీసర్లతో మాట్లాడాను, రైతులు గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్నారు, మీరు మార్కెటులోకి రండి ఐ. ఎల్, టి.డి. వారి ధర తక్కువగా వుంది సి 1 టు సి 4 రేటు తక్కువగా వుంది అని వారికి చెప్పటం జరిగింది, రైతుల పట్ల మాకూ ఆవేదన వుంది, రైతుల 10-00 a.m.

ఇబ్బందుల్ని వున్న పరిస్థితులన్నీ కేంద్రం దృష్టికి తీసుకువచ్చాము పెద్ద పెద్ద కంపెనీల వారిని పిలిపించే వారితో మాట్లాడి రైతులను ఆదుకోవాలని చెప్పడం జరిగింది, పొగాకు బోర్డు యాటిట్యూడ్ చూస్తే రైతులకు ఉపయోగ పడే ధోరణిలో వున్నట్లుగా కన్పించడం లేదు, ఇందులో ఎన్ టి సి వారిని టొబాకో బోర్డువారిని ఇన్‌వాల్వ్‌చేసి కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి రైతాంగానికి సహాయ పడతామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు ఇంతసౌమ్యంగా, నమ్రతగా మాట్లాడితే ప్రయోజనం వుండదు. వారు ఢిల్లీ వెళ్ళి ప్రణవముఖర్జీగారితో మాట్లాడాలి. రైతాంగం పడుతున్న ఇబ్బందులన్నీ వారికి ఎక్స్‌ప్లెయిన్‌చేయాలి. పొగాకు బోర్డులో వున్నవారికి రైతాంగంపట్ల శ్రద్ధలేదు. వారికి ఎగ్రికల్చర్ సెక్టర్‌మీద సానుభూతివుందని నేను అనుకోను మీరు కేంద్ర మంత్రితో మాట్లాడాలి, ఎన్ టి. సి. వారిని వెంటనే రంగంలోకి దించితే ఉపయోగంగా వుంటుంది. మార్క్‌ఫెడ్ వారు కొంటున్నారు. క్రితం సంవత్సరం వున్న స్టాకను ఇంకా కొంటూనేవున్నారు అధ్యక్షా, మీరుకూడా మంత్రులకు రైతుల ఇబ్బందులగురించిచెప్పి తక్షణ చర్యను తీసుకోవాలని చెప్పాలి ……………

మిస్టర్ స్పీకర్ :—ఇందులో నాకూ అనుభవం వుంది. I am also a producer. I don't know whether the Speaker can tell all these things. At any rate, I am interested in this. చెక్కులు 1250 కి ఇస్తారు వాస్తవంగా ఇచ్చేటప్పటికి 1050 ఇస్తున్నారు. ఈ కంపెనీల మోనోపలి ఎక్కువగా వుంది. నాలాంటి వారమే నెలా, రెండు నెలలు ఆగవలసి వస్తున్నది. The companies have got the monopoly. రానిరోజు ఎక్కువ రేటు చెప్పి వచ్చిన రోజు తక్కువ రేటు ఇస్తున్నారు, అసలు కారణంచెప్పాలంటే టొబాకో బోర్డులో రైతు ప్రతినిధులు లేకపోవడం ప్రధానలోపం, ఒకరిద్దరు వున్నా అమ్ముడు పోతున్నారు. టొబాకోబోర్డును ఎబాలిష్ చేయండి. లేదా రైతు ప్రతినిధులనుపెట్టండి. మీరు రైతుల యిబ్బందులను గమనించి చర్యలు తీసుకోకపోతే వుయ్ విల్ సెండ్ యు ఫ్రమ్ ఆంధ్ర ప్రదేశ్ అని చెప్పండి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—టొబాకో బోర్డును అప్పటి కేంద్ర ప్రభుత్వం వేసింది.

Mr. Speaker:—I am not worried about this Government or that Government but the tobacco Boardis suposed to protect their interests.

Sri M. Venkaiah Naidu. —We are thankful to the Chair for the kind words.

శ్రీ పి. సుబ్బయ్య:— టొబాకోబోర్డును కేంద్రం వేయవచ్చు కాని వారు మన రైతులను ఇబ్బంది పెడితే అన్యాయం జరిపితే ఇక్కడ వుండటానికి వీలులేదని చెప్పే హక్కు మనకు వుంది.

శ్రీ వై. వెంకటరావు:— అధ్యక్షా, మీరు చెప్పింది వాస్తవమే. ఇటువంటి కంపెనీలు మోనోపలి చేస్తున్న మాట వాస్తవమే, ఎన్. టి. సి. వారు ఎర్లీగా ఎంటర్ కావాలని వ్రాయడం జరిగింది. క్రిందటి సంవత్సరం ఎన్ టి.సి. వారు ఎంటర్ అయ్యేటప్పటికే రైతులు తమ అవసరం బట్టి అమ్ముకొంటే ఎన్. టి. సి. వారు వచ్చి మీరు మంచి వెరైటి ఇతరులకు అమ్ముకున్నారు కాబట్టి ఇది మేము కొనము అని చెప్పారు. తమరూ వెంకయ్యనాయుడుగారు చెప్పిన విషయాలు దృష్టిలో వుంచుకొని రైతులకు సహాయపడటానికి ఢిల్లీ వెళ్లి వారితో తప్పక మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

3 re : Acute shortage of drinking water in Eluru.

శ్రీ పి సుబ్బయ్య:— అధ్యక్షా, ఏలూరు పట్టణములో యీ రోజు నీటి ఎద్దడి విపరీతంగా వుంది కారణం గోదావరి కెనాల్సను వాటిని రిపేరు చేసే నిమిత్తం మార్చి 15, 16 వరకు కట్టివేశారు ఇప్పుడు నీళ్లు లేవు. ఫిబ్రవరి 20 నుండి నీళ్లు లేకుండా పోయినవి. లారీలతో సప్లయి చేస్తారా? బోర్ వెల్స్ వెంటనే 1
వేస్తారా ? అక్కడ లక్షకుపైగా జనం వున్నారు. ఏదో ఒక నిర్ణయం యుద్ధ ప్రాతిపదికమీద తీసుకొని ఆ పట్టణానికి నీటి సరఫరా చేయాలని మంచి నీటి ఎద్దడి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి —అధ్యక్షా, ఏలూరు పట్నం జనాభా 1.7 లక్షలు. ఈ పట్నానికి మామూలుగా రోజుకు 21 లక్షల గ్యాలన్ల నీరు కావలసి వుంటుంది కృష్ణానది నుంచి ఏలూరు కాలవద్వారా రెండు టాంకులలో నీటిని నింపి వాటికి సరఫరా చేయడం జరుగుతున్నది. సాధారణముగా ఏటా మే నెలలో 30 రోజులపాటు కాలవను కట్టివేయడం జరుగుతుంది. పబ్లిక్‌వర్క్స శాఖ కాలవకు ప్రత్యేక మరమ్మతులు చేపట్టినందున యీ ఏడు కాలవను 45 రోజుల వరకు మూసివేయడం జరుగుతుందని తెలియజేయబడింది. అందుచేత నీటి సరఫరాలో కోత విధించడం తప్పనిసరి అవుతుంది కాలవను మూసివేయడానికి ముందుగా యీ విషయాన్ని పబ్లిక్ వర్క్స శాఖతో సంప్రదించడం జరిగింది. అవసరమైతే కాలవ మరమ్మతు పనులను నిలిపివేసి స్టోరేజ్ టాంకులను నింపడానికిగాను కాలవను తిరిగి తెరువాలని అనుకోవడం జరిగింది. అయితే అనేక వేలమంది పని చేస్తున్నందున ప్రస్తుతం పనిని నిలిపివేయడం సాధ్యపడదు. అందుచేత నీటి ఎద్దడి లేకుండా వుండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలించవలసి వుంది. 26-12-79 తేదీన కాలవ మూసివేయబడింది. స్టోరేజి టాంకుల చుట్టుప్రక్కల వున్న ప్రాంతములో భూగర్భ జల సంపద కొరకు సర్వే జరుపబడింది. నీటి పారుదల అభివృద్ధి కార్పోరేషను, రాష్ట్ర భూగర్భ జలాల బోర్డు సహాయముతో యిప్పుడు బోరింగు బావులను త్రవ్వడం జరుగుతున్నది ఈ పని పది రోజులలోపల పూర్తి కాగలదు. ఈ బావులవల్ల రోజుకు 5 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా కాగలదని ఆశించడమవుతున్నది. ప్రస్తుతానికి ఉదయం పూట మాత్రమే రోజుకు ఎనిమిదిన్నర లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది. ఈ బోరింగు బావుల నుండి లభించే మరో 5 లక్షల గ్యాలన్లతో కలుపుకొని రోజుకు సుమారు

14 లక్షల గ్యాలన్స్ నీటిని సరఫరా చేయడానికి వీలు అవుతుంది. ఇది ఏలూరు పట్టణములో ప్రస్తుతం వున్న మూడు బోరు బావుల నుండి లభించే ఒకటిన్నర లక్షల గ్యాలన్స్ నీటికి అదనంగా వుంటుంది. పి.డబ్ల్యు.డి. సూచన మేరకు 12–2–1980 నాటికి ఆ కాలవను తెరవవలసి వుంటుంది. అయితే యిప్పటివరకు జరిగిన పని తీరు, యింకా జరుగవలసిన పని పరిశీలిస్తే కాలవను మార్చి నెల మధ్యలో తెరవడానికి వీలు కాగలదని ఆశించబడుతున్నది. అందుచేత నీటి సరఫరాను మార్చి నెల మధ్య వరకు పరిమితం చేయవలసి వుంటుంది. ఆ తరువాత నీటి సరఫరాను యథావిధంగా కొనసాగించవచ్చును. పై ఏర్పాట్లకు తోడుగా గోదావరి నుంచి ఏలూరు కాలవలోకి నీటిని విడుదల చేయడానికి పి.డబ్లు.డి. శాఖ అంగీకరించింది. ఆ నీటిని యిప్పటినుండి ఒక వారము రోజులలో విడుదల చేయడం జరుగుతుంది. పంపింగ్ ద్వారా దానిని విడుదల చేయవలసి వున్నందున యీలోగా పంపుసెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేగాక యిరుగుపొరుగు మునిసిపాలిటీలనుండి వాటరు టాంకర్లను సేకరించడానికి ఏలూరు మునిసిపాలిటి ప్రయత్నిస్తున్నది. ఆ మునిసిపాలిటీకి స్వంతంగా ఒక టాంకరు వుంది. ఆ మూడు టాంకర్ల సహాయముతో మురికివాడలలోని ప్రజలకు, ఇతర ప్రాంతాల వారికి నీరు సరఫరా చేయబడుతుంది Sir. I will give some more additional information. Besides the two summer storage tanks that are existing, one more summer storage tank was constructed for the future requirements to Eluru Town. At present, the levels in the three summer storage tanks is 5 5 ft. in each of existing summer storage tanks against 15.5 ft. The water in new summer storage Tank is 4 ft and to save loss of water through evoparation, water is being pumped from the new summer storage tank into one of the older ones. Apart from that the canal capacity is 1600 cusecs, but because of slit etc., only 1100 cusecs can be pushed through. No difficulty will be experienced in future as far as Eluru Town is concerned because the capacity of the canal as well as summer storage tank in town has increased. ఇది ముందుకు చాలా ఎఫెక్టివ్ ఆలోచన. మూడు వాటర్ టాంకర్స్ నాలుగు బోర్ వెల్స్ చేస్తున్నాం. ఇప్పుడు నీరు యిచ్చే విషయం ప్రభుత్వం చూస్తున్నది. పి.డబ్ల్యు.డి చీఫ్ యింజనీర్‌ను పంపించాము. వారికి ఎంత ఆదుర్దా వుందో మాకు అంతే వుంది. నీటికి కష్టం గాకుండా చూస్తాము. మురికివాడలలో 2850 హౌస్ సర్వీసు కనక్షన్స్ వున్నవి 440 పబ్లిక్ టాప్స్ వున్నవి. ముఖ్యముగా కష్టం అయ్యే ప్రాంతాలు రామ్‌నగర్, ఇబ్రాయిల్ పేట, లంకపేట. ఎందుకంటే తమ్మిలేరులో వాటరు సరిగా లేదు. నాలుగు బోర్ వెల్స్ వేస్తున్నాము, మూడు టాంకర్సుతో సప్లయి చేయబోతున్నాము. వారు బాధపడవలసిన అవసరంలేదు. Just now the Member had told me. The Member can be rest assured that the people's difficulties are our difficulties and we will certainly help them.

శ్రీ కె. సత్యనారాయణ :– అధ్యక్షా, ఏలూరు కాలవ పనులు అన్నిచాలా కాలముగా వాయిదా పడుతూ వస్తున్నవి. ఈ పనులు చేయవలసిన అవసరంవుంది. వుంది. అందువల్ల ఆ పనులు ఆపమని వుద్దేశం కాదు. అయితే ఆ పని యిదివరకే

చేయవలసి వుండెను. మూడు టాంకర్స్‌ను చాల కష్టంగా సమకూర్చామన్నారు. అవసరమైతే యింకా టాంకర్సును తెప్పించి ఏ పేటలో అయితే నీటి ఎద్దడి వుందని చెబుతున్నారో అక్కడ నీరు అందేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సూర్యప్రకాశరావు (ఏలూరు) :—అధ్యక్షా, ఏలూరు గోదావరి నదికి కృష్ణా నదికి సంగమం. అయితే యీ పట్టణానికి చాలా కాలం నుండి కృష్ణా నదినుండి కృష్ణ కాలవ ద్వారా నీటి సప్లయ్ అవుతున్నది. కాని రెండు మూడు మాసాలనుండి కృష్ణ కాలవ మరమ్మత్తుల నిమిత్తం ఆపుచేయబడి కొంత యిబ్బంది కలిగింది రెండు టాంక్సును నింపివేశారు. అది సరిపోలేదు. ప్రక్కన వున్న గోదావరి కాలవ చాలా కాలం నుండి ఆపు చేశారు. పంటల నిమిత్తం సరిపోయి యీ చివరవరకు రాదు. గత ఒక మాసంనుండి గౌరవనీయ పురపాలక శాఖా మాత్యులకు పదే పదే చెబుతూ వుండడంవల్ల వారు శ్రద్ధ తీసుకోవడం వల్ల వారి స్టాఫ్‌ను వారం రోజులుగా అదే పని మీద పంపడం చేత—చీఫ్ యింజనీరుగారు హుటాహుటిగా వెళ్ళి బోర్ వెల్స్ ఏర్పాటు చేయడమేగాకుండా గోదావరి నీరు యివ్వడానికి తీవ్రమయినటువంటి కృషి జరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. రెండవ విషయం. వాస్తవం సభకు మనవిచేయాలి. గత ఆరు మాసాలుగాఅక్కడ వున్నటువంటి స్పెషల్ ఆఫీసరు. యింజనీరు దెబ్బలాడుకోవడంవల్ల ఎవరు గొప్ప అనే సమస్యమీద కొంత వచ్చింది. వ్యక్తుల విషయంకాదు. ప్రజల విషయం. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని మీ యిష్టంవచ్చినవారిని పంపించి ఎంక్వయిరీ చేయించి ఎవరినో ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. వచ్చేది వేసవి కాలం. మూడవ టాంకు నింపాలి, కాల్వలనుండి నీరు అందాలి. యిరిగేషను డిపార్టుమెంటువారు పంటలకే నీరు యిస్తాముగాని త్రాగడానికి యివ్వం అంటున్నారు, ఆ విషయం చూడాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—ఆ యాంగ్జయిటీ అవసరం లేదు. ప్రభుత్వం చూస్తుంది. Priority will be given for drinking water and not for crops. We will take some more tankers from here and send, if necessary. We do understand the anxiety created due to scarcity of drinking water. We will not allow anybody to starve for water. I can assure you in this House. The members need dot be agitated. They can take it for granted that water will be supplied.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—మంత్రిగారు ఆ హామీ యిచ్చారు, చాలా సంతోషం. ఆ హామీ ఆచరణలోకి రావాలంటే గోదావరి కాలవను మొట్ట మొదటినుండి చేయవలసి వుండెను. ఇది కొత్త విషయం కాదు. ప్రభుత్వానికి తెలుసు. కాని అజాగ్రత్త. ఇప్పుడు వారం రోజుల్లో గోదావరి కాలవ ద్వారా తీసుకువస్తామని చెప్పారు. సీరియస్‌గా ఆలోచించాలి. వారం కాదు. 15 రోజులు అయినా మూడు టాంకులు నిండేలా చూడాలి. అప్పుడే ఎండాకాలానికి సరిపోతుంది. ఆ గోదావరి కాలవనుండి నీరు వచ్చేవరకు సరిపోతుంది. అందువల్ల యీ చెరువులు నిండేదానికి 15 రోజులు అయినా చేయాలి. అక్కడ యిద్దరు దెబ్బలాడుకుంటున్నారని చెప్పారు ఇద్దరిని ట్రాన్స్‌ఫర్ చేసి కొత్తవారిని వేయండి.

Smt. B. Sarojini Pulla Reddy :—I will as my Secretary and certainly he will go through all the details. They need not be anxious about it. ఆ వాటర్ విషయం గురించి తప్పకుండా ఆలోచిస్తాము, పరిశీలిస్తాము, చేస్తాము.

## Calling Attention to Matters of Urgent Public Importance

re : Serious situation arising out of non-payment of purchase money to the natu tobacco growers of Prakasam, Cuddapah and Anantapur Districts.

10-20 a.m. శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పొగాకు పండించే సన్నకారు, చిన్నకారు రైతులు తాము పండించిన పంటను తెగనమ్ముకొని నష్టపడిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం 1978 సంవత్సరం ఆగష్టు నెలలో ఆదుకొంది అన్న సంగతి గౌరవసభ్యులకు తెలుసు. మార్క్‌ఫెడ్‌గాని, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు గాని చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ప్రకాశం జిల్లాలో తప్ప మిగిలినచోట్ల జరిగాయి.

ప్రకాశం జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం 4,85,000 రూపాయలు విలువగల నాటుపొగాకు కొన్నది. ఇందులో 607 మంది సన్నకారు రైతులకు 1,59,000 రూపాయలు చెల్లించడమయింది, 414 మంది పెద్ద రైతులకు చెల్లించ వలసిన మొత్తంలో 1,36,000 రూపాయలువరకు చెల్లించడమయింది. ఇక 1,90,000 రూపాయలు చెల్లించవలసి ఉంది.

జిల్లా సహకార మార్కెటింగ్ సంఘానికి విధానపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికి వెంటనే చెల్లింపులు చేసేటందుకు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘానికి 1,90,000 రూపాయలు రుణం ఇవ్వవలసినదిగా ప్రకాశం జిల్లా సహకార బ్యాంకుకు తంతిద్వారా ఉత్తర్వులు ప్రభుత్వం జారి చేసింది.

ప్రకాశం జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం రైతులకు చెల్లింపులు చేసేటందుకుగాను ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రుణంగా ఇచ్చేటందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు నిధులను సమకూర్చుతుంది. ఒక్క వారం రోజులలోగా సొమ్ము పంపిణి జరుగుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య :— ఇది ఆగష్టు 1978లో జరిగింది. ఇప్పుడు మనం 1980లో ఉన్నాము. ఇప్పటికి 25 గ్రామాలలోని 414 మంది రైతాంగానికి గవర్నమెంటు అకౌంటులో కొన్నటువంటి పొగాకుకు డబ్బు రాలేదు. వారు ఇప్పుడు హామీ ఇచ్చినట్లు ఇదివరకు కూడా హామీ ఇచ్చారు, వారం రోజులలోపల మేము తప్పకుండా వారికి డబ్బు ఇప్పిస్తామని అప్పట్లో కూడా హామీ ఇచ్చారు, మరల ఇప్పుడు ఆ విధంగా హామీ ఇస్తున్నారు. కాని ఆ హామీవల్ల డబ్బు వస్తుందా అనే అనుమానం మాకువుంది. అక్కడున్న మేనేజింగ్ డైరెక్టరు ఇక్కడినుంచి

ఉత్తర్వులు పంపించినా వాటిని ఖాతరు చేయడం లేదు. వారిపై వీరికి పెత్తనం లేదా ? లేకపోతే ఎక్కడినుంచి ఎక్కడికి డబ్బు పోలేదా ? ఏమి జరుగుతున్నది నాకు అర్థం కావడం లేదు. వారిని అడిగితే మేము కొన్నటువంటిది మేము అమ్మి మీకు జమ కడతామని అంటున్నారు. అప్పుడు ఐ.ఎల్.టి.డి. వారు కూడా కిలో 1-75 పైసల ప్రకారం కొంటామని చెప్పారు. అది కూడా ఏమి అయిందో తెలియదు. అప్పుడు మేము బేరం ఆడివచ్చాము వారు కొన్నారో, లేదో మాకు తెలియదు. మా రైతాంగానికి లక్షా. 96 వేల రూపాయలు రావలసి ఉంది. వారు చెప్పినట్లుగా వారం రోజుల లోపల మేము చెల్లించాము అని మరల అసెంబ్లీలో ప్రకటన ఇస్తే మాకు ధైర్యం వస్తుంది లేకపోతే ధైర్యం ఉండదు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— ఏ సందర్భంలో ప్రభుత్వం ఈ మార్కుఫెడ్‌కు జిల్లా మార్కెటింగు సొసైటీలకు ఆదేశాలు ఇచ్చిందో గౌరవసభ్యులకు తెలుసు. అసలు రైతులు అమ్ముకోలేని పరిస్థితులలో ప్రభుత్వం ఇది నెత్తిన పెట్టుకోవలసి వచ్చింది. సుమారు కోటి రూపాయలు భరించవలసిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు మీరు కొనుక్కొని దానిని అమ్మిన తరువాత ఇన్‌స్టాల్‌మెంట్సులో ఇమ్మని రైతులు చెప్పారు.

శ్రీ పూల సుబ్బయ్య :— ఆనాడు రైతులు ఆవిధంగా చెప్పలేదు. అది ఓపెన్ చేసినప్పుడు మంత్రిగారు, మేము అక్కడే ఉన్నాము.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— ప్రకాశం జిల్లా రైతులే కాదు కర్నూలులో కాని కడపలో కాని చెప్పారు. కర్నూలు, కడప, నల్గొండ ప్రాంతాలలో ఈ మార్క్‌ఫెడ్ కొన్నది. ప్రకాశం జిల్లాలో మాత్రం అక్కడున్న డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీని కొనమని చెప్పాము. మార్క్‌ఫెడ్ కొన్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు ఇచ్చింది. మన గవర్నమెంటు గ్యారంటీ ఇవ్వడం జరిగింది. అక్కడ బట్వాడా కార్యక్రమం బాగా జరిగింది. ఇంకా లక్ష 90 వేలు రూపాయలు ఇవ్వవలసి ఉంది. నేను నిన్ననే ఫైనాన్సు ఎరేంజి చేసాను. అంతకుముందు ఎప్పుడూ వారం లోపల చేయిస్తానని చెప్పలేదు. 5 లక్షల రూపాయలు వారికి పరపతి సౌకర్యం ఇవ్వడం జరిగింది. ఈ నాటు పొగాకు వ్యాపారం కోసం ఇచ్చాము. అది అతిత్వరగా ఇస్తామని ఇదివరలో చెప్పిన మాట వాస్తవం. వారు ఆ 5 లక్షల రూపాయలు ఏమి చేసారంటే — కొంతమంది సన్నకారు రైతులకు ఇచ్చి మిగిలిన డబ్బు ప్యాకింగుకు ట్రాన్స్‌పోర్టింగుకు, గ్రేడింగుకు వాడుకున్నారు. మన వరకు ఇంతకుముందు రిలీజు చేయడం జరిగింది. ఇప్పుడు లక్ష 96 వేల రూపాయలు కావాలని అన్నారు. సెంట్రల్ బ్యాంకు జి. ఒ. ప్రకారంగా వారికి ఎలిజిబిలిటి లేదు. అందుకు మేము రిలాక్సు చేయించి తంతి ద్వారా కలెక్టర్లకు చెప్పడం జరిగింది. నేను ఫైలు తెప్పించి రిజర్వు బ్యాంకు బ్యాంకింగు రూల్సు ప్రకారం వారికి పరపతి సౌకర్యం పొందడానికి అర్హత లేకుండా ఉంటే దానిని రిలాక్సుచేసి తంతిద్వారా వారికి లక్ష 90 వేల రూపాయలు

ఇమ్మని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారం రోజులలోగా పంపిణీ అవుతుంది. పంపిణీ అయిందని మీరు తెలుసుకొని నాకు చెబితే బాగుంటుంది.

శ్రీ పూల సుబ్బయ్య :— పంపకం అయితే తప్పకుండా చెబుతాము. సంతోషిస్తాము కూడా.

re : Beeaking opcn of the Houses of Harijans of Karidikonda Village by the officials of the Agricultural Development Bank, Guntakal.

సహకార శాఖమంత్రి (శ్రీ ఎన్. అమరనాధరెడ్డి) :— గుంతకల్లు వ్యవసాయాభివృద్ధి బ్యాంకుకు ఎక్కువ మొత్తాలలో వాయిదామీరిన బకాయిలు ఉండిపోయాయి. 1977–78 సంవత్సరంలో వాయిదామీరిన బకాయిలు 49.7% కాగా 1978-79 సంవత్సరంలో వాటి శాతం 67.5 ఆ కారణం వల్ల గత రెండు సంవత్సరాలలో రుణాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించటానికి అర్హత పొందలేకుండా పోయింది ఆ అనర్హత కారణంగా తుంగభద్ర ప్రాజెక్టు క్రింద ఆయకట్టు అభివృద్ధి పథకాన్ని బ్యాంకు అమలు పరచలేక పోయింది. రిజర్వు బ్యాంకు సలహాపై ఆ బ్యాంకుకు పునరావాస కార్యక్రమం రూపొందించబడింది. నిరంతరం అప్పులు యిచ్చే కార్యక్రమం కొనసాగించే అర్హత పొందేటందుకుగాను గడువు మీరిన బకాయివాయిదాలు తిరిగి రాబట్టేటానికి ప్రాధాన్యం ఇవ్వడమయింది.

గుంతకల్లు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు వ్యాపార పరధిలో ఉన్న కరిడికొండ గ్రామంలో 16 మంది బకాయిదారులు ఉన్నారు. గత మూడేళ్ళలో అప్పు బకాయిలు రాబట్టటానికి అనుసరించవలసిన పద్ధతులను ఆచరించిన తర్వాత ఈ క్రింది ఉదహరించిన నలుగురిపై ఎగ్జిక్యూషన్ పిటిషన్లు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు దాఖలు చేసింది.

| వరుస సంఖ్య (1) | అప్పు దారుని పేరు (2) | అప్పు మొత్తం మంజూరు అయిన సంవత్సరం (3) | సంవత్సరంలో చెల్లించని వాయిదాలు (4) | అపరాధపు వడ్డీతోసహా బాకీ ఉన్న సొమ్ము (5) |
|---|---|---|---|---|
| 1. | శ్రీ ఎస్.పి. చెన్నయ్య | రూ. 2700/1976 | 1-3-77<br>1-3-78<br>1-3-79 | రూ. 1640 |
| 2. | శ్రీ మోదిన్ పీరాన్ | రూ. 1700/1976 | 1-3-78<br>1-3-79 | రూ. 768 |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 3 | శ్రీ నాగాద్రి ఓబన్న | రూ. 3000/1976 | 1-3-77<br>1-3-78<br>1-3-79 | భాగం<br>రూ. 1,164 |
| 4. | శ్రీ ఎన్. పుల్లయ్య | — | | రూ. 2,900<br>(అపరాధపు వడ్డీ మినహా) |

1980 మార్చి ఒకటవ తేదికి రావలసిన బకాయివాయిదాను దీనిలో కలప లేదు, 1980 సంవత్సర మార్చినెల ఒకటవ తేది వాయిదాకు మొత్తం ఎంత బాకీ ఉన్నారో వివరణ ఇస్తూ బాకీ దారులందరికీ 1980 జనవరి 18వ తేదిన బ్యాంకు నోటీసు ఇచ్చింది.

ఎగ్జిక్యూషన్ పిటిషన్లు ఉపులు పరచటానికి గాను గుంతకల్లు బ్యాంకుకు చెందిన ముగ్గురు సూపర్ వైజర్లు ఇద్దరు పరిచారికులతో కలిసి గుత్తి తాలూకా కరిడికొండ గ్రామాన్ని బ్యాంకు సీనియర్ ఇన్స్పెక్టరు సేల్ ఆఫీసరు 1980 జనవరి 25 వ తేదీన 12 గంటలకు సందర్శించారు. సేల్ ఆఫీసరు శ్రీ ఎన్. పుల్లయ్యను కలుసుకున్నారు బకాయిలు చెల్లించమని అడిగారు అయితే శ్రీ పుల్లయ్య గారు బకాయిలు చెల్లించలేకపోయారు అనుసరించవలసిన పద్ధతులనుఅనుసరించిన తరువాత 20 బస్తాల వేరుసెనగ స్వాధీన పరచుకొనటం జరుగుతుండగా మిగిలిన ముగ్గురు బకాయి దారులు వారి వారి ఇళ్ళకు తలుపులు వేసి ఆ స్థలాన్ని వదలి వెళ్ళిపోయారు. శ్రీ ఎన్. పుల్లయ్య అప్పు తాలూకు ఎగ్జిక్యూషన్ పిటిషన్ అమలు జరిపిన తరువాత సేల్ ఆఫీసరు శ్రీ ఎస్.పి. చెన్నయ్య ఇంటికి వెళ్లారు. వారు ఇంటి దగ్గర దొరక లేదు. ఆ ఇంటి తలుపులు వేసి ఉన్నాయి గాని తాళాలు వేసి లేవు. సేల్ ఆఫీసరు గ్రామ మున్సబ్‌ను పిలిచి వారి సమక్షంలో తలుపులు తెరిచారు. లోపల నేలపై ఉన్న 90 కిలోలు బరువున్న మూడు బస్తాల వేరుసెనగ స్వాధీనం చేసుకొన్నారు. బకాయిదారుల ఇంటి తలుపులపై డిమాండు నోటీసు అంటించారు. తరువాత వశపరచుకున్న ఆస్థి తాలుకు జాబితాను కూడ తలుపుకు అంటించారు.

తరువాత సేల్ ఆఫీసరు మోదిన్ పెరాన్ ఇంటికి వెళ్లారు. అప్పుదారుడు ఇంటి దగ్గర లేడు. తలుపులు మూసి లేవు. వాటికి తాళం వేసి కూడా లేదు. ఇంటి అరుగు మీద వేరుసెనగ పడి ఉండటం చూసి సేల్ ఆఫీసరు గ్రామ మున్సబ్ ఎదుట డిమాండ్ నోటీసు అంటించి 150 కిలోలు బరువు ఉన్న ఐదు బస్తాల వేరుశెనగ స్వాధీనం పరచుకున్నాడు. స్వాధీనం చేసుకొన్న వస్తువుల జాబితాను తలుపుకు అంటించడం జరిగింది.

తరువాత సేల్ ఆఫీసరు గ్రామ మున్సబ్‌తోపాటు శ్రీ ఎన్. ఓబన్న ఇంటిని సందర్శించారు. ఆ ఇంటికి కూడా తలుపు తాళం వేసి లేదు కాని తలుపులు మూసి ఉన్నాయి బాకీ దారుడు నోటీసు తీసుకొనటానికి అశక్తతను వ్యక్త పరచారు. దానికి వారి అబ్బాయే బాధ్యుడు. బాకీ దారుడు ఎంత బాకీ

ఉన్నాడో వివరిస్తూ డిమాండు నోటీసును అంటించి, తద్వారా తెలియపరచి 120 కిలోలు బరువు గల నాలుగు బస్తాల వేరుసెనగను జప్తు చేసుకొన్నారు. జప్తు చేసుకొన్న వస్తువుల జాబితా ఆ ఇంటి తలుపులపై అంటించారు.

పైన వివరించిన వస్తువు తప్ప ఇతర వాటిని జప్తుచేయలేదని సేల్ ఆఫీసరు తెలియజేశారు. నగనును, పాత్రలను తీసుకొని వెళ్ళి పోయామన్న అభియోగం నిజంకాదని కూడా సేల్ ఆఫీసరు అన్నారు.

బ్యాంకు అధికారులపై నేరం చేసినట్లు బకాయి దారులు ఫిర్యాదు చేసినట్లు 8/80 నెంబరు క్రింద ఒక కేసు గుత్తి పోలీసు స్టేషన్ నమోదు చేసినట్లు తెలియ వస్తున్నది. నివాస గృహంలో అక్రమంగా బ్యాంకు అధికారులు చొరపడినట్లు, దొంగతనం చేసినట్లు నేరారోపణ చేశారు. గుత్తి సబ్ ఇన్‌స్పెక్టర్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంతకు ముందు 1977, 1978, 1979 సంవత్సరాలలో వాయిదాల బకాయిలు చెల్లించని కారణంగా సొమ్మును రాబట్టటానికి చేసిన ఎగ్జిక్యూషన్ పిటిషన్ ఆధారంగా ఈ జప్తులు జరిగాయి. ఈ విషయంలో నిర్ణయించిన విధానాలు అనుసరించడమయింది. నియమాల ప్రకరమే తిరిగి రాబట్టే కార్యక్రమం అమలు పరచటం జరిగింది.

10-30 a.m. శ్రీ కె వెంకటరామయ్య:—అధ్యక్షా, ఏదో హరిజన ఇళ్లకు, ముస్లిమ్ ఇళ్లకు పోయి చూస్తే వాటికి తాళాలు లేవు కాబట్టి ఆఫీసర్సు లోపలికి వెళ్లారు అంటున్నారు. తాళాలు వేయకుండా పోవడానికి ఇది ఏమైనా రామరాజ్యమా? అవి పెద్ద పెద్ద ఇళ్లు. తాళాలు వేయకుండా ఎందుకుపోతారో నాకు అర్థం కావడంలేదు. యదార్థం చెప్పాలంటే వారు చిన్న చిన్న రైతులు, హరిజనులు, ముస్లిములు, ఇతర బ్యాక్‌వర్డు తరగతివారు. 19–1–80 న వారికి నోటీసులు ఇచ్చినారు. అప్పు మొత్తం వడ్డీతో సహా నోటీసు ముట్టిన 10 రోజులలోపల చెల్లించాల్సని, 1–3–80 నాటికి చెల్లించక పోతే నూటికి 12 రూపాయల చొప్పున అపరాదం వడ్డి చెల్లించాలని దానికి అయిన ఖర్చులు కూడా చెల్లించాలని ఇచ్చారు. అది 19 వ తారీకు నాడు ఇస్తే 20 వ తేదీకి వెళ్లింది. మామూలుగా 5 వ తారీకు ఫిబ్రవరిలో జప్తు చేయవచ్చు. కాని జనవరి 25 వ తారీకు నాడే వెళ్లి వాళ్ల ఇళ్లలో ఉన్న శనగ కాయలు, డబ్బు తీసుకున్నారు. చెన్నయ్య అనే ఆయన ఇంటిలో 380 కిలోల వేరుశనగ తీసుకొని 90 కిలోలు తీసుకున్నట్లు అక్కడతలుపులకు అంటించారు. 200 రూపాయలు కేష్ ఉంటే అది కూడా తీసుకు పోయారు. ముఖ్యంగా ఇళ్లకు తాళాలు లేకుండా ఉంటే ఆఫీసర్లు వెళ్లారు అంటున్నారు మంత్రిగారు. అది చాలా దారుణం. నోటీసు ప్రకారం ఫిబ్రవరి 5 వ తేదీవరకు గడువు వుండగా జనవరి 25 వ తేదీనే వెళ్ళి చేయవలసిన అవసరం ఎక్కడ ఉంది? ఈ విధంగా దౌర్జన్యం చేయడానికి ఆఫీసర్లకు అధికారం ఎక్కడ ఉంది? అది నిజంగా సహించరాని విషయం. అటువంటి చర్య తీసుకున్న

ఆఫీసర్లును సస్పెండు చేయవలసిందని వారివద్ద తీసుకున్న శనగకాయ అసలు ఎంత ఉందో అంతకు రసీదు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. అమరనాదరెడ్డి:—తాళాలు లేవు అని అనలేదు, తాళాలు కొనుక్కునే స్థోమత లేదు అని అన్నారు. అది నాకు వచ్చిన భోగట్టా ప్రకారం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టము రూల్సు పరిధిలోనే చేసినట్లు నాకు సమాచారం వచ్చింది. వారు శనగకాయ ఎక్కువ తీసుకొని తక్కువకు రసీదు ఇచ్చినారు అని చెబుతున్నారు. ఆ ఇన్‌ఫర్మేషను నేను కూడా ఎంక్వయిరీ చేయిస్తాను; ఇప్పుడు ఏదయినా పొరపాటు జరిపితే దానిని ఒక సీనియర్ అధి కారిని పంపించి ఎక్వయిరీ చేయిస్తాను.

re : Non-announcement of results of the entrance test of post-graduate Medical courses.

Sri A. Madan Mohan :—Sir, According to Rules 12 and 13 of the rules for admission to Post-Greduate Medical Courses in the Medical Colleges in the State, selections for admission to P.G. courses shall ordinarily be finalised by the Selection Committee before 1st July of every year. The Course will ordinarily commence with effect from 15th July of every year.

The dates of completion of Internship by the regular batches are different in different University areas in the State. It has been decided to allow all the regular batches to sit for the entrance test for the year 1979-80. In Andhra University ann Nagarjuna University areas, the Interns of regular batches completed their internship on 7.11.79. Due to this, the the examination date was fixed on 28-10-79 allowing the regular batches of Andhra University/Nagarjuna University area candidates to appear for the entrance test and to avoid delay and inconvenience and the examination was also conducted.

Certain candidates have filled Writ Petitions in the High Court challenging the rules of admission. The Hon'ble High Court has issued directions not to publish the results till the disposal of the Writ petitions. Finally, the Full Bench of the High Court delivered its judgement on 7-12-79 striking down Rule 2 (2) of the Rules for dmission to Post-Graduate Course i.e., reservation of 30% of seats on clinical subjecte and 50% of seats in non-clinical subjects. The Judgement copy of the High Court has been received by the Government on 9-1-80. The High Court of Andhra Pradesh has also granted leave to appeal to the Supreme Court of India against its judgement.

The Government have considered the judgement of the full Bench of the High Court of Andhra Pradesh and are of the view that

the reservation for service candidates is not exclusive but concurrent. The reservation for the service candidates is not in addition to the reservations listed for the Scheduled Caste, Scheduled Tribes and Backward Classes but is concurrent. The reservation of 50% is only in the non-clinical subjects. Since these non-clinical specialists do not deal with clinical medicine and active contact with patients with its attendant advantages, they are least attractive. Though all the applicants for these subjects are offered seats, the seats still remain vacant ie., 54 seats were vacant out of a total of 138. 30% reservation for service candidates in P. G. seats is necessary as P. G. qualification is a must and is an essential requisite for promotion of doctors ie., for Civil Aassistant Surgeons to higher category ie., Civil Surgeons and without P.G. qualification they cannot be promoted as Civil Surgeons as the Andhra Pradesh Medical Service Regulation do not provide for direct recruitment to the said category. As such, it is the bounden duty of the Government to provide opportunities for the in-service candidates to acquire the P.G. qualification. The Service Associations have also been pressing for these facilities for a long time. Being a just demand it could not be denied and hence conceded during this year only ie., 1979 80. The reservation of seats for service candidates must be viewed as a continued policy of recruitment, facilities for improvement of the qualifications of members of service and improved service to the public. While the Government has to spend huge amounts in providing post-gradute education, its primary concern would naturally be to provide in-service training to its own employees. Improving the career prospects of the others is only incidental and exgratia.

In the above circumstances, the Government have decided to go in appeal to Supreme Court of India against the judgement of the Full Bench of the High Court of Andhra Pradesh. However, the question of publishing the results of the entrance test for P.G. course for the seats not reserved for in-service candidates pending the disposal of the appeal proposed to be filed in the Supreme Court is under consideration of the Government. Sir, I would also like to add one more thing to the Statement. This was again examined to see whether without foregoing the Right of Appeal to the Supreme Court by Government about the 30% of reservations, which is struck down recently by the High Court, whether the other results could be announced. Now Government have come to a conclusion that in view of the inordinate delay and that due to some candidates' having gone to the High Court against

this reservations and the High Court granted stay and ultimately having given directive to the Government to withhold the results. Now that the Judgment has come that without prejudice to Right of Government to go to an appeal to the Supreme Court in respect of 30% of reservations, the rest of 70% results would be announced in a day or two.

శ్రీ ఎమ్. ఓంకార్ :— కనీసం వివాదంలో ఉన్న 30 శాతం అన్నా 10-40 a.m.
అవి తతిమ్మా రిజల్ట్సు 1, 2 రోజుల్లో ప్రకటిస్తామని మంత్రి చెప్పినందుకు సంతోషం. సర్వీసులో ఉన్న అభ్యర్థులు అన్న వైరుధ్యం తీసుకురావడం దురదృష్టకరం. ప్రభుత్వం గోంగతో పోయే దానికి గొడ్డళ్లు తెచ్చుకుంటోంది. సర్వీసులో ఉన్న వారికి ఇవ్వకూడదని ఎవ్వరూ అనరు. కానీ ఉన్న సీట్లు ఎక్కువ చేయండి. ఉన్నదాంట్లో రిజర్వేషను ఎందుకు పెట్టుకుంటారు? వంద సీటు ఉంటే, అవి నాన్ సర్వీసు అభ్యర్థులకు ఇచ్చి, ఇంకో వంద సీట్లు పెంచుకొని సర్వీసులో ఉన్న అభ్యర్థులకు ఇచ్చుకోండి సమస్యను ఆ యాంగిల్‌లో పరిష్కరించండి. ఈ రిజర్వేషను సంవత్సరం సంవత్సరానికి ఒక రకంగా మారుతుందా? ఒకసారి 20 శాతం, ఒకసారి 30 శాతం ఇలా మారుతుందా? ముందే ఎక్కడి అంటే అందులో పడిసెం అన్నట్లుగా ఉంది. రిజర్వేషను విషయంలో సీట్లను పెంచితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది మీకు సుప్రీంకోర్టుకు అపీల్ చేసేందుకు టైము ఉందా? టైము అయిపోయింది అనుకుంటాను.

శ్రీ ఎ. మదన్ మోహాన్ :—టైము బార్ అయితే పోయే సమస్య లేదు. సెక్షన్ 5 ఆఫ్ ది లిమిటేషన్ యాక్టు క్రింద ఎఫిడవిట్ ఏమన్నా ఫయిల్ చేస్తారేమో చూడాలి. సీటు పెంచడానికి ఒక్కొక్క సీటుకు ఎంత ఖర్చు వస్తుంది సభ్యులకు తెలుసు. రిజర్వేషన్ విషయం ప్రభుత్వం స్వంతంగా తీసుకున్న నిర్ణయం కాదు. సివిల్ అసిస్టెంటు సర్జెన్సు పెట్టిన 10 డిమాండులో one of their demands was to raise from 15 to 30% of reservations. అప్పుడుని వేరే రిగ్యులర్ విద్యార్థుల నుండి ఏలాంటి అభ్యంతరాలు రాలేదు కనుక మే 30వ తేదీ ఎకార్డులో దీనిని వప్పుకోవడం జరిగింది. వప్పుకొన్న తరువాత దీనిని హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. తతిమ్మా చరిత్ర గౌరవ సభ్యులకు తెలుసు ప్రభుత్వం ఔదార్యం చూపిస్తూ 15 నుంచి 30 శాతానికి పెంచడం కాదు వారు అడిగిన డిమాండ్సు వప్పుకోవడం జరిగింది దాని పెంపుదం హైకోర్టు స్ట్రక్ డౌన్ చేసింది బట్టి రైట్ ఆఫ్ అపిల్ టు సుప్రీం కోర్టు ప్రిజుడిస్, కాకుండా మిగతా 70 శాతం రిజల్ట్సు ప్రకటిస్తున్నాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ:- ఈమధ్య పి జి. విద్యార్థులు డాక్టర్సుతో పాటు సమ్మె చేసిన సందర్భంలో ఈసీట్సు పెంచి ట్లు చెప్పారు. పెంచినా గా? చేస్తే ఏ మేరకు చేశారు?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— 30 శాతం రిజర్వేషను విషయం ఒకటి, అటు రెగ్యులర్ విద్యార్థులు క్లినికల్ విషయంలో ఇంకా పి.జి. సీట్లు ఎక్కువ చేయాలని ఒక కోరిక కోరారు. వారితో చర్చలు జరుగుతున్నప్పుడు, ఒక కమిటి వేసి వారి రికమెండేషన్ తెప్పించుకొని వచ్చే ఎకడమిక్ సంవత్సరం నుంచి ఎంత పెంచడం వీలు అవుతుంది అని ప్రభుత్వం ఆలోచిస్తుందని ప్రభుత్వం అనడం జరిగింది.

re : (4) Steps proposed to protect Betal vine plants in certain areas of Guntur Dist.

శ్రీ వై. వెంకటరావు :— గుంటూరు జిల్లా పొన్నూరు ప్రాంతంలో తమల పాకు పంట మొత్తం 1500 ఎకరాలలో సాగు అవుతున్నది. మొక్కలకి ఫైటోఫోరా ద్వారా వచ్చే వేరు పురుగు తెగులువల్ల ఇటీవల 125 ఎకరాలలోని పంట దెబ్బతినింది. ఇందులో 25 ఎకరాలు మాత్రం బాగా దెబ్బతిన్నది. ఈ రోగం చాల మటుకు గట్టి నేలల్లో, రెండేళ్లకి పైగా వున్న తోటలకి వచ్చింది. తీగలువాడి పోవడం, ఆ తర్వాత ఆకులు పసుపు బారడం ఈ రోగ లక్షణాలు. ఈ రోగం వచ్చిన మొక్కల కాండపు అగ్ర భాగం క్రింద వేరు కుళ్లి పోతుంది. ఎడ తెరపి లేకుండా ఒకే భూమిలో ఏళ్ళ తరబడి తమలపాకుల తోటలు పెంచటం వల్లనూ, మురుగు రిపోవడం వల్లనూ మురుగు లాకుళ్లి పోవడానికి కారణాలుగా పేర్కొనవచ్చు.

రోగం వచ్చిన ఈ మొక్కల మచ్చలను బాపట్ల, తిరుపతిల లోని ప్రయోగ శాలల్లో పరీక్షించగా, వీటి ఫైటోఫ్‌తోరా రోగం సోకినట్లు తేలింది. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని మొక్కల రోగలక్షణ శాస్త్ర విభాగం వారు పొన్నూరు లోని సహాయ వ్యవసాయ అధికారితో కలసి 1980, జనవరి 22, 23,24 మరియు 28 తేదీలలో రోగం సోకి ప్రాంతాలను సందర్శించి ఫైటోలన్, బ్లిటాక్స్, అగ్రి మైసిన్ మందులను విడివిడి గాను మిశ్రమ రూపంలోను చల్లి ప్రయోగాలు జరిపారు. 0.3 శాతం వేరకు అంటే ఒక లీటరు నీటిలో 3 గ్రాముల బ్లిటెక్స్ ఫైటోలాన్ మందులు చల్లిన మొక్కలలో ఈ రోగం మరి ముదరకుండా అరి కట్టుబడిందని తోటల యజమానులు చెప్పారు. అసిస్టెంటు పాటు పేథోలజిస్టు, పాటు పేథలజీ అసిస్టెంటు ప్రొఫెసరు కలిసి, గుంటూరు లోని వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు, డిప్యూటీ డైరెక్టరుతో పాటు 23-1-198 తేదీన చింతల పూడి వెళ్లి దరు వ్యాధి స్వభావం, దానిని అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలను గురించి రైతులకు విశదపరిచి చెప్పారు. అవి ఏమంటే—

ప్రతి పదిహేను రోజుల కొకసారి, రోగం సోకిన మొక్కల వరసల వెంబడి నేలకు ఇరుప్రక్కల కాపర్ ఫంగిసైడుతో బాగా తడపాలి. ప్రక్కనవున్న ఒకటి, రెండు వరుసలను కూడా తడపాలి. అంతేకాక ఒక్కొక్క తీగకి 10-15 గ్రాముల సూపర్ ఫాస్ఫేటు మందు కూడ చల్లాలి.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు) :— అధ్యక్షా, ఈ తమలపాకుల తోటలకు తెగులు ఇప్పుడు వచ్చింది కాదు. దాదాపు 20, 25 సంవత్సరాల క్రితం తుని ప్రాంతంలో వచ్చింది. దానికు వచ్చిన తెగులు వల్ల తోటలు అన్ని పోయినందువల్ల కార్మికులు అక్కడి నుండి వలస వచ్చి, పొన్నూరు, చెన్నూరు ఏరియాలో దొంగతనంగా తమలపాకుల తోటలు వేశారు. 2 సంవత్సరాల నుంచి తమలపాకులు అన్ని చోట్లకు ఎగుమతి చేస్తున్నారు. తునిలో వచ్చినప్పుడు ఎందుకు ఈ వ్యాధి వస్తుందో ప్రభుత్వం తెలుసుకోలేదు. నిపుణులు వచ్చినప్పుడు వారు వాస్తవ కారణాలు చెప్పలేకపోయారు దానికి. ఇప్పటికి కూడా సరైన మందు చెప్పలేకపోయారు. ఎక్స్పెరిమెంట్సు చేస్తున్నారు. అవి కూడా ఫ్రూట్‌ఫుల్ కాలేదు. వారు చెప్పింది ఏమంటే — అక్కడ త్వరలో రిసర్చి స్టేషను పెడతాము, రిసర్చి చేసిన తరువాత, అప్పుడు ఏక్చ్యువల్ కాజ్ చూసి మందులు చెపుతాము, ఇప్పుడు చెప్పలేము అన్నారు. అందువల్ల అక్కడ రిసర్చి స్టేషను పెట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? ఎప్పుడు పెడుతుంది?

శ్రీ వై. వెంకటరావు :—తమలపాకుల తోటలు పెంచడం చాలా ఖర్చు. చిన్న చిన్న రైతులు పెంచుకొని చాలా నష్టపడడం జరిగింది. 19—1—80న మొదటి సారిగా హిందూలో ఈ మిస్టీరియస్ జబ్బు వచ్చినట్లు, చాలాతోటలు దెబ్బ తిన్నాయని రాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిని పంపించడం జరిగింది. వారు వరుసగా రోజు ఎవరో ఒకరు వెళ్ళడం జరిగింది. 8 వ తారీఖున తిరుపతి యూనివర్శిటీ ప్లాంటు పేథాలజిస్టు ప్రొఫెసర్ కె సుబ్రయ్య గారిని పంపించి, రైతులను కూడా సమావేశపరచి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఇది గత రెండు సంవత్సరాల నాడు కూడా కనపడింది. దీనికి కారణం ఏమి చెబుతున్నారంటే హెవీ హాయిల్సుతోను, రెండవ సంవత్సరం కోడి తోట చెట్లకు ఎక్కువ వస్తుందని, డ్రైనేజి ఫెసిలిటీస్ ఉన్నచోట రాదని, ఎక్సెసివ్ ఇరిగేషన్ ఇవ్వకూడదని, కాపర్ ఫెంగిసైడ్సుతో ఎఫెక్టెడు ప్లాంట్సుకు డ్రెంచింగు చేయాలని, ఇలాంటి ప్రికాషన్సు తీసుకుంటే కొంత తగ్గుతుందని చెప్పారు. ఇటీవల టెంపరేచర్స్ రెయిజ్ అయిన కొద్దీ తగ్గిపోతుందని చెప్పారు. నాగేశ్వరరావు గారు బీటల్ వైన్ పెంచుతున్న వారే. నాకు కూడా బీటల్ వైన్ తోట ఉంది. వాస్తవానికి దీనిని పెంచాలంటే ఇప్పుడు రైతులలో వారు తము తట్టుకోగలమా అన్న భయము ఉంది. ఈ రూట్‌లో చాలా ప్రమాదము ఉంది. వేసిన చోటే వేస్తే ఈ డిసీజ్ ఎక్కువగా వస్తోంది. విజయనగరం ప్రాంతములో మెస్తాకు వచ్చినప్పుడు అక్కడి వారు కూడా కొంత ఇబ్బంది పడ్డారు. వారు సూచించినట్లుగా — ఉటుకూరులో ఒక అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషను—ఆ బీటల్ వైన్ ఆ ఏరియా కన్నా ఇక్కడ విస్తీర్ణము ఎక్కువగా వస్తూఉంది. యూనివర్శిటీతో ఆలోచన చేసి ఇక్కడ రైతులు ఏమైనా భూమిస్తే రీసెర్చి సెంటరు పెట్టడానికి సిద్ధముగా ఉన్నాము. అక్కడ రైతులు భూమి ఇవ్వాలంటే వారికి చాలా 10-50 a.m.

కష్టము అటువంటి అవకాశం ఉంటే తప్పని సరిగా పరిశీలిస్తాము. ఏప్రిల్ 2వ వారములో బీటల్ వైన్ గ్రోయర్స్ సెమినార్ ను ఒక దానిని ఏర్పాటు చేసి ఆ సమావేశములో ప్రత్యేకంగా డిస్కస్ చేసి ఏమి చర్యలు తీసుకోవాలనే విషయం ఆలోచించి ముందు తప్పని సరిగా ఆ చర్యలు మాత్రము తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి నాగేశ్వర రావు :—మంత్రిగారు భూముస్తే రిసెర్చి స్టేషను పెడతాము అంటున్నారు ఒక ఎకరముకు పంట పెంచాలంటే రు. 20,000 ఖర్చవుతుంది. పంటపోయి వారు బాధపడుతూ ఉంటే వారిని చందాలు వేసుకోమంటే వేసుకోలేరు. గవర్నమెంటు వేస్టు లాండ్సు — జిల్లా పరిషత్తువి, ఇతర శాఖవి చాలా ఉన్నాయి. వీటిలో అనేకరమో. ఎకరమో తీసుకొని గవర్నమెంటే భరించాలి. పంట పోయిన దిగులుతో వారు చే. కంట్రిబ్యూషన్ వారివ్వలేరు. గవర్నమెంటే అటువంటి భూమిలో రిసెర్చి స్టేషను ఏర్పాటు చేయాలి.

శ్రీ వై వెంకటరావు :- వేస్టు లాండ్సు తమలపాకులు పెంచడానికి పనికి రావు తమలపాకు తోటలకు రిప్రజెంటేటివ్ సాయిల్ కావాలి, మంచి భూములు కావాలి. అయినా రైతులు పెట్టకోలేరు వీలుంటే ప్రభుత్వమే— యూనివర్శిటీ తరపున ప్రొవైడు చేయడానికి ప్రయత్నిస్తాను. దెబ్బతిన్న రైతులను మేము పెట్టుకోమని కోము. కాని ఆ వైపు నుంచి కూడా కొంత ఎకెమ్ప్టు ఉంటే తేలికౌతుంది.

## PAPERS LAID ON THE TABLE

Amendment to Rule 70 of the A. P. Cooperative Societies Rules, 1964 issued in G O.Ms. 409, F. and A.

Sri N. Amaranatha Reddy:— I beg to lay on the Table a copy of the amendment to rule 70 of the Andhra Pradesh Cooperative Societies Rules, 1964 issued in G.O Ms No. 409, Food and Agriculture (Coop-IV) Department dated 29-6-1979 and published in rules supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dated 29-6-1979, as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964.

G.O.Ms. 703 P. R.. (Sam. I) Department

Sri Ahmed Sheriff:— On behalf of the Minister for Panchayati Raj I beg to lay on the Table a copy of the G.O.Ms. No. 703 PR. (Sam. I) Department, dated 18-7-1979 and published at pages 2-3 of rules supplement to part-VII of the Andhra Pradesh Gazette Issue No. 11, dated 23-8-1976, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959.

Amendment to the A.P. Municipalities (Appointment of Standing Counsels, Payment of fees and T.A. and procedure for filing of appeals in Civil Cases) Rules, 1968, issued in G.O.Ms. No. 746, M.A dated 18-7-1979.

Smt. B. Sarojini Pulla Reddy:— I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Municipalities (Appointment of Standing Counsels, Payment of fees and Travelling Allowance and Procedure for filing of appeals in Civil Cases) Rules. 1968 issued in G.O.Ms. No. 746, M.A. dated 18.7.1976 and published at pages 210,211 in the Rules supplement to Part I of the Andhra Pradesh Gazette dated 6.9,1979 as required under section 327 (2) of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Speaker:— Papers laid on the Table.

## PAPERS PLACED ON THE TABLE

Sri Ahmed Sheriff:— On behalf of the Leader of the House, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 21st February, 1980.

మిస్టర్ స్పీకర్ :—నాన్‌ఫిషియల్ బిల్లులు ఇప్పుడు ఇక్కడ ఏడు ఉన్నాయి. ఈ ఏడుకూడా కంటిన్యూ అవుతాయి. ఒక వేళ ఇప్పుడు అవకపోయినా మురిగిపోతాయన్న బాధ లేదు.

## NON-OFFICIAL BUSINESS—NON-OFFICIAL BILL

The Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979 (L.A. Bill No. 29 of 1979)

Sri B. Srirama Murthy :—I move :

"That the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979 be taken into consideration.

Mr. Speaker :—Motion moved.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇప్పుడు అసెంబ్లీలో కాని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కాని ఇక్కడ జరుగుతున్నటువంటి ప్రొసీడింగ్సు పత్రికలలో వచ్చినప్పుడు వాటికి సంపూర్ణమైన రక్షణ కావాలని చెప్పి, అవి సివిల్ క్రిమినల్ చర్యలకు గురికాకూడదని, కేవలం పత్రికలకే కాకుండా కావన పత్ర్య కి కూడా రక్షణ ఉండాలనే ఉద్దేశముతో ఈ రకమైన బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షా, ఇది ఎంతవరకు అవసరమంటే, చాలా అవసరమైనది. Absolute immunity from proceedings in any Court of Law has been conferred under the Constitution on publication of proceedings of either House of Parliament if such publication is made by or under the authority of the House. అంటే ఆ హౌస్‌లో పడినటువంటి ప్రతి అక్షరానికి హౌస్ వాలూకు పర్మిషన్ ఉందని ఋజువు చేసినప్పుడు మాత్రమే ఆ ఇమ్యూనిటీ మాత్రం ఉందని అర్థం.అది లేకపోతే

generally it is taken for granted. General convention is వాటికి ఇమ్యూనిటీ ఉంది. దానికి లీగల్‌గా ఇటువంటి ఇమ్యూనిటీ ఏమీ లేదు. లేదు కాబట్టి this immunity does not extend to the publication of reports of Parliametary pıoceedings in r.ewspapers whether published by a member of the House or by any other person since the publication is expressly authorised by either House ఎక్స్‌ప్రెస్ అథరైజేషను కావాలి. అందుచేత ఈ రకంగా ఎక్స్‌ప్రెస్ అథరైజేషను లేనప్పుడు సివిల్, క్రిమినల్ చర్యలకు గురౌతుంది కాబట్టి ఇటువంటివి లేకుండే నిమిత్తం పార్లమెంటులో దీని నిమిత్తం ఒక చట్టం చేయడం జరిగింది. Full statutory protection has been given to the publication in newspapers or broadcast or by wireless telegraphy of substantially trus reports of the proceedings of either House of Parliament. పార్లమెంటులో 1956 వ సంవత్సరములో ప్రొటెక్షన్ ఆఫ్ పబ్లికేషన్ ఆక్టు 1956 అని ఒక చట్టము చేశారు. అది అయిపోయిన తరువాత సబ్ సీక్వెంట్‌గా రిపీల్ చేశారు. 1976 సంవత్సరములో రిపీలు అయింది. రిపీలు అయిన చట్టాన్ని 1977వ సంవత్సరములో మరల పునఃప్రవేశింప చేశారు 1977వ సంవత్సరములో పార్లమెంటులో ఉభయ సభల కార్యకలాపాలను పత్రికలలో ప్రచురించినా వాటికి సంపూర్ణమైన స్వేచ్ఛను ప్రసాదిస్తూ రక్షణ కల్పిస్తూ వారు అక్కడ చట్టం చేసుకున్నారు కాబట్టి అక్కడ ఇబ్బంది లేకపోయింది. ఇక్కడ శాసనసభలలో మాత్రము అటువంటి చట్టము లేదు. లేని కారణంగా అటువంటి ఇబ్బంది రావడానికి అవకాశం ఉంది. అందుచేత ఇక్కడ కూడా చట్టం చేయడం అవసరమనే ఉద్దేశంతోనే ఇది ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి శాసనసభా వేదికలో చేసినటువంటి ప్రసంగాలు పత్రికలలో పడినప్పుడు, ఆ ప్రసంగాలు చేసినప్పుడు సభ్యులకు కాని ప్రచురించిన పత్రికలకు కాని సంపూర్ణముగా రక్షణ కల్పించాలని, సివిల్ క్రిమినల్ —

(శ్రీ కె. బి. సిద్దయ్య అధ్యక్ష స్థానములో ఉన్నారు)

చర్యలకు గురి కాకూడదనే ఉద్దేశముతో చేసిన చట్టము అది. ఇందులో న్యూస్ పేపర్ అన్నప్పుడు దీనిని డిఫైన్ చేస్తూ ఇందులో ఉంది.

In this Act. Newspaper means any printed periodical work containing public news or comments on public news, and includes a news agency supplying material for publication in a newspaper డెఫినిషన్‌లో న్యూస్ పేపర్ అన్నది కొంచెము సమగ్రము గానే ఉంది అన్ని రకాల వార్తలను ప్రచురించే పత్రికలను అన్నిటిని ఇందులో పొందుపరుస్తూ సమగ్రమైన ఒక డెఫినిషన్ దీనిలో ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా ఇందులో No person shall be liable ro any proceedings, civil or criminal, in any Court in respect of the publication in a nespnper of a substantially true report of any proceedings of either House of the Andhra Pradesh Legislature. అందుచేత వీటికి ఇమ్యూనిటీ కల్పిస్తూ ఇందులో ఉద్దేశించబడినటువంటి భాగము రెండవ క్లాజులో ఉంది.

8 వ క్లాజులో ఇది నాలుగవది.

This Act shall apply in relation to report or matter broadcast by means of wireless telegraphy as part of any programme or service 11-00 a.m. provided by means of a broadcasting station situated with in the territories to which this Act extends as it applies in relation to reports or matters published in a newspaper. అంటే ఇది టెలిగ్రాఫ్ ద్వారాగాని, వైర్ లెస్ ద్వారా గాని రేడియోద్వారా గాని బ్రాడ్ కాస్ట్ చేసి అన్నింటికి కూడా ఇది ఇమ్యూనిటీ కల్పించడం అయింది, అందుచేత ఇందులో ఇటువంటి ఇమ్యూనిటి పరిస్థితి లేదు. ఇది ఉండడం అవసరం ఇది ఉండడం అవసరం అనుకొని పార్లమెంటులో కూడా ఇటువంటి చట్టాన్ని చేయడం జరిగింది, శాసన సభలో నేటివరకూలేదు. ఇక్కడకూడా ఉండడం మంచిదనే ఉద్దేశంతో దీనిని చేయడం జరిగింది. అందుచేత దీనిలో ఏరకమైన కాంట్రోవర్సీ లేదు దీనిని సభ వారు ఆమోదించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా భాట్టం శ్రీరామమూర్తిగారు ప్రవేశ పెట్టిన బిల్లును మేము ప్రభుత్వం వైపునుంచి సమగ్రంగా ఆలోచించి, ప్రభుత్వమే ఒక బిల్లు తెచ్చేందుకు ఆలోచిస్తుంది. వారిని విత్ డ్రా చేసుకొమ్మని నేను కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా ప్రభుత్వం తాలూకు ఉద్దేశం ఏ రకంగా ఉందో అర్థం కావడంలేదు. రెండు ఉద్దేశాలు ఉన్నాయి. మొట్ట మొదట న్యాయశాఖామాత్యులు లేచి మాట్లాడేప్పుడు దీనిని ఈ స్టేజిలో ఇంట్రొ డ్యూస్ చేసి మాత్రం వదలిపెట్టడం తరువాత దీనిమీద ప్రభుత్వం తాలూకు అభిప్రాయాన్ని ఇదమిద్ధంగా చెప్పడం జరుగుతుందన్నారు. స్పీకర్ గారు ఈ కుర్చీలో కూర్చునప్పుడు, తమరు ఆసనం స్వీకరించకముందు చెప్పిన మాట అది ఇప్పుడు మళ్లీ అది మారింది, ఇప్పుడు ఏమంటున్నారు అంటే మేము ఇలాంటిది ఆలోచించి పెడతాము, కాబట్టి విత్ డ్రా చేసుకోండి అని. మీకు రెండు అభిప్రాయాలు ఉంటే ఏ అభిప్రాయాన్ని మేము అంగీక రించాలి? ప్రక్కనే న్యాయశాఖామాత్యులు ఉన్నారు ఇరువురూ ఆలోచిం చండి, ఇందులో దేనికి స్పెసిఫిక్ గా మాకు అభ్యంతరం ఉంది అంటారు? లేక పోయినట్లయితే మేము ప్రవేశ పెట్టాము కాబట్టి ఒప్పుకోము అంటారా లేక పరిశీలన చేయలేదు కాబట్టి టైము కావాలంటారా?

శ్రీ యం. బాగారెడ్డి :—అధ్యక్షా, అభ్యంతరం లేదండి. లా మినిస్టరు గారు చెప్పినదానికి కూడా మేము......

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, లా మినిష్టరుగారు చెప్పిన దాని ప్రకారం మళ్లీ తిరిగి నెక్స్ట్ నాన్-అఫిషియల్ డే రోజున తీసుకొనడానికి

మాకు అభ్యంతరం లేదు. ఇది ఇంట్రడ్యూస్ చేసేదానికి పర్మిషన్ ఇచ్చినట్లయితే దీనిని తిరిగి ఈ స్టేజిలో వదలివేస్తే నాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

చైర్మన్ :—దీనిని పోస్టుపోన్ చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, అనధికార తీర్మానంలో తెలుగు వర్షన్ కన్నా ఇంగ్లీషు వర్షనే కరెక్టుగా ఉంది కాబట్టి దయచేసి......

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా వారు మువ్ చేయకముందు ఒక విషయం చెప్పాలి. వారు ఇచ్చిన నాన్-అఫీషియల్ రెజల్యూషన్‌లో నాకు సంబంధించి ఒకటి ఉంది; ఎగ్రికల్చర్ లేబర్ వేజస్ గురించి.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, వారికి సంబంధించింది ఏమిటి? కానివారు ఏమి చేయాలి అనేది తరువాత చూడవచ్చు కాని ఆదిలోనే హంసపాదు వేయకండి. మేము చెప్పిన తర్వాత మంత్రిగారు జవాబు చెప్పాలని అధ్యక్షులవారు చెబితే బాగుంటుంది.

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ఇందులో ల్యాండ్ సీలింగ్ విషయంలో నాకు ఏమి సంబంధం వుంటుంది గౌరవసభ్యులను నేను ఏ విధంగా సంతృప్తి పరచగలను? నాదగ్గర ఇన్ఫర్మేషన్ లేని సబ్జక్ట్స్ ఇక్కడ ఉన్నాయి. అందుచేత మీకు మనవిచేసేది నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఇక్కడిది, అక్కడిది తీసుకువచ్చి కొట్టేయమంటే కొట్టేస్తారు.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, మంత్రి అంటే కేబినెట్‌లో భాగస్వామి. మంత్రిమండలికి అంతా సమిష్టి బాధ్యతవుంటుంది. కేవలం తన పోర్టిఫోలియో విషయమే కాకుండా ఇతర పోర్టిఫోలియోల విషయంలో కూడా ఒకరి సహకారం మరొకరికి ఉండాలి.

చైర్మన్ :—(ఓంకార్ గారిని ఉద్దేశించి) రెజల్యూషన్ మువ్ చేయండి

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—అధ్యక్షా, నాన్-అఫిషియల్ రెజల్యూషన్‌లో ఉండే అంశాలు ఒకరి కంటే ఎక్కువమంది మంత్రులకు సంబంధించినవి. They concern more than one Minister. All the concerned Ministers are required to be present unless they have transferred their jobs to another Minister.

చైర్మన్ :—ఇంకా మువ్ చేయలేదండి.

## (b) NON OFFICIAL RESOLUTION

re : Steps to be taken by the State Government to improve the living conditions of the Agricultural Labourers.

Sri M. Omkar —I move :

" This House recommends to the Government to take the follwing steps to improve the living conditions of the Agricultural labourers who form 50% of the village population, most of whom consists of Harijans and Girijans who are living in miserably poor conditions.

(1) Land must be distributed to the poor by bringing about necessary amendments to the existing land ceiling Act which is proved to be useless in practice ;

(2) Wages of Agricultural labourers should be revised and implemented by taking the present prices into consideration.

(3) Housing facilties must be provided quickly to the Agricultural labourers by giving them house sites ;

(4) Employment facilities must be provided to the Agricultural labourers by advancing them loans without interest ;

(5) Agricultural labourers must be provided with work or else they must be given one kilo of rice and an amount of Re. 1/– per family as famine allowance when there is no work."

Chairman :—Motion moved.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నేను మూవ్ చేసాను. నా ఆరోగ్యం బాగు లేదు కాబట్టి కొరటాల సత్యనారాయణగారు దీనిమీద వివరిస్తారు. దయచేసి మీరు అనుమతించాలని ప్రార్థిస్తూ నేను కూర్చుంటున్నాను.

చైర్మన్ :—సరే.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, ఓంకార్ గారు ఇప్పుడు మన ముందు ఒక ప్రధానమైన తీర్మానాన్ని ప్రతిపాదించారు. మన దేశం వ్యావసాయిక దేశం. ఇప్పటికీ నూటికి ఎనభై మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. గ్రామ సీమలలో ఇప్పటికీ నూటికి ఎనభై మంది జనాభా ఉన్నారు. ఆ గ్రామ సీమలో సగం మంది వ్యవసాయ కూలీలు. ఏ రకమైన భూమి, పుట్రా లేకుండా రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతుకుతున్న వ్యవసాయ కార్మికులు ముఖ్యంగా సగం మంది ఉన్నారు. ఈ వ్యవసాయ కార్మికులలో ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు వెనుకబడిన పేదలు ఉన్నారన్న విషయం మీకు తెలుసు. ఈ వ్యవసాయ కార్మికుల ఈనాటి స్థితిని గురించి నేను ప్రత్యేకంగా సోదాహరణంగా చెప్పవలసిన అవసరం లేదు. మూడు రోజుల నాడు మన ప్రభుత్వం ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషను సెమినార్ జరిపింది. లేబర్ మినిష్టరుగారు..........

చైర్మన్ :— లేదని మనం ఎట్లా చెబుతాం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— చెప్పాలి అధ్యక్షా. లేబర్ మినిస్టరుగారు చాలా ఫ్రాంక్‌గా చెప్పారు తనకు సంబంధంలేదని.

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, రెజల్యూషన్ మూవ్ చేయకముందే మెంబర్స్‌తో మనవి చేసాను. ఫరవాలేదు, మీరు చెప్పాలని ఆయన అన్నారు. అయితే నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— అధ్యక్షా, నా పాయింట్ ఏమిటంటే ఇది ఆఫీస్ మిస్టేకా, లేక లెజిస్లేచర్ మంత్రిగారు అరేంజ్ చేయలేదా? నాన్ అఫిషియల్ రెజల్యూషన్ అంటే ప్రభుత్వం ఎప్పుడూ శ్రద్ధ వహించడం లేదు. ఇవి నాన్-అఫిషియల్ రెజల్యూషన్స్ కాబట్టి ఇది ఎవరికి సంబంధించి ఉంటే వారు చెప్పాలి, వారు సిద్ధంగా ఉండాలి అనేది చెప్పాలి కదండి.

11-10 a.m.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఒక సబ్‌మిషన్. ఇది ఖచ్చితంగా లేబర్ మినిష్టర్ గారికి సంబంధించినది వ్యవసాయ కార్మికుల స్థితిగతులను బాగు పరచే విషయం అడుగుతున్నాను. వారి స్థితిగతులను బాగు పరచే దానికి ఏమేమి చేయాలో వారే ఆలోచించుకోవాలి. అగ్రికల్చర్ మినిష్టరుగాని. లేబర్ మినిష్టరు గాని లాండ్ రెవెన్యూ మినిష్టర్ గాని, చీఫ్ మినిష్టరు గాని ఫైనాన్స్ మినిష్టరుగాని ఆ తంటాలన్నీ వారే పడాలి. వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు మెరుగు పరచాలి అని ఈ రిజల్యూషన్. ఆ తంటాలు ఏవో వారే పడాలి. ఏవో టెక్నికల్ కారణాలు తీసుకువచ్చి దీనిని ఆపవద్దని మనవి.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయని, ఇది అసంతృప్తికి ఆందోళనకు కల్లోలాలకు కారణం అవుతున్న విషయం మన అందరము అంగీకరిస్తున్న విషయమే. మూడురోజుల నాడు జరిగిన నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్‌లో కూడ గ్రామీణ వ్యవసాయ కూలీల పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని దిగజారి పోయి నాయని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గమనించాల్సి వున్నదని కేంద్ర లేబర్ మినిష్టరు జె. బి. పట్నాయక్ గారు చెప్పినట్లు పత్రికలలో వచ్చినది. వ్యవసాయ కార్మికుల యొక్క సంఖ్య క్రమక్రమంగా పెరుగుతున్నదనేది మనకు కనిపిస్తున్నది 1964-65 లో 6.1 మిలియన్ ఉన్న వ్యవసాయ కార్మికులు 71-72 నాటికి 21.14 మిలియన్‌లు, 79 నాటికి 25 మిలియన్స్ లేటెస్ట్ ప్లానింగ్ కమిషన్ యొక్క ఎవాల్యుయేషన్ బట్టి 29 మిలియన్ అయినట్లు స్పష్టం అవుతున్నది, ఈ విధంగా వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరుగుతున్నదనేది చూస్తున్నాము, మన రాష్ట్రంలో చూసి నప్పటికి ఈ కాలంలో వ్యవసాయకార్మికుల సంఖ్య గతంలో 19 శాతం వున్నది. 21 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న రైతులుగా వున్నవారు

యితర వృత్తుల మీద ఉన్నవారు భూములు పోగొట్టుకొని వృత్తులు పోగొట్టుకొని వ్యవసాయ కార్మికుల జనాభాలో కలుస్తున్నారు. ఆ విధంగా వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరుగుతున్నది. వారు ఎంత దయనీయ స్థితిలో ఉన్నారో వారి స్థితిగతులు చూస్తే తెలుస్తుంది. దేశంలో మొత్తంలో దారిద్ర్య రేఖకు క్రింద నున్నటువంటి వారిలో నూటికి 48 మంది కార్మికులలో గ్రామాలలో ఉన్నట్లు ప్రకటించినది. వారు బిలో ది పావర్టి లైన్ ఉన్నారనే విషయంలో సందేహం లేదు. వారి జీవిత పరిస్థితులు చూస్తే వారి వేతనాలు పడిపోతున్నాయనేది స్పష్టంగా కనబడుతున్నది. ధరలు ప్రాతిపదికగా తీసుకుంటే 64-65 లో రు. 2-82 పైసలు ఉన్నటువంటి సగటు వేతనం 1974-75 వచ్చేటప్పటికి రు. 1-85 పైసలు వున్నదని ప్రభుత్వం యొక్క నివేదికలు, ప్రభుత్వం యొక్క లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. విద్య విషయం చూస్తే 32, 33 సంవత్సరాలు అయింది స్వాతంత్ర్యం వచ్చి. విద్య గురించి ఎంతో ఖర్చు పెడుతున్నాము అని చెపుతున్నారు. ప్రాధమిక విద్య చదువుకోడానికి అర్హులైన వ్యవసాయ కార్మికుల బిడ్డలలో-నూటికి 20 మంది మాత్రమే. ఈనాడు ప్రాధమిక విద్యాలయాలకు పెడుతున్నారు సెంకడరీ విద్యకు అర్హులైనవారు 100 కి 12 మంది మాత్రమే హాజరు అవుతున్నారు. కాలేజి ఎడ్యుకేషన్‌కు అర్హులైన వ్యవసాయ కార్మికుల బిడ్డలలో నూటికి నలుగురు మాత్రమే హాజరు అవుతున్నారు. ప్రగతిని సాధించుకున్న దేశంలో లిటరేట్ పీపుల్ నూటికి 30 మంది ఉన్నారని చెబుతున్నాను. వ్యవసాయ కార్మికులలో నూటికి అయిదారుగురికి మించి లేరు. అవిద్య తాండవిస్తున్నదని తెలుస్తున్నది. దుర్భరమైన పరిస్థితి. విద్యాలయాలకు పంపించడానికి, 33 సంవత్సరాలు అయినప్పటికి ఏ మాత్రం అవకాశం లేని పరిస్థితులు కనబడుతున్నాయి.

అనెంప్లాయిమెంట్ చూస్తే దేశంలో యితర నిరుద్యోగం గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నియమించిన భగవతి కమిటి 1973 లో దేశంలో 8 మిలియన్ గ్రామీణ ప్రాంతంలో, వ్యవసాయక కార్మికులు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. ఇది సవ్యంగా లేదని నిరుద్యోగం అంటే ఏమిటో నిర్వచనం ఏమిటి అని ఆర్థిక వేత్తలలో చర్చలు వచ్చినాయి. నేషనల్ శాంపిల్ సర్వే 27వ రౌండ్‌లో ఈ వివరాలు పరిశీలించి చెప్పారు. 16.5 మిలియన్ గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం వున్నదని వారు చెప్పడం జరిగింది. వారు ఈ అనెంప్లాయిమెంట్, అండర్ ఎంప్లాయిమెంట్ ఈ విషయాలన్నీ దీర్ఘంగా పరిశీలన జరిపిన తరువాత లేటెస్ట్ రిపోర్టుతో 5000 మిలియన్ డేస్ ఈనాడు గ్రామీణ ప్రాంతంలో పనులు లేకుండా వున్నాయి. పని చేయగలిగినవారు నూటికి 75 రోజులు నిరుద్యోగులుగా వున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తము భారతదేశంలో. పని చేయగలిగిన రోజులలో నూటికి 75 రోజులు పనులులేవు. 25 రోజులే పని చేయడానికి పనులు

దొరుకుతున్నాయి. అనెంప్లాయిమెంటు తారస్థాయికి చేరుకుంది. మాత్యు కమిటి కేంద్ర ప్రభుత్వంవేస్తే, నిరుద్యోగుల సంఖ్యను సేకరించమంటే సమాచారం లేకపోయింది. బ్లాకు లెవెల్‌లో గాని డిస్ట్రిక్టు లెవెల్‌లో గాని చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య దొరికింది గాని గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగాన్ని పరిశీలించాలంటే దొరక లేదు. నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం 75 రోజుల నిరుద్యోగం వున్నది. 100 కి 25 రోజులు పని దొరుకుతున్నది. 75 రోజులు పని దొరకడంలేదని మనవి చేశారు. వాళ్ళ పనిపాటలు, వేతనాలు క్రమంగా క్షీణిస్తున్న స్థితి కనిపిస్తున్నది. సంఖ్య పెరుగుతున్న స్థితి కనిపిస్తున్నరి.

11-20 a. m. ఇళ్ళ స్థలాల విషయంలో—గవర్నరుగారి ఉపన్యాసంలో చెప్పారు అంధ్ర దేశంలో 32, 33 సంవత్సరాల తరువాత ఈనాడు 10 లక్షల మందికి యిళ్ళ స్థలాలు ఇచ్చామని చెప్పారు. హరిజనులు, గిరిజనులు మొదలైన వారికి. ఇచ్చిన ఇళ్ళ స్థలాలు 10 లక్షలు. ఇళ్లు వేసుకున్నవారు రెండున్నర లక్షలు. రెండు వందల రూపాయలు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద, రెండు వందల రూపాయలు కాష్ క్రింద యిస్తున్నారు. వాటితో వాళ్లు ఇళ్ళు నిర్మించగలరా? వారు వేసుకున్నవి గుడిసెలు. అవి కాస్త గాలి వచ్చినా, పెద్ద వర్షం వచ్చినప్పటికి పనికి రావు. తలుపు లేదు. కిటికీలు వుండవు. నాలుగు గుంజలు పాతి, వాసాలు పెట్టి తాటాకులు వేసి, యిది మీ గుడిసె, మీ ఇల్లు అంటుంది. ఇవి రెండు లక్షలు యిళ్ళు నిర్మించామని సంతోషపడవచ్చు ప్రభుత్వం. వాసయోగ్యమైనవి కావు. రెండు లక్షల మందికి అయితే మిగతా 10 లక్షల మందికి ఎప్పటికి కడతాము. ఇళ్ళ సమస్య అనేది ఆరని సమస్యగా వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో వున్నదని ఈ సందర్భములో మనవి చేయవలసి వున్నది. సమాజంలో అట్టడుగున వుండి పేదరికాన్ని అనుభవిస్తున్న పేదలు, హరిజనులు, గిరిజనులు ఆర్థిక దోపిడికి, సాంఘిక దోపిడికి గురి అవుతున్నారు. పత్రికలలో చూస్తున్నాము. అనేక అత్యాచారాలకు హరిజన యువతులు గురి అవుతున్నారు. హరిజనులమీద దాడి జరుగుతున్నది. హరిజన కాలనీలు తగల పెడుతున్న సంఘటనలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో 8 మంది రౌడీలు వెళ్ళి హరిజన యిళ్ళపై దాడి చేస్తున్న సంగతి చూస్తున్నాము. నిత్యం ఈ రకమయిన అత్యాచారాలు కనబడుతున్నాయి. ఏమిటి కారణం? ఇంత దుర్భరమయిన పరిస్థితికి కారణం ఏమిటి? అనేది ప్రధానమయిన విషయం. మనం శాసనసభ్యులము. శాసనసభ తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నది. వీటికి సీరియస్ మెజర్సు ఆలోచించవలసి ఉన్నది.

లేబర్ మినిస్టర్ పట్నాయక్‌గారు, ప్రభుత్వ కమిటీలు దీనికి సంబంధించి చెప్పిన విషయాలు గమనించమని చెబుతున్నాము. గ్రామసీమలు యీనాడు ఆందోళనకు అశాంతికి గురిఅవుతున్నాయి. ఈ గ్రామసీమలలో చెలరేగుతున్న కల్లోలానికి, అశాంతికి, అసంతృప్తికి కారణం సి.పి.ఐ. కాదు, సి.పి.ఎం. కాదు. గ్రామసీమలలో వున్న వ్యవసాయ కార్మికుల, పేదల జీవన పరిస్థితులు రోజురోజుకూ చాలాఘోరంగా, దౌర్భాగ్యంగా తయారవుతున్నందుకు అదే దీనికి కారణం. కాంగ్రెసు స్వాతంత్ర్యం రాకముందు చెప్పినది అన్ని రాజకీయ పార్టీలూ అంగీకరించినవి— వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే గ్రామసీమలలో భూస్వాముల దోపిడీ అంతం కావాలి. పేదలకు భూములు పంచాలి ఈ సమస్యలో భూసంస్కరణలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. భూస్వామ్య విధానాన్ని రద్దుచేయకుండా, పేదలకు భూములు యివ్వకుండా గ్రామీణప్రాంతంలో వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచలేము అని చెప్పాము. మొదట్లో అందరం అంగీకరించాము. కాని ఇప్పుడు జరుగుతున్నదేమిటి? మేము హరిజనుల కొరకు, గిరిజనులకొరకు వున్నామని నిత్యం చెబుతున్నది యీ ప్రభుత్వం. ఈ 32 సంవత్సరాల చరిత్రలో భూసమస్యకు సంబంధించి ఏమిచేశారన్నది ప్రధానం. ఇప్పటికి యీ సమస్య అరని సమస్యగానే ఉన్నది. గ్రామసీమలలో అశాంతి పెరుగుతున్నది. 61 లో చట్టం తెచ్చాము, అది ఉపయోగపడలేదు. అది తీసివేశారు. మళ్ళీ చట్టము తెస్తామన్నారు 72 లో చట్టం తెచ్చారు. ఇందులో కూడ అనేక లొసుగులు, మినహాయింపులు వున్నాయి. భూస్వాములకు అనేక రాయితీలు ఇస్తున్నారు అని ప్రతిపక్షాలు హెచ్చరించడం జరిగింది. సి.పి.ఐ.గాని, సి.పి.ఎం.గాని ఆనాడు చెప్పడం జరిగింది. కొబ్బరి తోటలు, పండ్లతోటలు— సారవంతమైన మెట్టభూములు— ఎకరం 30 వేలు చేసే నాటికి సంబంధించి— మినహాయింపులు ఇవ్వడం న్యాయంకాదు, ఇందులో అనేక లొసుగులు, రాయితీలు వున్నాయి, ఈ విధంగా ఇవ్వడం న్యాయం కాదని చెప్పాము. ఇంక దాని అమలు ఏవిధంగా వున్నదో ఒకసారి గమనించండి. ఇది పి. వి. నరసింహారావుగారు వున్నప్పుడు తెచ్చారు. వెంగళరావుగారి మంత్రివర్గం వచ్చిన తరువాత వారు చెప్పిందేమిటి— యీ చట్టం ద్వారా 20 లక్షల ఎకరాలు పేదలకు పంచుతామన్నారు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 78 ఆగస్టులో 18 లక్షల మిగులు భూమి తేలుతున్నదని, యిది గ్రామీణప్రాంతాలలోని పేదలకు, వ్యవసాయ కార్మికులకు, హరిజనులకు, గిరిజనులకు పంచుతామన్నారు. ఈ రోజున వున్న పరిస్థితి ఏమిటి? ఈ చట్టం చట్టంగానే ఉన్నది. భూములు భూస్వాముల పరమయ్యే ఉన్నవి. పేదవాడికి భూమి దక్కకుండా వుంది. ఈనాడు పది లక్షల ఎకరాలు మాత్రమే సర్‌ప్లస్ భూమి వున్నట్లుగా జనవరిలో ప్రకటించిన తాజా లెక్క. ఇందులో అయిదు లక్షల ఎకరాలు కోర్టుల లావాదేవీల్లో వున్నాయి, ఇందులో ఐదు లక్షలు మాత్రమే ప్రభుత్వ స్వాధీనానికి వీలుగా వున్నాయన్నారు. ఈ అయిదు లక్షల ఎకరాలలో కూడా 3 లక్షల

75 వేల ఎకరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో కూడ 95 వేల ఎకరాలు భూస్వాములకు తిరిగి దత్తం చేయవలసివుందని 4-ఎ సవరణ తెచ్చారు. కోర్టులు ఉత్తర్వులిచ్చాయని, కాబట్టి తిరిగి భూస్వాములకు దత్తం చేయవలసి వుందని ఆ విధంగా ఇప్పటికి 2 లక్షల 57 వేల ఎకరాలు పంపకం చేశారు. ఇందులో 18 వేల ఎకరాలు మాత్రం మాగాణి. మిగతాదంతా మెట్ట, ఇందులో రాయీ రప్పా విపరీతంగా ఉంది, దీనికొరకు దాదాపు రెండు కోట్లు నష్ట
11-30 a.m. పరిహారం చెల్లించాలట భూస్వాములకు. ఇదీ పరిస్థితి. భూమి ఏమైపోయింది, కేంద్రప్రభుత్వం ఆనాడు చెప్పింది రెండు కోట్ల ఎకరాలని, తరువాత 80 లక్షలని తరువాత 50 లక్షలని, తరువాత 20 లక్షలని, ఆ తరువాత 16 అని, 10 అని, అయిదని చివరకు మూడులక్షల ఎకరాలకు అది దిగిపోయింది. ఏమైపోయింది భూమి అంతా ? ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకుని, భూస్వాములు యీ చట్టాన్ని అమలులోకి రాకుండా- యిందులోని లొసుగులు వుపయోగించుకుని కోర్టులకు వెళ్లి యీ చట్టాన్ని చిత్తుకాగితం చేసేశారు. ఉదాహరణకు చల్లపల్లి జమీందారు 2 వేల 700 ఎకరాలు గలిగిన భూస్వామి అని అందరికి తెలుసు, 61 లో బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో చక్కెర ఫ్యాక్టరీ క్రింద మినహాయించుకున్నాడు. ఈనాడు యీ చట్టం తెచ్చిన తరువాత ఇది కూడా అమలు కానివ్వకుండా మద్రాసు హైకోర్టు నుంచి స్టే తెచ్చాడు. దీనిపై ఇప్పటికీ మన ప్రభుత్వానికి ఏమిచెయ్యాలో తోచడం లేదు. పక్కలగిడ్డ గ్రామంలో 9 ఎకరాలు, వారు డిక్లరేషన్‌లో చూపించని భూమిలో వ్యవసాయ కార్మికులు ఇళ్ళు వేసుకుంటే ఈనాడు ఆ జమీందారుగారి బిడ్డ, మాజీ పార్లమెంటు సభ్యుడు అంకినీడు ప్రసాద్ పోలీసును వెంటబెట్టుకొని వెళ్లి ఆ ఇళ్లను పీకి వేసి ఆ పేద వ్యవసాయ కార్మికులపై కేసులు పెట్టారు. డిక్లరేషనులో చూపించని భూములలో వాళ్ళు వేసుకున్నా యీ విధంగా పోలీసుల సాయంతో కేసులు పెట్టడం, బాధలు పెట్టడం చేస్తున్నారు. పోలీసులు యీ విధంగా 130 మందిపై కేసులు పెట్టారు. ఇటువంటి పెద్ద పెద్ద భూస్వాముల వివరాలు ఇంతకుముందు ఇవ్వడం జరిగింది కందుకూరులోని ఉలవపాడు, బి. వి. కృష్ణారెడ్డి- వారికి సంబంధించిన వివరాలు కూడా ఇచ్చాము. ఎట్లా దొంగ లెక్కలు చూపించారో, బినామీ ఎట్లా చేస్తున్నారో గత సంవత్సరం ఫిబ్రవరి 3 వ తేదీన ముఖ్యమంత్రిగారికి వివరంగా పేర్లతో సహా ఎవరెవరికి ఎంతెంత భూమి వున్నదీ వివరంగా ఇచ్చాము, దీనిని బైటకు తీయడానికి ఆ నాడు భూ ఉద్యమం సాగించాము. ఈ నాటికి చర్య తీసుకోలేదు. చర్య తీసుకోకపోగా భూస్వాములకు అనుకూలంగా జరుగుతున్న సంఘటనలను గురించి తమ దృష్టికి తీసుకురావలసి ఉంది. మిర్యాలగూడా తాలూకాలోని వెంగన్నగూడెం దేశముఖ్ కు అదే గ్రామంలో 900 ఎకరాలున్నది. అదికాక సూర్యాపల్లి గ్రామంలో 50 ఎకరాలు, కసాయగూడెంలో 150 ఎకరాలు, రాజారంలో 200 ఎకరాలు, సంచాపురంలో 50 ఎకరాలు, మొత్తం 1350 ఎకరాల భూమి ఉంది. ఆ కుటుంబంలో మేజర్లు ఐనవారు 6 మంది మాత్రమే ఉన్నారు. ఆరుగురికి తీసుకోడానికి వీలున్నది తీసుకోగా మిగిలి

భూమిని వారి పేర వీరి పేర వ్రాసి డిక్లరేషనులో చూపించకపోవడమే కాకుండా బంచెరాయిని చెరువుశిఖమును ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. నె 38—ఇ క్రింద 300 ఎకరాలకు సర్టిఫికేటు పొందిన 50 మంది రైతులను భూముల నుంచి తొలగించి పడావ్‌గా ఉంచి ఇతరుల పేరిట రికార్డు సృష్టించి అనుభవించడానికి ప్రయత్నం చేస్తున్నాడని మనవి చేస్తున్నాను. పేర్లు వరుసగా చెప్పవలసిన అవసరం లేదు. ఒకటి రెండు ఉదాహరణలు చెబితే సరిపోతుంది అనుకుంటాను. ఇల్లందు తాలూకా ఉసిరికాయపల్లిలో పరసా కృష్ణారావుగారని ఉన్నారు. వారికి 2000 ఎకరాల భూమి ఉంది వారు బినామీగా ఎట్లా వ్రాసారో చెబుతాను. వి. ఎల్. కుమార్ అనే వారి పేర సర్వే నెం. 841, 842, 595, 596, 597, 598, 599లలో 34 ఎకరాలు వ్రాసారు, అసలు ఆ కుమార్ అనే వారు ఈ దేశంలో ఎక్కడా లేరు ఎక్కడా లేరు. కల్పితమైన పేరున వ్రాసి తానే అనుభవిస్తున్నాడు ఇది మేము స్పష్టంగా రివెన్యూ మంత్రిగారికి ప్రభుత్వానికి తెలియజేసాము. ఎస్ జగన్నాధరావు అనే వారిపేర సర్వే నెం. 600, 601, 602, 603, 604, 330లలో 25 ఎకరాలు వ్రాసారు. అది కూడా తానే సేద్యం చేస్తున్నాడు. ఆ వ్యక్తి ఆ గ్రామంలో కాని ఆ ప్రాంతంలో కాని ఎక్కడా లేరు. కల్పితమైన వ్యక్తి పేర వ్రాసి డిక్లరేషనులో ఇవ్వకుండా వ్యవహారం చేస్తున్న పరిస్థితులున్నాయి. ఏజెన్సీ ఏరియా అయిన ఇల్లందు తాలూకాలో ట్రైబల్ రెగ్యులేషన్స్, 1970 అమలు జరుగుతున్న పరిస్థితి ఉంది, 1973లో సుందర్ అనే ఆయన 4 ఎకరాల 20 కుంటలు అమ్మినట్లు రసీదు ఇచ్చారు. ఎవరి పేరనో ఉన్న భూమిని తాను అనుభవిస్తున్నట్లు డిక్లరేషనులో చూపించ లేదు. తన భూమి అని చూపలేదు. ఐనప్పటికి అమ్మకాలు సాగిస్తున్నాడు. ఇటువంటివి సాగుతున్నాయని మనవి చేస్తున్నాను. సర్వే నెం. 545లో గిరిజనులు 60 ఎకరాల పైచిలుకు తరతరాలుగా సాగుచేస్తున్నారు. కాసరపహాణీలో పేరు ఉంది. రికార్డు లున్నాయి. ఐనప్పటికి భూమి నుంచి తొలగించి పోలీసుల సహకారంతో వారిపై సె. 107, 145, 147, 447, 427ల క్రింద ఐదు కేసులను ఆ గ్రామంలోని 55 మందిపై పెట్టారు. అట్లాగే మల్లయ్య, లింగయ్య అనేవారు సంవత్సరాల తరబడి సాగు చేసుకునే 15 ఎకరాల భూమిని ఈనాడు మరొకరి పేరుతో ట్రైబల్ రెగ్యులేషన్స్ కాలరాసి ధిక్కరించి ఎవరికో అమ్మినట్లు కొన్నట్లు చేసి వేరేవారిని ప్రవేశపెట్టిన ఘటనలున్నాయి. రక్షిత కౌలుదారులను భూముల నుంచి దౌర్జన్యంగా వెళ్ళగొడుతున్నారు. పోలీసుల సహకారంతో కేసులు పెట్టి పేదవారిని బాధ పెడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఇదివరలోనే మెమొరాండం ఇవ్వడం జరిగింది. గౌరవ శాసన సభ్యుడు ఓంకార్ గారు మర్రిపెడ సురేంద్రరెడ్డిగారి కుటుంబానికి కుటుంబ సభ్యులకు 1000 ఎకరాలు ఉన్న విషయం స్వయంగా చెప్పారు. బినామీగా ఎవరెవరి పేర వ్రాసినది వివరాలు కూడా ఇచ్చారు. ఐనప్పటికి ఇప్పటికి ఏ విచారణ లేదు. ఈ విషయాలు చెప్పినందుకు మర్రిపెడ గ్రామంలో జరిగిన దౌర్జన్యం గురించి అనేక సందర్భాలలో రావడం జరిగింది.

పేదల మీద కేసులు, అరెస్టులు, అనేక వ్యవహారాలు జరుగుతున్నాయి. మిర్యాలగూడాలో చెప్పిన సంఘటనల గురించిన వివరాలన్నీ పోలీసు స్పెషల్ బ్రాంచివారికి కలెక్టరుకు రిపోర్టు ఇచ్చినందుకు నారాయణ అనే రైతును దారిలో వెడుతుంటే కొట్టి కాళ్లు చేతులు విరగగొట్టారు. ఈ రోజు వరకు హాస్పటలులో కోలుకోకుండా ఉన్నాడు. మరొక రైతును కూడా కొట్టారు. ప్రతి గ్రామంలోను భూస్వాములు భూములను దోచుకుని దాచుకున్నారు అన్నందుకు ఈ రకంగా దౌర్జన్యాలు చేస్తున్నారు. భూ ఉద్యమంలో భూమిని ఆక్రమించుకోడం ప్రధానమైన లక్ష్యం కాదు. ప్రధానంగా లొకేట్ చేసి ప్రభుత్వ దృష్టికి తేవడమే ప్రధాన లక్ష్యం. 100 కేంద్రాలలో లక్ష మంది పైగా ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. భూస్వాముల పక్షాన 5000 మంది మీద 220 గ్రామాలలో ప్రభుత్వం కేసులు పెట్టింది. మామిడిపాడు ఎస్టేట్ గ్రామం. అదికమ్యూనల్ లాండ్. పచ్చిక బీడు. అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు, హైకోర్టులోను కూడా పచ్చిక బీడు, ప్రభుత్వానిది అన్నారు. ఈ విధంగా తేల్చిన భూమిని రివెన్యూ బోర్డు గ్రామంలోని భూస్వాములకు పెత్తనదారులకు కట్టబెట్టిందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఇంతకంటె వివరాలలోనికి పోవలసిన అవసరం లేదు. ఏ చట్టం తెచ్చినప్పటికి లొసుగులు లేకుండా ఉండి అమలు చేసేట్లు ఉండాలి. తెచ్చిన చట్టాలను కూడా అమలు చేయడంలో చాలా అన్యాయంగా అమలు చేస్తున్నారు. పోలీసులు భూస్వాముల పక్షాన నిలిచి దొంగ లెక్కలను బైటకు తీయడానికి ప్రయత్నం చేసిన చోట కేసులు పెడుతున్నారు. కౌలుదారి చట్టం వల్ల ప్రయోజనం ఈనాడు ఆంధ్ర
11-40 a.m. ప్రాంతంలో కౌలుదారులకు లేదు. రివిషన్ పిటిషన్ పెట్టుకుంటె పది సంవత్సరాలైనప్పటికి పరిష్కారం కావడం లేదు. తెలంగాణాలో 1952 లో చట్టం తెచ్చారు. 1954 లో ఖమ్మం జిల్లాలో ములుగులో అమలుచేయడం ప్రారంభించారు. తెలంగాణా అంతటికి 1973 నుంచి అమలు చేస్తాం అన్నారు. ఇప్పటివరకు ఆ నిబంధనలు, రూల్సు అమలుచేయడానికి ప్రకటించలేదు. తెలంగాణా ప్రాంతం అంతటా గ్రామ సీమలలో భూస్వాములు రక్షిత కౌలుదారులను వెళ్ళగొట్టి పోలీసుల సహకారంతో కేసులు పెడుతున్నారు. చట్టాన్ని అమలు చేయడంలో కాలయాపన వల్లనే ఈ పరిస్థితులు గ్రామ సీమలలో వచ్చాయని మీకు మనవిచేస్తున్నాను. ఈ కాలంలో 12 మంది భూస్వాముల చేత హత్యలు చేయబడ్డాయి. 220 గ్రామాలలో 5000 మందిపై కేసులు పెట్టారు. ఈ వ్యవహారాలలో అన్ని విషయాలను బైట పెడుతున్నందుకు ఈ రకమైన పరిస్థితి వచ్చిందని మనవిచేస్తున్నాను వ్యవసాయ కార్మికుల వేతనాలు గురించి కొద్ది మాటలు చెప్పవలసి ఉంది. ఐదు సంవత్సరాల క్రితం చేసిన వాటికి సవరణగా 1979 ఆగస్టులో నోటిఫికేషను ఇష్యూ చేసారు. ఇవి ఎంత దారుణంగా ఉన్నాయో మనవిచేస్తాను. ఈనాటి ధరవరలకు కాని ఈ నాడున్న పరిస్థితులలో వ్యవసాయ కార్మికులు జీవనం గడుపుకోడానికి కాని ఆ రేట్లు ఎంతవరకు అనుగుణంగా ఉన్నాయో చూడండి. పాలేరుకు రు. 1400 లుండే దానిని ఇప్పుడు రు. 1470లు

ఉన్నారు. మాగాణి ప్రాంతంలో దుక్కికి ఇదివరలో రు. 5 లుంటే ఇప్పుడు రు. 5-25 లు అన్నారు. నాట్లు, కోతలకు ఇదివరకు రు. 4-50 లుంటే ఇప్పుడు రు. 4-75 లు అన్నారు కలుపులకు రు. 4-20 లుంటే దానిని రు. 4.20 లుగానే ఉంచారు ఇవి ప్రివెలెంటు రేట కంటె కూడా అధ్వాన్నంగా ఉన్నాయని చెప్పవలసి ఉంది పొరుగు రాష్ట్రాలలో రేట్లు ఏ విధంగా ఉన్నాయో చెబుతాను. బెంగాలులో రు. 8 ల నుంచి 11 ల వరకు రోజు కూలీ ఉంది. కేరళలో రు. 6-60 ల నుంచి రు. 8 ల వరకు ఉంది. పంజాబులో రు. 6 70 నుంచి రు 7-70 వరకు ఉంది. హర్యానాలో రు. 7 లున్నది. ప్రక్కన ఉన్న తమిళనాడులో పార పనికి రు. 7 లు, మార్పుడికి రు. 12 లు ఉంది. ఈ విధంగా ఇతర రాష్ట్రాలలో ఉంటే మన రేటు ఎట్లా ఉన్నాయో చూడండి ఈ రేట్లు అమలు చేయడానికి యంత్రాంగం లేదు. సామాన్యమైన వ్యవసాయ కూలీల నిత్య జీవిత అవసర వస్తువులైన నూనెలు, కిరసనాయిలు వంటివి దొరకని పరిస్థితులలో ఈ విధంగా నిర్ణయించిన రేట్లను కూడా అమలు చేసే పరిస్థితి లేదు మనం కొన్ని సంవత్సరాలుగా అనుభవాలు తీసుకోవాలి. కేరళ రాష్ట్రంలో వ్యవసాయ కనీస వేతనాలు పొందడమే కాకుండా ప్రావిడెంటు ఫండు, సెలవు సౌకర్యాలు కార్మికులు కూడా పొందుతున్నారు. బెంగాలులో కనీస వేతనం రూ. 8 లుండాలని రాష్ట్రమంతటా అమలు చేసారు. కౌలుదారీ చట్టం తెచ్చి బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ భూస్వామి మీద పెట్టారు. కౌలుదారుపై కాదు. ఎవరైనా నేను కౌలు చేస్తున్నాను అంటే మూడు వంతులు అతడు అనుభవించవచ్చును. ఒక వంతు భూస్వామికి యిస్తే భూస్వామి దానిని తీసుకుని రశీదు యివ్వాలి లేకపోతే పీనల్ ప్రొవిజన్సు క్రింద అతనిని శిక్షించవచ్చు. ఆ విధంగా బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ కౌలుదారుపై కాకుండా భూస్వామిపై పెట్టడంవల్ల వ్యవసాయ కార్మికులు భూములను అనుభవించడానికి అవకాశం వచ్చింది. పనికి-ఆహారం కార్యక్రమం చేస్తున్నాం కదా. దీనిపై ప్లానింగు కమీషను వారు ప్రోగ్రాం ఇవాల్యుయేషన్ కమిటీని వేసారు. వారి రిపోర్టు వచ్చింది. అందులో మెదక్ జిల్లాలో అమలు చేసిన దానిపై చాలా కంప్లయింట్స్ వచ్చినట్లు చెప్పారు. అదే రిపోర్టులో బెంగాలులో అమలుచేసిన తీరుపై ఎప్రిషియేషన్, ప్రశంస వుంది.

పనికి ఆహార పథకం అనేది కేంద్ర ప్రభుత్వం యిచ్చింది. 25 లక్షలు యిచ్చింది. పెద్ద మొత్తాన్ని యిచ్చింది. దానిని చాల లోపభూయిష్టముగా అమలుచేసే స్థితి ఎందుకు వచ్చింది? బెంగాలులో పనికి ఆహార పథకం అమలు జరుపబడింది. అక్కడ పని అయినా చూపిస్తారు. లేకపోతే కరువు భత్యమైనా యిస్తామని ఈ పథకాన్ని అమలుజరుపుతున్నారు. భారతదేశములో గత 32 సంవత్సరాలలో అనేక పార్టీల ప్రభుత్వాలు వున్నాయి. బెంగాలులో వున్న మార్క్సిస్ట్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు పని లేనప్పుడు పని అయినా చూపిస్తామని, లేకపోతే కరువు భత్యముక్రింద కిలో బియ్యము ఒక రూపాయి

యిస్తామని ప్రకటించినది. పని లేని రోజున కరువు భత్యము యివ్వడం జరుగుతున్నది. వ్యవసాయ కార్మికులకు అప్పులు యిస్తున్నారు. ఇండియాలో వ్యవసాయ కార్మికుల ఋణభారము గురించి రిజర్వ్ బ్యాంక్ సర్వేలో చెప్పారు. వ్యవసాయ కార్మికులు 68 శాతము ఋణగ్రస్తులై వున్నారని సగటున ఒక్కొక్క వ్యవసాయ కార్మికునికి రూ. 65 లు అప్పు వుందని చెప్పారు. వ్యవసాయ కార్మికుల ఋణభారాన్ని తగ్గించడానికి యితర ప్రభుత్వాలు అనేక రిలీఫ్ మెజర్స్‌ను అమలుచేస్తున్నాయి. ఇక్కడ మారిటోరియం ప్రకటించారు. కోర్టులకు పోవడానికి వీలులేదు. వ్యవసాయ కార్మికునికి అప్పు పుట్టదు. మంత్రి అమరనాథరెడ్డిగారు ఈ నియోగపు నిధులు అని చెబుతారు. వాటిని ఎవరికి యిచ్చారు. సెంట్రల్ బ్యాంక్ కాని, ఎపెక్స్ బ్యాంక్ కాని, ప్రైమరీ సొసైటీ కాని వ్యవసాయ కార్మికులకు యిస్తున్నావా? దీని క్రింద 3 లక్షలు, 5 లక్షలు వుంది అంటే ఏమి ఉపయోగము? పరపతి సౌకర్యమును కలుగచేయాలి. పని లేనపుడు ఇతర వృత్తులు, ఫిషింగ్ అని, టానింగ్ అని చేసుకొని బ్రతకడానికి అవసరమైన పరపతి సౌకర్యాలను కలుగచేయాలి. కాని ఏ బ్యాంక్ యివ్వడానికి ముందుకు రావడం లేదు. వీరంతా ఎంత అట్టడుగున పడి వున్నారో తెలుసు. అందరూ అంగీకరిస్తున్న విషయమే. భూసంస్కరణలను అమలు జరుపుతామని చెప్పినది కూడ అమలు జరుపలేదు. ప్రభుత్వ యంత్రాంగము శ్రద్ధ తీసుకొనడం లేదు పై వర్గాలవారికి ప్రభుత్వ యంత్రాంగము అనుకూలంగా వుండుటవల్ల అమలు జరుపుట లేదు. భూ ఆక్రమణ ఉద్యమ సందర్భములో శ్రీ సుందరయ్యగారు ఒక వాయిదా తీర్మానమును యిక్కడ తీసుకువచ్చినపుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. అవసరమైన చర్యలు తీసుకొని ఆ చట్టమును అమలుజరుపుతామని అన్నారు. ఎంత కాలమైనది చెప్పి. సంవత్సరం అయినది. ఏదైనా అవసరమైన సవరణలు తెచ్చారా? ప్రభుత్వానికి అవసరమైన అధికారాలను తీసుకొనడానికివీలుగా నిన్న యాంటీ గూండాల బిల్లును తీసుకువచ్చి పాస్ చేసుకొన్నారు. భూసంస్కరణల చట్టములో లోపాలు వున్నాయి. వాటిని సవరించాలనిచెబితే ఇంతవరకు చర్య తీసుకొనలేదు. దొంగమార్పిడీలుచేస్తే జరిమానాలు వేయవచ్చు కానిభూమిని డిక్లేర్ చేసినతరువాత వాటిని రివైవ్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. చట్టమును నీరుకార్చే లోపాలు చాల వున్నాయి. పార్ట్ పెర్మానెన్స్‌ని కోర్టు అంగీకరించింది. వాటిన అమలుజరుపుతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం నిజాయితీతో అవసరమైన సవరణలను తీసుకురావాలని మనవి చేస్తున్నాను. వాటిని మేము బలపరుస్తాము. అవసరమైన సవరణలను తెచ్చి చట్టమును అమలుచేయాలి. వ్యవసాయ కార్మికుల వేతనాలు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు. ఈనాటి ధరల దృష్ట్యా న్యాయమైన వేతనాలను నిర్ణయించి అమలుచేయాలి. పని చూపించలేనపుడు బెంగాలు ప్రభుత్వం చేసినట్లు వ్యవసాయ కార్మికునికి కిలో బియ్యము, ఒక రూపాయి భత్యము యివ్వాలి. ఇతర ఉపాధులు కల్పించడానికి తగిన ఋణ సౌకర్యమును కల్గించాలి.

షార్ట్ టరమ్ లోన్స్ క్రింద యిస్తున్న మొత్తములో 20శాతము కనీసం వ్యవసాయ కార్మికులకు అప్పుగా యిచ్చి ఉపాధి సౌకర్యాలను కల్పించాలని, దానికి నిర్దిష్టమైన చట్టాలు తీసుకువచ్చి అమలుచేస్తేగాని వారి జీవన స్థితి బాగు పడదు. వారి పట్ల అన్ని వర్గాల వారు సానుభూతిని ప్రకటిస్తున్నారు. కాని ఆచరణలో కన్పించడం లేదు. కనుక అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుందని, ఈ తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు):— అధ్యక్షా, హరిజన, గిరిజన, తదితర బలహీనవర్గాల సంక్షేమానికి కావలసిన అన్ని సౌకర్యాలను కలుగచేయవలసిన అవసరం ఎంతైనా వుంది మంచి సౌకర్యాన్ని కలుగచేయాలి గ్రామాలలో హరిజనవాడలలో మరుగుదొడ్లు నిర్మించాలి, లేకపోతే రోడ్ ప్రక్కన వారి మానాభిమానాలను విడిచి వెళ్లవలసిన పరిస్థితి వుంటున్నది. ఎంతో అవస్థ పడుతున్నారు. అందువల్ల స్త్రీలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. పనికి ఆహారం పథకం క్రింద చేసినది సరిగా లేదని పోయినసారి చెప్పాను. గ్రామాలలో హరిజనులను అంటరానివారు అంటారు. వారికి మంచి నీటికి చెరువు లేదు, బావి లేదు. ఈ విషయంలో కూడ తగిన సౌకర్యాలు కలుగచేయాలి ఎవరైనా కాని పనిలోకి వెడితే ఏ రు. 10/లో, రు. 20/లో సంపాదిస్తాడు. పనికి వెళ్లకపోతే పస్తులు వుండవలసినదే. ఎక్కడైనా భూస్వామి దగ్గర అప్పు తీసుకొంటే బస్తాకు బస్తా యివ్వవలసివుంటుంది. అందువల్ల వ్యవసాయ కార్మికులకు పని లేనపుడు ఒక కిలో బియ్యము, ఒక రూపాయి కరువు భత్యము యిస్తే బలహీనవర్గాల ప్రజలు ఎంతో కృతజ్ఞతతో వుంటారని చెబుతూ శెలవు తీసుకొంటున్నాను. 11-50 a.m.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, వ్యవసాయ కార్మికుల స్థితి గతులను బాగుచేయడానికి ఈనాటివరకు తగిన చర్యలు తీసుకొనలేదు. దాదాపు 8 సంవత్సరాల క్రితము చేసిన కనీస వేతనాల చట్టమును అమలుచేయని తీరు చూస్తే చాల గందరగోళ పరిస్థితి వున్నట్లు అర్థమవుతుంది. ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసరును వేస్తారు. వారికి సరియైన వసతులు వుండవు స్టాఫ్ లేక అమలు చేయని పరిస్థితి ఏర్పడుతున్నది. కనీస వేతనాల చట్టమును అమలుచేయాలని సి. పి. ఐ. రైతు కాంగ్రెసు బోర్డు వారు ఆమోదిస్తూ పాలేరుకు రూ. 1900 లు ఇవ్వాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి పంపినట్లు వుంది. దానిని ప్రభుత్వం ఆమోదించి అమలుచేయడానికి పూనుకోవలసిన అవసరం వుంది. అదేవిధంగా పాలేరుకు దిన కూలి మీద బ్రతికేవాడికి, వ్యవసాయ కార్మికుడికి పన్నెండు మాసాలూ కూలి దొరకని పరిస్థితులు వున్నాయి. పేదవారిని ఉద్ధరిస్తామని చెప్పే ఈ ప్రభుత్వం కిలో బియ్యం కనీసం ఒక్క రూపాయికి పేదలకు ఇప్పించాలని మనవిచేస్తున్నాను. పూరిళ్ల నిర్మాణం జరుగుతున్నది. అందులో జరుగుతున్న జాప్యాన్ని మిత్రులు విపులంగా చెప్పారు 400 రూపాయలతో గుడిసె వేసుకోవడం సాధ్యం కాదని అధికార పక్షం వారు చెప్పారు.

హడ్కో స్కీము ద్వారా 4 వేల రూపాయలతో ఇండ్లు నిర్మిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. హస్నాబాద్ సమితి గురించి నేను సిఫార్సు చేశాను. అదిఏమైనదో తెలియదు. ఒక్క స్కీము ప్రకటించడం ఎందుకు, తరువాత దానిని అమలు పరచకపోవడం ఎందుకు అని అడుగుతున్నాను. జరుగుతున్న జాప్యాన్ని తొలగించి ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ఎట్టి జాప్యం లేకుండా అమలు జరపాలని కోరుతున్నాను. భూములు పంచుతామని చెప్పారు. అది ఎంత లోపభూయిష్టంగా వున్నదో అధికారపక్ష మిత్రులు కూడా చెప్పారు. భూసంస్కరణ చట్టం కోర్టులో పెండింగులో వుంది. చట్టం అడ్డం రాకుండా, కోర్టు వ్యవహారాన్ని త్వరగా తేల్చి గ్రామాలలోని రాజకీయపార్టీలకు చెందిన వారితో కమిటీలు వేసి రికార్డు ఆఫ్ రైట్స్ ఎలా మార్చాలో పరిశీలింపచేసి త్వరగా భూముల పంపకం జరిపించాలని కోరుతున్నాను. దోషులకు రెండు వేల రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల జైలుకు పంపే శిక్ష వున్నది కనుక ముందు జాగ్రత్తకై గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా అమలు చేయడానికి పూనుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.టి.ఎల్.ఎన్ చౌదరి (అనంతపురం) :— అధ్యక్షా, ఓంకార్ గారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై నా అభిప్రాయాలు చెప్పదలచుకున్నాను. సంఘంలో వెనుకబడిన వారి అభ్యున్నతి కోసం పాటుపడే పార్టి మాది అని భ్రమలు కల్పించి, మోసపుయెత్తుగడలతో సంకుచితమైన రాజకీయపుయెత్తుగడలతో మార్క్సిస్టు పార్టి సిద్ధాంతాలను ఈ రూపంలో ప్రవేశపెట్టారు. మా ప్రభుత్వం వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాం చేపట్టింది. మా ప్రభుత్వం చేపట్టినంత నిర్మాణాత్మకంగా ఏ మార్క్సిస్టుపార్టి అధికారంలో వున్న ప్రభుత్వమూ చేపట్టలేదు తినటానికి తిండి, కట్టుకోటానికి గుడ్డ ఏర్పాటు చేయడానికి మేము త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తున్న ఈ సమయంలో అందులో మాకూ భాగం వుందని చెప్పుకోటానికి ఈ తీర్మానం వారు ప్రవేశపెట్టినట్లు కన్పిస్తున్నది. భూ పరిమితి చట్టం అన్నారు. మా ప్రభుత్వం కాని, మా పార్టి కాని తెచ్చిన చట్టం కంటే వారు ఎక్కడ విప్లవాత్మకంగా ప్రవేశపెట్టారో చెప్పమనండి ఒకవేళ ప్రవేశపెట్టినా ఎక్కడ ఖచ్చితరగా అమలు చేశారో చెప్పమనండి. పనికి ఆహార పథకం పశ్చిమ బెంగాలులో ఎలా రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నారో పత్రికలన్నీ ఏక కంఠంతో ఘోషించాయి. అట్టడుగు వర్గాల కొరకు త్రికరణశుద్ధిగా పని చేస్తున్న ఈ ప్రభుత్వంతో సహకరించి పని చేయవలసిందిగా వారిని ప్రార్థిస్తున్నాను ఉద్యోగ అవకాశాల గురించి చెప్పారు. మేము పెట్టిన స్వయం పోషక, స్వయం వృత్తి కల్పిత పథకాలకు మించి ఏ విప్లవాత్మక పథకాలు వారి ప్రభుత్వాలు ఎక్కడ ప్రవేశపెట్టారో చెప్పమనండి. ఈ సభను రాజకీయ ప్రచారవేదికగా ఉపయోగించుకోవద్దని, మా పార్టి అవలంబించే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, దీనికి నా సవరణ ఒకటి వుంది. గ్రామసీమలలో వ్యవసాయకార్మికులు మార్జినల్ ఫార్మర్స్ 50 పర్సెంట్ మంది వున్నారు. ఇప్పుడు చౌదరిగారు మాట్లాడుతూ ఎక్కడైనా కమ్యూనిస్టు పార్టి అధికారంలో వున్న ప్రభుత్వం తాము తెచ్చిన భూసంస్కరణ కంటే రాడికల్ ఛేంజెస్ తెచ్చిన ప్రభుత్వం వున్నదా అని అడిగారు. వారికి తెలియదేమో కాని దేశంలో మొట్టమొదట భూసంస్కరణ విధానం తెచ్చినది, భూస్వామ్య విధానాన్ని బద్దలు కొట్టింది కేరళ ప్రభుత్వం. అక్కడ కుడికుట్టిదార్స్ అని కొంపులో నివశిస్తున్న వారికి గుడిసెలతో సహా అయిదు సెంట్ల భూమి కూడా ఇవ్వడం ద్వారా పద్నాలుగున్నర లక్షల మందికి ఉపాధి కల్పించి వినాశయోగం కల్పించడం జరిగింది అది మన రాష్ట్రంలో జరిగిందా ? వారు బెంగాలు గురించి మాట్లాడారు. వారికి తెలియదేమో గాని బెంగాలు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టుకోటానికి రెండు వేల రూపాయలు ఇచ్చింది. మనరాష్ట్రంలో కౌన్సిలులో కమ్యూనిస్టుపార్టి సభ్యుడు ప్రతి ఇంటికి రెండు వేల రూపాయలు ఇవ్వాలని ఇచ్చిన తీర్మానాన్ని ఆమోదించినా కూడా మన ప్రభుత్వం తొణకలేదు బెణకలేదు. ఇండ్ల స్థలాలకు కేరళలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం రెండువేలు ఇస్తే మనం 400 రూపాయలు ఇస్తున్నాము. అందులో 200 రూపాయలు బియ్యం అంటున్నాము. ఆ ఇండ్లు గాలికి ఎగిరిపోయేటట్లుగా కొట్టాల మాదిరిగా వున్నాయి. ఈ ప్రభుత్వం ఇండ్ల స్థలాలతో బాటు ఇండ్లు కట్టించవలసిన అవసరం కూడా వుందని వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

( Mr. Speaker in the Chair )

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1980-81. (Presentation)

Mr. Speaker:—Now the Minister for Finance will present the Budget for 1980-81.

శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా, 1980-81 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ బడ్జెటును సంవత్సరకాలంలో సమర్పిస్తున్నాను. కిందటిసారి నేనుబడ్జెట్ సమర్పించిన అనంతరం గడచినదేశమంతటానూ, మన రాష్ట్రంలోనూ కూడా కొన్ని ఇబ్బందులు కలిగాయి; కొన్ని గొప్ప మార్పులూ జరిగాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దేశమంతటా ప్రజలు మరోసారి మహత్తరమైన తమ నిర్ణయాన్ని ప్రకటించారు.గనక, రాజకీయంగా ఈ సంవత్సరం గణనీయమైంది. ప్రజల నుంచి మాకు లభించిన మద్దతు, మా నాయకత్వాన్నీ, మా విధానాలనూ, మా కార్యక్రమాలనూ కూడా సమర్థిస్తుంది ఒక వంక ఆర్థిక వ్యవస్థను పటుతరం చేస్తూనే మరో వంక బలహీన వర్గాల వారికి సహాయపడే సంక్షేమ కార్యక్రమాలనూ, విధానాలనూ మేము ఎప్పుడూ అమలు పరుస్తూనే వచ్చాం, మా ఈ కృషి ప్రజల విశ్వాసానికి

పాత్రమైంది. ఇప్పుడు నేను సమర్పిస్తున్న ఈ బడ్జెట్, ఇక ముందు కూడా 20 సూత్రాల కార్యక్రమానికి అనుగుణంగా బలహీన వర్గాల సంక్షేమానికి తోడ్పడే విధానాలనూ, కార్యక్రమాలనూ ప్రతిపాదిస్తుంది.

## ఆర్థిక పరిస్థితి

ఆర్థిక స్థితిగతులను బట్టి చూస్తే, 1979-80 సంవత్సరం గడ్డుగానే గడిచింది. 1978-79 సంవత్సరంలో గణనీయమైన ఆర్థిక ప్రగతిని సాధించాం. ఆ సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం అంతకు ముందు సంవత్సరం కంటే, 7.7 శాతం పెరిగింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి 106 లక్షల 67 వేల టన్నులతో మునుపెన్నడూ లేని స్థాయికి పెరిగింది. 1975-76 లో సాధించిన రికార్డు ఉత్పత్తి 94 లక్షల 27 వేల టన్నులు మాత్రమే. అయితే, 1979-80 లో వాతావరణ పరిస్థితులంత అనుకూలంగా లేవు; రాష్ట్రంలో అనేక చోట్ల తీవ్ర అనావృష్టి పరిస్థితులేర్పడినాయి. దరిమిలా సెప్టెంబర్ లో కురిసిన వర్షాల వల్ల పరిస్థితి కాస్త మెరుగుపడినా, అంతకుముందు వర్షాలు లేక, వర్షాలున్న చోట సక్రమంగా లేక,, మొత్తమ్మీద 1979-80లో వ్యవసాయోత్పత్తి కొంతమేరకు దెబ్బతింది. 1979 నవంబర్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి, డెల్టా జిల్లాల్లో కోతకి సిద్ధంగా వున్న వరి పైరు కొంతమేరకు దెబ్బతింది. ఈ కారణాలన్నిటివల్లా, 1979-80 ఖరీఫ్ కాలంలో వ్యవసాయోత్పత్తి కొంత తగ్గుతుందని భావిస్తున్నాం. అందువల్ల రబీ కాలంలో ఉత్పత్తిని అధికం చెయ్యడానికిగాను రాష్ట్ర ప్రభుత్వము అనేక చర్యలు తీసుకుంది, ఈ రబీ కాలంలో అదనంగా లక్షా పదివేల హెక్టార్లలో హైబ్రీడు జొన్న, అదనంగా లక్షా తొమ్మిది వేల హెక్టార్లలో వేరుశనగ పంటలు వెయ్యటం జరుగుతుంది. అయితే ఇలాంటి చర్యలవల్ల ఖరీఫ్ కాలంలో తగ్గిన ఉత్పత్తి పూర్తిగా భర్తీ కాకపోవచ్చు. ప్రాథమిక అంచనాలను బట్టి చూస్తే 1979-80 లో ప్రధాన పంటల ఉత్పత్తి 1977-78 లో మాదిరిగా 90 లక్షల టన్నులుండవచ్చునని తెలుస్తోంది.

ఇక రాష్ట్రంలో పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1970 సంవత్సరపు ప్రాతిపదిక మీద 1979-80 లో పారిశ్రామిక ఉత్పత్తి సగటు సూచిక అంతకుముందు సంవత్సరంకంటే 9.2 శాతం పెరిగింది. కార్మిక స్థితిగతులు ఇంచుమించు అంతకుముందు సంవత్సరంలాగే వున్నాయి; అయితే ఉపాధి పరిస్థితులు మాత్రం కాస్త అసంతృప్తికరంగా వున్నాయి. టోకు ధరలూ, వాడకందార్ల ధరల సూచిక కూడా పెరిగాయి వ్యవసాయ సంబంధమైన వస్తువుల టోకు ధరలు 1979 లో అంతకు ముందు సంవత్సరం కంటే 6.1 శాతం పెరగ్గా, వాడకందారుల ధరల సూచిక సుమారు 8.8 శాతం పెరిగింది.

## పంపిణీ విధానం

దేశమంతటా ధరలు ఎలా పెరిగాయో, మన రాష్ట్రంలోనూ అలాగే ధరలు పెరిగాయి రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం కూడా కొంతమేరకు ఇందుకు కారణం కావచ్చు. ఏది ఏమైనప్పటికీ, యీ ధరలింకా పెరగకుండా తగు చర్యలు తీసుకోవలసి వుంది. ఈ సమస్యకి ప్రాథమిక పరిష్కారం—ఉత్పత్తినధికం చెయ్యడమే. అయితే దీంతోపాటు నిత్యావసర వస్తువుల పంపిణీ విధానాన్ని కూడా పటిష్టం చెయ్యవలసి ఉంది. ఉత్పత్తి—పంపిణీ పథకం క్రింద రాష్ట్రంలో ప్రస్తుతం 22 వేల 183 చౌక ధరల దుకాణాలు పనిచేస్తున్నాయి. బియ్యం, గోధుమలు, పంచదార, కిరోసిన్, రేప్ సీడ్ ఆయిల్, పామాలిన్ ఆయిల్, పామ్ ఆయిల్, సబ్బులూ, కంట్రోలు బట్టల వంటి నిత్యావసర వస్తువులీదుకాణాల ద్వారా పంపిణీ జరుగుతున్నది. ఈ పంపిణీ విధానాన్ని ఈనాడు పెరుగుతున్న ధరల దృష్ట్యా మరింత పటిష్టం చెయ్యవలసి వుంది.

## ప్రణాళికా పెట్టుబడి

1879-80 వార్షిక ప్రణాళిక :

1979—80 సంవత్సరపు బడ్జెటులో మొత్తం ప్రణాళికా పెట్టుబడి 450 కోట్ల 83 లక్షల రూపాయలు ఇప్పుడు నేను సమర్పిస్తున్న సవరించిన అంచనాల ప్రకారం— ఈ పెట్టుబడి 450 కోట్ల 83లక్షల రూపాయలు. రెంటిలోనూ మొత్తం పెట్టుబడి ఇంచుమించు ఒకటే అయినా, వివిధరంగాల కేటాయింపు విషయంలో—మొదటి అంచనాలకి చాలా తేడా వుంది. జాతీయాభివృద్ధి సమితి 1979 ఫిబ్రవరిలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం- ఇంతకుముందు కేంద్ర నిర్వహణలో నడిచే కొన్ని పథకాలు పూర్తిగా బదిలీ చేశారు, మరి కొన్నిటికి సగభాగం కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తుంది. ఈ నిర్ణయాల ఫలితంగా రాష్ట్రాలకు కొన్ని అదనపు వనరు లభించాయి. జనాభాని బట్టి. సాలుసరి సగటు ఆదాయాన్ని బట్టి రాష్ట్రాలకు అదనపు వనరు సమకూరాలని అభివృద్ధి సమితి నిర్ణయించింది, ఆ నిర్ణయం ప్రకారం 1979—80లో మనకి 32 కోట్ల 15 లక్షల రూపాయలు కేంద్రసహాయం లభించవలసివుంది. కాని అనేక పథకాలను రాష్ట్ర ప్రణాళికలోనే ఇమడ్చవలసి వుంటుంది ; మరికొన్ని పథకాలకు 50 శాతం పెట్టుబడిని రాష్ట్ర ప్రణాళిక నుండి సమకూర్చవలసి వుంటుంది. సవరించిన బడ్జెట్ అంచనాలలో ఈమేరకు సర్దుబాట్లు చెయ్యటం జరిగింది.

1979—80 బడ్జెట్ సమర్పించిన తరువాత రాష్ట్ర ప్రణాళికావనరు బాగా తగ్గిపోయాయి ఇందుకుగల వివిధ కారణాలు ఈ ప్రసంగంలోనే వేరేచోట నేను వివరంగా ప్రస్తావించాను. జీతాల హెచ్చింపు. పెన్షను నిబంధనల సడలింపు, పోలీసు సిబ్బందికీ, వైద్యశాఖలో డాక్టర్లకు యిచ్చిన రాయితీలు, వర్క్ చార్జుడ్ ఉద్యోగులను ఖాయపర్చడం, ఎయిడెడ్ సంస్థలలో పనిచేసే అధ్యాపక సిబ్బందికి

కొన్ని లాభాలు కలిగించటం- ఇవి వనరుల్లో తగ్గిపోవడానికిగల ప్రధాన కారణాలు. దీనికితోడు, బడ్జెట్ అంచనాలలో భూమి శిస్తు రాబడి 40 కోట్ల 66 లక్షల రూపాయలనుకుంటే, సవరించిన అంచనాలతో ఆ మొత్తాన్ని 20 కోట్ల రూపాయలకి తగ్గించాల్సి వచ్చింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో తుఫానుల వల్లా, అనావృష్టి వల్లా పంటలు పాడవటంతో, ఆయా ప్రాంతాలలో శిస్తు వసూళ్ళు నిలిపి వేయ్యడం కారణంగా ఈ మార్పు జరిగింది. అయితే అమ్మకం పన్ను, ఎక్సైజు సుంకాల రాబడి కొంత పెరిగింది. ఇదికాక నేనింతకుముందు చెప్పినట్టుగా "ఏ. ఎ. టి పి." సూత్రం క్రింద అదనపు కేంద్ర సహాయం లభించింది. అందువల్ల వనరుల కొరత లేకుండా సవరించిన ప్రణాళికా పెట్టుబడికి డబ్బును సమకూర్చగలమని భావిస్తున్నాం.

తుఫాను సహాయ కార్యక్రమమునకు కేంద్ర సహాయం :

మొత్తమ్మీద, ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లో 11 కోట్ల 78 లక్షల రూపాయల లోటు వుంటుంది. తుఫాను సహాయ కార్యక్రమాలకయ్యే ఖర్చు వల్ల ఈ లోటు ఏర్పడుతుంది. 1979 మే లో వచ్చిన తుఫానువల్ల దెబ్బ తిన్న ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు, పునరుద్ధరణ కార్యక్రమాలకు కేంద్రం 61 కోట్ల 22 లక్షల రూపాయల ఖర్చును ఆమోదించింది. ప్రకృతిసిద్ధమైన ఆపద లొచ్చినప్పుడు చేపట్టే కార్యక్రమాలకు 'మార్జిన్ మనీ' కేటాయించబడుచున్నది దానినుండి పై కార్యక్రమాలకు 6 కోట్ల 81 లక్షల రూపాయలు వినియోగించవలెను. ఇదికాక "పనికి ఆహార పథకం" క్రింద 7 కోట్ల 50 లక్షల రూపాయల విలువగల ఆహార ధాన్యాలను కేంద్రం సమకూర్చింది. కనుక నగదు రూపంలో మిగిలిన ఖర్చు 46 కోట్ల 91 లక్షల రూపాయలు, ఇందులో మూడువంతులు, అంటే 35 కోట్ల 18 లక్షల రూపాయల మేరకు ప్రణాళికేతర సహాయంగా అందచెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఏడవ ఆర్థిక విచారణ సంఘము చేసిన సిఫార్సుల ననుసరించి ఈ సహాయం లభిస్తోంది. "మార్జిన్ మనీ" కాక మిగిలిన ఖర్చులో నాలుగోవంతు భరించే ఆర్థిక స్తోమతు మాకు లేదని, అందుచేత మొత్తం ఖర్చును గ్రాంటుగా ఇవ్వమని కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మంత్రికి విన్నవించాం. ప్రకృతిసిద్ధంగా సంభవించిన ఆపద మరీ తీవ్రమైనది అయితే, మూడువంతుల ఖర్చుకి అదనంగా కూడా కేంద్రం సహాయం చేయవచ్చునని ఏడో ఆర్థిక విచారణ సంఘం సూచించిన విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. ఏమైనా ప్రస్తుతానికి బడ్జెట్‌లో పూర్తిగా 61 కోట్ల 22 లక్షల రూపాయల ఖర్చు చూపిస్తున్నాం గనుక, అందులో కేంద్ర సహాయం 42 కోట్ల 88 లక్షల రూపాయల మేరకే పరిగణించి, మిగతా 11కోట్ల 78లక్షలరూపాయల లోటుచూపటం జరుగుతోంది మనముఖ్యమంత్రి ఈవిషయాన్నిమరోసారి ప్రధాన మంత్రిదృష్టికి తీసుకొచ్చారు. అందువల్ల ఈ విజ్ఞప్తులన్నిటినీపరిశీలించి 979 మేలో

వచ్చిన తుఫానును అతి తీవ్రమైందిగా పరిగణించి, కేంద్రం అదనపు సహాయమందజేయగలదని మేమాశిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన గరిష్ఠ ఖర్చు 61 కోట్ల 22 లక్షల రూపాయలు కాగా, అందుకు అదనంగా 1 కోటి 89 లక్షల రూపాయలు కలిపి, మొత్తం 63 కోట్ల 11 లక్షల రూపాయల ఖర్చు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం.

## అనావృష్టి సహాయ కార్యక్రమాలకు ముందుగా అందజేసే ప్రణాళిక సహాయం

దాదాపు రాష్ట్రమంతటా ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల్ని పరిశీలించే నిమిత్తం ఒక కేంద్ర బృందం 1979 సెప్టెంబర్లో రాష్ట్రంలో పర్యటించిన విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. అనావృష్టి సహాయ కార్యక్రమాలకుగాను 23 కోట్ల 8 లక్షల రూపాయల మేరకు ఖర్చు పెట్టవలసిందని 1979 జూలైలోనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాని 22 కోట్ల 5 లక్షల రూపాయల ఖర్చును మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇందులో ఆర్థిక విచారణా సంఘం సూచనల మేరకు కేటాయించిన 8 కోట్ల 58 లక్షల రూపాయల మార్జిన్‌మనీ నుండి, ఒక కోటి 47 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరించవలెను. ఇది కాక, మిగతా 20 కోట్ల 28 లక్షల రూపాయలు ముందుగా అందజేసే ప్రణాళికా సహాయంగా కేంద్రం నుంచి లభిస్తుంది.

## 1980-81 సంవత్సరపు ప్రణాళిక

1980–81 వార్షిక ప్రణాళిక గురించి అధికార స్థాయిలోనూ, వర్కింగ్ గ్రూపుల స్థాయిలోనూ చర్చలు జరిగాయిగాని, ప్రణాళిక సంఘంతో చర్చలు జరగలేదు. మొత్తం 543 కోట్ల రూపాయల పెట్టుబడిని సూచిస్తూ ప్రణాళికా సంఘానికి మేము ప్రతిపాదనలు పంపాం. ఈ విషయం గురించి చర్చించిన వివిధ వర్కింగ్ గ్రూపుల వారు మొత్తం 473 కోట్ల రూపాయల పెట్టుబడిని సిఫార్సు చేశారు. అయితే వనర్ల పరిస్థితి కొంత అనిశ్చితంగా వుంది. నేనింతకుముందు ప్రస్తావించిన వివిధ కారణాల వల్ల కలిగిన వనర్ల లోటు, మేము చాలా మట్టుకు భర్తీ చెయ్యగలిగాం; అయినా, కేంద్ర సహాయానికి సంబంధించిన రెండు ప్రధాన కారణాల వల్ల 1980–81 వార్షిక ప్రణాళికకు కావలసిన వనర్లన్నీ సమకూరతాయా అనేది ఖచ్చితంగా తేలకుండా వుంది. ఈ రెండు కారణాల్లో మొదటిది, కేంద్ర ఎక్సయిజు సుంకాల రాబడి తగ్గటం వల్ల, కేంద్ర పన్నుల్లో మనకి వచ్చే వాటా కూడా తగ్గిపోయింది

ఇక రెండోది, కేంద్ర సహాయానికి సంబంధించిన విషయం. 1978–79లో మనకి కేంద్రం నుంచి 215 కోట్ల రూపాయలు లభించగా, 1979–80లో, విదేశీ సహాయ పథకాల క్రింద లభించే అదనపు సహాయము కలుపుకొని మొత్తం 112 కోట్ల 57 లక్షల రూపాయలు మాత్రమే లభించింది. కేంద్ర సహాయం ఒక్కసారిగా ఇంత తగ్గిపోతే మేము తట్టుకోలేమనీ, ఏడో ఆర్థిక విచారణ సంఘం సూచనల మేరకు కొన్ని కేంద్ర వనరులు రాష్ట్రానికి బదిలీ చెయ్యటం వల్ల

పెరిగే ఆదాయం-కేంద్ర సహాయంలో తగ్గిన లోటును భర్తీ చెయ్యాలనీ, అప్పట్లో ప్రణాళికా సంఘానికి నివేదించాం. అందుమీదట, ప్రణాళికా సంఘం, మన రాష్ట్రానికిగల వనరుల కొరతని అంగీకరిస్తూ 24 కోట్ల రూపాయల మేరకు ప్రత్యేక సహాయ మందించడానికి సమ్మతించింది ముందుగా అందజేసే ప్రణాళికా సహాయంగా 20 కోట్ల రూపాయల సహాయం చెయ్యటానికి కూడా ప్రణాళికా సంఘం అంగీకరించింది. ఆ విధంగా మొత్తం 44 కోట్ల రూపాయలు అదనపు సహాయం లభిస్తుంది.

1930-81 సంవత్సరానికి కూడా ఈ మాదిరిగా మనకి సహాయం లభిస్తుందా అనేది ఇంకా తేలలేదు. ఈ సంవత్సరం కూడా కనీసం ఈ మాత్రం సహాయం అందకపోతే కష్టమని, అధికారస్థాయి చర్చల్లో మేము గట్టిగా చెప్పాం. 1980-81 సంవత్సరానికి కూడా ఈ మేరకు కేంద్ర సహాయం లభిస్తుందనే బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్నాం. అయినా కూడా, వనరుల్లో, సుమారు 31 కోట్ల రూపాయల దాకా ఇంకా కొరత వుంది ఈ అనిశ్చిత పరిస్థితివల్లా, ప్రణాళికా సంఘంతో ఇంకా చర్చలు జరగనందువల్లా-ప్రస్తుత సంవత్సరపు పెట్టుబడినే దాదాపుగా - 1980-81 సంవత్సరానికి కూడా ప్రతిపాదించడం జరిగింది. అయితే ఈ ప్రణాళికా పెట్టుబడి 450 కోట్ల రూపాయలకి పెరిగింది. రోడ్డు రవాణా సంస్థకి సంబంధించిన స్వంత వనరు పెరగటం ఇందుగ్గల ప్రధాన కారణం. ప్రణాళికా సంఘంతో తుది చర్చలు జరిగాక, 1980-81 ప్రణాళికా కేటాయింపులను పునఃపరిశీలించి, ఖచ్చితంగా నిర్ణయించవలసి వుంటుంది.

ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులూ, వివిధ కార్యక్రమాల సమితి, విడిగా గౌరవ సభ్యులకి అందించటం జరిగింది. అందువల్ల వాటన్నిటి గురించీ మళ్ళీ ఈ ప్రసంగంలో వివరించకుండా ప్రధానమైన రంగాల గురించి మాత్రం సంగ్రహంగా ప్రస్తావిస్తాను.

మొత్తం 462 కోట్ల రూపాయల పెట్టుబడిలోనూ, సేద్యపు నీరు, విద్యుచ్ఛక్తి రంగాలకి మిగతా వాటికంటే ఎక్కువగా ఈ సారి కూడా కేటాయించడం జరిగింది. ఈ రంగాలకి మొత్తం పెట్టుబడిలో 64 శాతం అంటే 295 కోట్ల 82 లక్షల రూపాయలు లభిస్తుంది సాంఘిక సర్వీసులన్నిటికీ కలిపి 13.6 శాతం-అంటే-62 కోట్ల 85 లక్షల రూపాయలు లభిస్తుంది. వ్యవసాయానికి తత్సంబంధమైన ఇతర సర్వీసలకి, సహకార రంగానికి కలిపి 51 కోట్ల 81 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. రవాణాకి, కమ్యూనికేషన్లకి 38 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించాం-ఇదులో ఆర్.టి.సి. ప్రణాళికా పెట్టుబడి 28 కోట్ల 47 లక్షల రూపాయలు. పరిశ్రమలకీ, ఖనిజాలకీ కలిపి మొత్తం 11 కోట్ల 73 లక్షల రూపాయలు లభిస్తుంది.

## వ్యవసాయోత్పత్తి

నేనింతకు ముందే చెప్పినట్టుగా, 1979–80 సంవత్సరంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక వ్యవసాయోత్పత్తి కార్యక్రమం దెబ్బతింది. ఈ నష్టాన్ని భర్తీచేసే ఉద్దేశ్యంతో-ఖరీఫ్ కాలంలో పంటలు వెయ్యకుండా వున్న ప్రాంతాల్లోనూ, చెరువుల కింద సాగయ్యే ప్రాంతాల్లోనూ, జొన్న, వేరుశనగ, మినుము వంటి పంటలు వెయ్యడానికొక సమగ్ర కార్యక్రమాన్ని అమలుపర్చడం జరిగింది. ఎరువులూ, తెగుళ్ళ మందులూ మొదలయినవి కొనుక్కోడానికి గాను రైతులకి అల్పకాలిక ఋణాలుగా, ప్రభుత్వం 5 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అధిక దిగుబడినిచ్చే జొన్న, వేరుశనగ విత్తనాలూ ఇతర విత్తనాలూ కొనడానికీ, పంపిణీ చేయ్యడానికి మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసింది. చిన్న మరియు సన్నకారు రైతుకి విత్తనాల మార్పిడి కార్యక్రమం కింద మరో 12 లక్షల రూపాయలు కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. చిన్న రైతులు, కాని మిగతా రైతులు అధిక దిగుబడినిచ్చే జొన్న విత్తనాలూ ఇతర విత్తనాలూ కొనుక్కోటానికి గాని 50 శాతం సబ్సిడీగా ఇచ్చుటకు 15 లక్షల 74 వేల రూపాయలు మంజూరు చేయబడినవి. అనావృష్టి వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చడానికి చేపట్టిన కార్యక్రమం కింద ముందెన్నడూ లేనంత పెద్ద ఎత్తున 4 వేల 29 టన్నుల వేరుశనగ, అయిదు వందల టన్నుల సంకర జాతి జొన్న విత్తనాలు రైతులకి పంపిణీ చేయటం జరిగింది. అదనంగా లక్షా 9 వేల హెక్టార్ల భూమిలో వేరుశనగ, లక్షా 10 వేల హెక్టార్లలో సంకరజాతి జొన్న, 54 వేల హెక్టార్లలో పెసర, మినుము లాంటి పంటలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ అమలు పరచిన కారణంగా, నేనింతకు ముందు చెప్పినట్టుగా ఈ ఏడాది 90 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కావచ్చునని భావిస్తున్నాం.

1980–81 సంవత్సరానికి గాను మన రాష్ట్రానికి 103 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం వారి వర్కింగ్ గ్రూపు నిర్ణయించింది. ఈ లక్ష్య సాధనకి ప్రధాన మార్గం–అధిక దిగుబడినిచ్చే వంగడాలు ఎక్కువగా వినియోగించటం. 27 లక్షల 88 వేల హెక్టార్లలో వరి, 4 లక్షల 74 వేల హెక్టార్లలో జొన్న, 3 లక్షల 10 వేల హెక్టార్లలో సజ్జ, 72 వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటలకోసం అధిక దిగుబడినిచ్చే వంగడాలు వెయ్యాలని సంకల్పించడం జరిగింది. అలాగే 4 లక్షల 90 వేల టన్నుల నత్రజని ఎరువులూ, లక్షా 95 వేల టన్నుల ఫాస్ఫేట్ ఎరువులూ, 60 వేల టన్నుల పొటాష్ ఎరువులూ రైతులకి పంపిణీ చెయ్యాలని కూడా సంకల్పం.

మేలిరకం విత్తనాలు ఉత్పత్తి చేసి, పంపిణీ చెయ్యటం ద్వారానూ, కొత్తగా సాగులోకి వచ్చిన ప్రాంతాల్లో నూనె గింజలు, పప్పు ధాన్యాలూ పండించడం ద్వారాను వాటి ఉత్పత్తి పెంచాలని కూడా సంకల్పించడం జరిగింది.

## పశు పోషణ

పశు సంవర్ధక కార్యక్రమాలకి 1980–81 సంవత్సరంలో 111 లక్షల 61 వేల రూపాయలు కేటాయించడం జరిగింది. 1979-80 లో కేటాయించిన దానికంటే ఇది 20 లక్షల రూపాయలెక్కువ.

మేలిజాతి పశువుల్ని పెంపొందించే కార్యక్రమంలో ప్రధాన సాంకేతిక విధానంగా-గడ్డ కట్టించి వీర్యాన్ని ఉపయోగించటం జరుగుతోంది. ఆబోతులు, దున్నపోతులు వీర్యాన్ని విధంగా తయారుచేసి నిల్వచేయడానికి గాను విశాఖ పట్టణంలోనూ, నంద్యాలలోనూ ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి. గ్రామాల్లో పశువులకి కృత్రిమ గర్భోత్పత్తి జరిపే కార్యక్రమాలలో, ఇప్పటిదాకా 68 మందికి శిక్షణ యివ్వటం జరిగిదిది 15 వందల మంది నిరుద్యోగులయిన విద్యావంతులకి పాడి పరిశ్రమలోనూ, 442 మందికి కోళ్ళ పరిశ్రమలు నడుపుకోడానికి వీలుగా ప్రభుత్వం కొంత సబ్సిడీ యిస్తోంది. బ్యాంకులు రుణాలిస్తున్నాయి. పశువులు, గొఱ్ఱెలు, కోళ్ళూ మొదలయిన వాటికొచ్చే అంటువ్యాధుల్ని అరికట్టడానికవసరమైన వాక్సిన్ ఉత్పత్తిని పెంచడానిగ్గాను సామర్లకోటలో మరో విభాగాన్ని ప్రభుత్వం నెలకొల్పుతోంది. 1980–81 సంవత్సరంలో ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమౌతుంది.

పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మంచి ప్రగతిని సాధిస్తోంది. ఈ సంస్థ ఉత్పాదకశక్తి ప్రస్తుతం రోజుకి ఉన్న 13 లక్షల 75 వేల లీటర్ల నుంచి, వచ్చే ఏడాదిలో రోజుకి 17 లక్షల 60 వేల లీటర్లకి పెరగగలదని భావిస్తున్నాము. అలాగే పాలసేకరణ కూడా 17 వందల 84 లక్షల లీటర్ల నుంచి, వచ్చే సంవత్సరంలో 19 వందల లక్షల లీటర్లకి పెరుగుతుందని అంచనా, ఈ సంస్థవారు హైదరాబాదులో సుమారు 15 వేల మంది స్కూలు పిల్లలకీ, మరియు విజయవాడ, గుంటూర్లలోనూ, వివిధ బాలవాడీల్లోనూ వుంటున్న 9 వేల 4 వందల మంది స్కూలు కెళ్ళే వయసురాని చిన్న పిల్లలకి రోజూ ఉచితంగా పాలు సరఫరా చేస్తున్నారు.

## గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు

సవరించిన కేంద్ర సహాయ ప్రాతిపదిక క్రింద ఈ పథకములన్నిటికీ 50 శాతం కేంద్ర సహాయం లభిస్తుంది.

## సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ

రాష్ట్రంలోని 137 బ్లాకుల్లో, ఈ సంస్థ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఒక్కొక్క బ్లాకుకి సాలీనా రెండు లక్షల ఏభై వేల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు సన్నకారు రైతుల, చిన్న రైతుల, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

## అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమం

రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లోని 53 తాలూకాలలో ఉన్న 76 బ్లాకుల్లో ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. ఈ సంవత్సరం ఒక్కొక్క బ్లాకుకి 15 లక్షల రూపాయల చొప్పున సహాయము అందించడం జరుగుతోంది చిన్న రైతులు సన్నకారు రైతులూ, వ్యవసాయ కార్మికులకే కాకుండా, ఆయా ప్రాంతాల్లో అనేక సౌకర్యాలూ, సదుపాయాలూ కల్పించడానికి కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. 1980–81 లో ఈ పథకానికి మొత్తం పెట్టుబడి 11 కోట్ల 40 లక్షల రూపాయలు. ఈ పెట్టుబడిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరి సగము భరిస్తాయి. వ్యవసాయం, పశుసంవర్ధన, మత్స్య పరిశ్రమ, అడవుల పెంపకం వంటి అనేక రంగాలకి కార్యక్రమం ద్వారా సహాయం లభిస్తుంది.

## సమీకృత గ్రామీణాభివృద్ధి

ఎస్.యఫ్.డి.ఎ., డి.పి.ఎ.పి., సి.ఎ.డి.ఎ., ప్రాంతములలో ఉన్న 190 బ్లాకుల్లో మరియు మిగతా కొన్ని బ్లాకుల్లోను సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. 1979-80 సంవత్సరంలో 19 వేల మంది షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారితోపాటు మొత్తం 48 వేల 140 కుటుంబాలవారికి ఈ కార్యక్రమాలవల్ల పలు విధాలయిన లాభాలు కలిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా 1979 నవంబరు వరకూ, 8,649 కొత్త బావులు తవ్వారు, 3,895 పంపుసెట్లు సరఫరా చేశారు, 7,048 పాడిపశువులూ, 3,588 గొర్రెలు, 4,253 జతల ఎడ్లూ సరఫరా చేశారు. 1980-81 లో ఈ కార్యక్రమాలకి 13 కోట్ల 86 లక్షల రూపాయలు కేటాయించబడింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే ఖర్చు చెరి సగమూ భరిస్తాయి.

## సేద్యపు నీరు

వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రంలో సహజంగా సేద్యపు నీటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం లభిస్తుంది. ఈ రంగానికి ప్రస్తుత సంవత్సరంలో కేటాయించినది 119 కోట్ల 86 లక్షల రూపాయలు కాగా, వచ్చే ఏడాది 136 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. సుమారు ఇందులో మూడింట రెండు వంతులు నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, గోదావరి బరాజ్ ప్రాజెక్టులలో మిగిలిపోయిన పనులకి అవసరమౌతుంది.

1980-81 లో, నాగార్జునసాగర్ కి 45 కోట్ల రూపాయలూ, శ్రీరామ సాగర్ ప్రాజక్టుకి 35 కోట్ల రూపాయలూ, గోదావరి బరాజ్ కి 8 కోట్ల 50 లక్షల రూపాయలూ, ఇతర భారీ, మధ్య తరహా సేద్యపునీటి ప్రాజెక్టులకి 43 కోట్ల 15 లక్షల రూపాయలూ, వరద నివారణ, మురుగు నీటిపారుదల కార్యక్రమాలకి 4 కోట్ల 85 లక్షల రూపాయలూ కేటాయించడం జరిగింది. ఈ పెట్టుబడుల ఫలితంగా 1980-81 సంవత్సరంలో భారీ, మధ్యతరహా సేద్యపు నీటి ప్రాజెక్టులవల్ల అదనంగా 3 లక్షల 14 వేల హెక్టార్ల భూమికి సేద్యపు నీరు లభించగలదని

భావిస్తున్నాం. అదే విధంగా, పబ్లిక్ వర్క్స్ చిన్నతరహా సేద్యపు నీటి పథకాలవల్ల మరో 7,640 హెక్టార్లకి సేద్యపు నీటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. సింగూరు ప్రాజెక్టు, ఏలేరు రిజర్వాయర్ పథకాలకి కూడా తగినంతగా డబ్బు కేటాయించడం జరిగింది. దీనివల్ల ఆయా ప్రాజెక్టుల కిందవున్న ఆయకట్టును స్థిరపర్చడానికే కాకుండా, జంట నగరాలకీ, విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి కావలసిన మంచి నీటిని సరఫరా చెయ్యడానికి కూడా వీలు కలుగుతుంది.

ఆయకట్టు అభివృద్ధి:

నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, తుంగభద్ర (ఎగువ కాలువ రెండోదశ) ప్రాజెక్టుల నిర్మాణమూ, వాటికి సంబంధించిన కాలువల తవ్వకమూ పూర్తి చెయ్యటంతోపాటు ఆయా ప్రాజెక్టుల ద్వారా లభించే నీటిని సక్రమంగా వినియోగించడానికి కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. ఇంతకు ముందు ప్రస్తావించిన భారీ ప్రాజెక్టులే కాకుండా, రాజోలిబండ మళ్ళింపు పథకం, కర్నూలు-కడప కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కిందవున్న ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధిని కూడా చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టులన్నిటి కిందా కలిపి, 14 లక్షల హెక్టార్ల సేద్యయోగ్యమైన భూమి వుంది. ఇందులో, ఇప్పటి వరకూ సుమారు 9 లక్షల హెక్టార్లకి సేద్యపు నీటి సదుపాయాలు సమకూర్చడం జరిగింది. ఇందులో ఆరు లక్షల హెక్టార్ల భూమిని అభివృద్ధి చెయ్యటం జరిగింది. మామూలుగా బ్యాంకు ఋణాలు పొందడానికి అర్హులు కానివారూ, ఋణాలు తీసుకోడానికి కిష్టపడని రైతులకి ఋణ సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. అలాంటి వారి చ్చే పెట్టుబడులపై నాలుగు కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వం హామీ యిచ్చింది. ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పర్చడానికి వీలుగా ఆయకట్టు అభివృద్ధికి సంబంధించిన సమగ్ర చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి ది. ఆ చట్టపు ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం ఆమోదంకోసం పంపడం జరిగింది. ఈ విషయంలో కేంద్రం అనుమతి లభించవలసివుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఇప్పుడున్న W.B.M. రోడ్ల పునరావాస కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మొత్తం 681 కిలో మీటర్ల రోడ్లలోనూ, 1979 మార్చి నాటికి 200 కిలోమీటర్ల రోడ్లకి సంబంధించిన పని పూర్తయింది. ఈ ఏడాది మార్చి నాటికి మరో రెండు వందల కిలో మీటర్ల రోడ్లపై పని పూర్తి కావలసివుంది. వచ్చే సంవత్సరం నాగార్జునసాగర్ కింద వున్న రోడ్లకిగాను 2 కోట్ల 62 లక్షల 80 వేల రూపాయలు కేటాయించడం జరిగింది.

విద్యుచ్ఛక్తి

ప్రణాళికలో అత్యధిక కేటాయింపు ఈ ఏడాది కూడా విద్యుచ్ఛక్తి రంగానికే లభించింది. 1980-81 లో విద్యుచ్ఛక్తి రంగానికి కేటాయించినది 159 కోట్ల 82 లక్షల రూపాయలు. 1979-80 లో ఈ రంగానికి 173 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అయితే, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి తగ్గటం వల్లా, శ్రీశైలం ప్రాజెక్టుపై పెట్టుబడి 10 కోట్ల రూపాయలు తగ్గుట వలన, ఈ

కేటాయింపును,దరిమిలా 151 కోట్ల 83 లక్షల రూపాయలకి తగ్గించటం జరిగింది. సవరించిన అంచనాల ప్రకారం 1979-80 లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి 119 కోట్ల రూపాయలూ, శ్రీశైలం ప్రాజెక్టుకి 29 కోట్ల 83 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 1980—81 సంవత్సరంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి 185 కోట్ల 32 లక్షల రూపాయలు, శ్రీశైలం ప్రాజెక్టుకి 22 కోట్ల రూపాయలూ, బలిమెల ప్రాజెక్టుకి 2 కోట్ల రూపాయలూ కేటాయిస్తున్నాం.

విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్రం (మొదటి దశ) లోని మొదటి 210 మెగావాట్ల విభాగం 1979 నవంబరు ఒకటో తేదీన విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లో కలుపబడినది. నాగార్జునసాగర్ పంప్‌డ్ స్టోరేజి స్కీమ్ (Pumped Storage Scheme Stage I) కింద, 100 మెగావాట్ల మొదటి విభాగం చాలమటుకు తయారైంది. ఈ ఏడాది మార్చి—ఏప్రిల్ మాసాల్లో ఈ విభాగం ఉత్పత్తి ప్రారంభించవచ్చు. విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్రం (మొదటి దశ) లోని రెండో విభాగం ఈ ఏడాది మార్చిలో ప్రయోగ ప్రయత్నమునకు సిద్ధముకాగలదని ఆశిస్తున్నాము.

1979 లో, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన 9.5 శాతం పెరిగింది. అయినా ఇది మొదట అనుకున్నదాని కంటే తక్కువే. వర్షాలు లేక, రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోవడం వల్లా, రెండు థర్మల్ విభాగములు సరిగా పని చెయ్యక పోవడ వల్లా, అనుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించ లేకపోయాం. అయితే దీనితోపాటు విద్యుచ్ఛక్తి వాడకంకూడా పెరిగింది. 1979 ఖరీఫ్ కాలంలో అనావృష్టి కారణంగా, వ్యవసాయ కార్యక్రమాలకి ఎక్కువగా విద్యుచ్ఛక్తి కావలసి వచ్చింది. తత్ఫలితంగా—H.T. వాడకదార్లపై 80 శాతం కోత విధించవలసి వచ్చింది. వ్యవసాయ కార్యక్రమాలకి సరఫరా అతి ముఖ్యం గనక, ఆ రంగానికి అత్యంత ప్రాధాన్యమివ్వటం జరుగుతోంది.

వచ్చే సంవత్సరములో నాగార్జునసాగర్ పంప్‌డ్ స్టోరేజ్ స్కీమ్ క్రింద, రెండవ, మూడవ విభాగాలు ప్రారంభమై అదనంగా రెండు వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి గనక, 1980—81 సంవత్సరాంతానికి రాష్ట్రంలో మొత్తం ఉత్పాదక శక్తి 2,398 మెగావాట్లకి పెరగవచ్చు. గ్రామీణ విద్యుదీకరణ పథకాల కింద 1,650 గ్రామాలకి 48 వేల పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలన్నది లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

## పరిశ్రమలు

పారిశ్రామిక రంగంలో ఆంధ్ర ప్రదేశ్ అతి వేగంగా ప్రగతి పథాన పురోగమిస్తోంది. రాష్ట్రంలో భారీ, మధ్యతరహా పరిశ్రమల సంఖ్య 285 కి పెరిగింది. వీటి మొత్తం పెట్టుబడి పదివందల 50 కోట్ల రూపాయలు. వీటిలో మొత్తం రెండున్నర లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. రామగుండంలో ఇటీవలనే యూరియా ఉత్పత్తి ప్రారంభించిన ఎరువుల కర్మాగారం బొగ్గుపై ఆధారపడి

పనిచేసే కర్మాగారాల్లో ఆసియా అంతటిలోకి మొదటిది. కాగితం కర్మాగారాల్లో పెద్దవైన 'భద్రాచలం పేపర్ బోర్డ్స్', 'శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్' ఇటీవల ఉత్పత్తి ప్రారంభించాయి. మొత్తం 5 వేల 2 వందల కోట్ల రూపాయల పెట్టుబడిగల రెండు వందల పారిశ్రామిక విభాగాలకి అనుమతి పత్రాలు లభించిన సంగతి ఆ పరిశ్రమలన్నీ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొంటున్న సంగతి గౌరవ సభ్యులకి తెలుసు. వీటిలో విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం, కాకినాడలో నాగార్జున ఎరువుల కర్మాగారమూ అత్యంత ప్రధానమైనవి.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ పురోగమిస్తూనే వుంది. ఆ సంస్థ ఈ సంవత్సరంలో మొత్తం 783 కోట్ల రూపాయల పెట్టుబడుల 194 పెద్ద, మధ్య తరహా రంగాలలోని విభాగాలకి సహాయమందించింది. గత సంవత్సరం 655 కోట్ల రూపాయల పెట్టుబడి గల 180 విభాగాలకి మాత్రమే ఈ సంస్థ సహాయం లభించింది. ఉపాధికల్పనావకాశాలు కూడా గత సంవత్సరం లజా 75 వేల మంది నుంచి ఈ ఏడాది లజా 83 వేల మందికి పెరిగాయి. వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించబడిన చోట్ల పెట్టుబడి గత సంవత్సరం 359 కోట్లు కాగా, ఈ ఏడాది 408 కోట్ల రూపాయలకి పెరిగింది.

గ్రామీణ పరిశ్రమలకి గల ప్రాధాన్యాన్ని దృష్టిలో వుంచుకుని గత సంవత్సరం 11 జిల్లా పరిశ్రమల కేంద్రాలుండగా, ఈ ఏడాది ఆ కేంద్రాల సంఖ్య 14 కి పెంచడం జరిగింది. రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగమండలి లోగడ దత్తత చేసుకున్న 858 గ్రామాలు కాక, మరో 750 గ్రామాల్ని ఎన్నుకుని అభివృద్ధి పరుస్తోంది

## ప్రత్యేక ఉపాధి పథకాలు

జంట నగరాల్లో ఉపాధి కల్పన కోసం ఏర్పడిన 'సెట్విన్' (SETWIN) సంస్థ అనేక శిక్షణ—ఉత్పత్తి పథకాలను చేపట్టింది. ఇటీవలనే యీ సంస్థ ప్రారంభించిన బస్సు సర్వీసు పథకంవల్ల, జంట నగరాల్లో బస్సు రవాణా సమస్య పరిష్కారానికి ఎంతో దోహదం కలిగింది బలహీన వర్గాలకి చెందిన నిరుద్యోగులయిన విద్యావంతుల ప్రతిభా ప్రావీణ్యాలను పెంపొందించటం, వారికి గల ఉపాధి అవకాశాలను అధికం చెయ్యటం ఈ రెండూ ప్రత్యేక ఉపాధి పథకాల ప్రధాన లక్ష్యాలు ఈ పథకాల్లో భాగంగా ప్రస్తుతం ఏడు శిక్షణా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. వీటిలో నిపుణులుకాని విద్యావంతులయిన నిరుద్యోగులకు ప్రావీణ్యాలు తక్కువగా ఉన్న శాఖలలోను లేదా ప్రావీణ్యాలు హెచ్చు సంఖ్యలో కావలసిన శాఖలలో శిక్షణ యివ్వబడుతోంది. ఇప్పటివరకూ దాదాపు 5 వేల మంది నిరుద్యోగులకి ఈ శిక్షణావకాశాలు లభించాయి. ఇదికాక, బలహీన వర్గాలకి చెందిన, నిరుద్యోగులయిన విద్యావంతులకి స్వయం ఉపాధి కల్పించే మరో 12 పథకాలు కూడా అమలు జరుగుతున్నాయి. స్వయం ఉపాధి కల్పించుకునేందుకు దాదాపు 15 వేల మందికి శిక్షణ, మార్జిన్ మనీ, ఇతర సహాయములు అందించటం జరిగింది.

## చేనేత

రాష్ట్రంలో ప్రస్తుతం సరిగా పని చెయ్యకుండా వున్న చేనేతకారుల సహకార సంఘాలు అనేకమున్నాయి. వారికి కావలసిన ఆర్థిక సాంకేతిక సహకారాలందించి, ఆ సంఘాలను మళ్ళీ సక్రమంగా నడిపించాలని సంకల్పించడం జరిగింది. ఇందుకోసం జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచీ, చేనేత, జౌళి శాఖా విస్తరణ సిబ్బంది ద్వారానూ పరపతి సౌకర్యాల సమీకరణకు గట్టిగా కృషి చెయ్యవలసి వుంది. ఈ సంఘాలకు కావలసిన నూలు, రంగులు, రసాయనాలూ మొదలైన ముడి సరుకులు సరఫరా చేసే బాధ్యత రాష్ట్ర జౌళి పరిశ్రమాభివృద్ధి సంస్థకి, "ఆప్కో" (APCO) సంస్థకీ అప్పగించాలని సంకల్పించడం జరిగింది. చేనేత కారులకు శిక్షణ యివ్వటం, వారికి కావలసిన ముడి సరుకులు సరఫరా చెయ్యటం—ఈ రెండు లక్ష్యాలనూ ప్రధానంగా దృష్టిలో వుంచుకుని పని చెయ్యవలసిందని రాష్ట్ర జౌళి పరిశ్రమాభివృద్ధి సంస్థని ఆదేశించడం జరుగుతోంది.

## రవాణా

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి ప్రస్తుత సంవత్సరపు బడ్జెటులో 16 కోట్ల 51 లక్షల రూపాయలు కేటాయించగా, 1980-81 సంవత్సరపు బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని 28 కోట్ల 47 లక్షల రూపాయలకి పెంచుతున్నాం. రవాణా సౌకర్యాలకి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలకి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న దృష్ట్యా ఈ కేటాయింపును పెంచడం జరిగింది. గ్రామ గ్రామానికీ బస్సు నడిపే పథకాన్ని పెద్ద ఎత్తున చేపట్టి, అప్పుడే 20 వేల గ్రామాలకు బస్సులు వెయ్యటం జరిగింది. 1980-81 లో మరో 8 వేల గ్రామాలకి బస్సులూ, జీపులూ నడపాలని సంకల్పం.

## విద్య

విద్యకొరకు ప్రణాళిక-ప్రణాళికేతర కేటాయింపు ప్రస్తుత సంవత్సరంలో 188 కోట్ల 13 లక్షల రూపాయల నుండి 188 కోట్ల 91 లక్షలకు పెరుగగా, వచ్చే సంవత్సరానికి ఈ మొత్తం 193 కోట్ల 55 లక్షల రూపాయలకు పెరిగినది.

6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలు 1978-79 లో 49 లక్షల 25 వేల మంది పాఠశాలల్లో చేరగా, 1979-80లో ఇలాంటి బాలల సంఖ్య 51 లక్షల 88 వేలకి పెరిగింది. 1980-81 లో ఈ సంఖ్య 55 లక్షల 9 వేలకి పెరగగలదని భావిస్తున్నాం. 11-13 సంవత్సరాల మధ్యవయసు గలవారి సంఖ్య 1978-79 లో 7 లక్షల 71 వేలు కాగా, 1979-80 లో ఆ సంఖ్య 8 లక్షల 86 వేలకి పెరిగింది. వచ్చే ఏడాది ఈ సంఖ్య 9 లక్షల 65 వేలకి పెరగ గలదని ఆశిస్తున్నాం.

ప్రస్తుత సంవత్సరంలో 2,984 S.G.B.T. ఉపాధ్యాయ పదవులూ, ఆరు వందల B.Ed. ఉపాధ్యాయ పదవులూ మంజూరయినాయి, ఈ ఉద్యోగాలన్నిటికీ మొత్తం సాలీనా 210 లక్షల 48 వేల రూపాయలు ఖర్చవుతుంది.

9–18 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లల్లో చదువు మధ్యలో మానివేసిన వారికీ, అసలు బడిలో చేరనివారికి చదువునేర్పే ఉద్దేశ్యంతో 1979–80 లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కేంద్ర సహాయంతో ప్రారంభించడం జరిగింది. ఇలాంటి విద్యాకేంద్రాలు ఈ ఏడాది 2,640 ప్రారంభించాం. 1980–81 లో మరో 1,820 కేంద్రాలు ప్రారంభించాలని భావిస్తున్నాం. 1980–81 సంవత్సరాంతానికి ఈ కేంద్రాల్లో మొత్తం 99 వేల మంది బాల బాలికలు చేరగలరని అంచనా. ఈ పథకానికి మొత్తం 78 లక్షల 26 వేల రూపాయలు ఖర్చవుతుంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ ఖర్చు చెరి సగమూ భరిస్తాయి.

ప్రభుత్వ రంగంలో ఈ ఏడాది రెండు డిగ్రీ కళాశాలలూ, తొమ్మిది జూనియర్ కళాశాలలూ మంజూరయినాయి. నాలుగు డిగ్రీ కళాశాలలూ, పది జూనియర్ కళాశాలలూ ప్రారంభించడానికి ప్రయివేటు సంస్థలకు అనుమతి యివ్వడం జరిగింది.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నిటికీ బ్లాకు గ్రాంట్లు పెంచడమే కాక, అభివృద్ధి గ్రాంట్లుగా నాగార్జున విశ్వవిద్యాలయానికి 134 లక్షల 21 వేల రూపాయలూ, కాకతీయ విశ్వవిద్యాలయానికి 174 లక్షల 95 వేల రూపాయలూ ఇప్పటి వరకూ ఇవ్వడం జరిగింది.

ఈ ఏడాది ఇంటర్మీడియేట్ స్థాయిలో ఇంజినీరింగ్ మరియు సాంకేతిక శాస్త్రం, వ్యవసాయం, పశు సంవర్ధన, హోమ్ సైన్స్, వాణిజ్యం, వ్యాపార నిర్వహణ మొదలైన వాటిలో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించటం జరిగింది. వైద్య, ఆరోగ్య రంగాలకి సంబంధించిన కోర్సులుకూడా ప్రవేశపెట్టె విషయాన్ని ప్రభుత్వం గట్టిగా పరిశీలిస్తోంది.

కళాశాల విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగుపరచి, వారికి క్రమశిక్షణనూ, కష్టించి పని చెయ్యటంలో వున్న గౌరవాన్ని తెలియపరచి, వారిలో జాతీయ భావాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో డిగ్రీలిచ్చేముందు వారిచేత "ఫీల్డువర్కు" చేయించే పద్ధతిని ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1980–81 విద్యా సంవత్సరం నుంచి ఈ పథకాన్ని జిల్లాకు రెండు కలాశాలల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆశిస్తోంది.

ప్రాథమిక విద్యా ప్రమాణాలను అభివృద్ధి పరిచే ఉద్దేశ్యంతో ఏర్పడిన అభ్యుదయ ప్రాథమిక విద్యాసంస్థ 55 వేలమంది బాల బాలికలకి యూనిఫారం సరఫరా చేసింది. రెండు లక్షల మంది పిల్లలకి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తోంది. "పనికి ఆహారం" పథకం కింద అదనపు క్లాసు రూములు కట్టడానికిగాను ఈ సంస్థ 16 జిల్లాలకి 16 లక్షల రూపాయలు విడుదలచేసింది. ఎన్నిక చేసిన ఆదర్శ పాఠశాలల్లో వంద వంటగదుల నిర్మాణాన్ని కూడా ఈ సంస్థ చేపట్టింది. ఇందుకయ్యే 15 లక్షల రూపాయల ఖర్చులో, 6 లక్షల 75 వేల రూపాయలు "కేర్" సంస్థ యిస్తుంది. మిగతా 8 లక్షల 25 వేల రూపాయలూ రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. ముందుముందు మరో రెండువందల వంటగదులు నిర్మించాలనికూడా ఈ సంస్థ సంకల్పించింది.

ఈ ఏడాది నవంబర్ మాసాంతానికి 15-35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరక్షరాస్యులైన వయోజనులను సుమారు రెండు లక్షల 7 వేల మందిని విద్యావంతుల్ని చెయ్యటం జరుగుతుంది. వయోజనవిద్యా పథకాలకిగాను ప్రణాళికలో 116 లక్షల 40 వేల రూపాయలు కేటాయించడమైంది.

ప్రస్తుత సంవత్సరంలో రెండు నివాస విద్యాపాఠశాలలు మంజూరైనాయి వీటిలో విశాఖపట్నం జిల్లా ఎగువసీలేరువద్ద నెలకొల్పిన పాఠశాల గిరిజన బాలురకి రంగారెడ్డి జిల్లా వికారాబాద్‌లోని పాఠశాల బాలికలకి విద్యాబోధన చేస్తాయి.

పూర్తిగా ప్రభుత్వ సహాయంతో నడిచే బోధనా సంస్థల సిబ్బంది జీతాలు ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా ఇవ్వడానికి నిర్ణయించింది. అయితే ఇందుకు సంబంధించిన ఆ సంస్థల నిర్వాహకులు సిబ్బందితోనూ, ప్రభుత్వంతోనూ విడివిడిగా ఒప్పందాలు కుదుర్చుకోవలసి వుంటుంది. పాక్షికంగా సహాయం పొందే సంస్థల విషయంలో జీతాలు చెల్లింపు ఏ విధంగా జరగాలన్న విషయాన్ని పరిశీలించేదుకుగాను ఒక సంఘాన్ని నియమించాలని నిర్ణయించడం జరిగింది. కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో సిబ్బందికి నరాసరి జీతాలు చెల్లించే పద్ధతిని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వానికిందువల్ల అదనంగా ఏమీ ఖర్చు కాకూడదన్న షరతుపై జీతాలు చెల్లించే విషయాన్ని యీ సంఘం పరిశీలిస్తుంది.

## వైద్యం, ప్రజారోగ్యం

### వైద్యం

వైద్య రంగానికి 1979-80లో 91 లక్షల 29 వేల రూపాయలు కేటాయించగా, 1980-81 బడ్జెటులో, ఈ మొత్తాన్ని 180 లక్షల 29 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణంలోవున్న వైద్యసంస్థల భవనాలు పూర్తి చెయ్యడానికీ, పూర్తయిన భవనాలకు కావలసిన సిబ్బందినీ సామగ్రిని సమకూర్చడానిక్గాను ఈ అదనపు కేటాయింపు జరిగింది. హైదరాబాదులో కింగ్ కోటీలో ఇటీవలే ప్రారంభమైన ఆస్పత్రిలో ముస్ముందు మొత్తం 750 పడకల ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది. నిజాం ఆర్థోపెడిక్స్ సూపర్ స్పెషాలిటీస్ ఆస్పత్రి ఆవరణలో నెలకొల్పదల్చిన వైద్యశాస్త్ర విషయాల సంస్థతో కింగ్ కోఠి ఆస్పత్రిని అనుబంధించడం జరుగుతుంది.

### ప్రజారోగ్యం

ఈ రంగంలో కూడా ప్రణాళికా పెట్టుబడి బాగా పెరిగింది. 1979-80 బడ్జెట్‌లో ఇందుకోసం 184 లక్షల 91 వేల రూపాయలు కేటాయించగా, వచ్చే ఏడాది 598 లక్షల 25 వేల రూపాయలను వెచ్చించబోతున్నాం. జాతీయ అభివృద్ధి సమితి చేసిన నిర్ణయ ప్రకారం అనేక కేంద్ర పథకాలు రాష్ట్ర రంగానికి బదిలీ చేసిన కారణంగా ఈ కేటాయింపు పెరిగింది.

భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు, స్వీడన్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల సహకారంతో, ద్వితీయ భారత జనాభా పథకం అన్న పేరుతో, కుటుంబ సంక్షేమ కార్యక్రమాన్ని చేపట్టింది. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాల్లో ఈ ఏడాది ఏప్రెల్ నుంచి ఐదేళ్ళపాటు 91 కోట్ల 66 లక్షల రూపాయల ఖర్చుతో ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది. ఈ మూడు జిల్లాల్లోనూ, ఇందుకయ్యే ఖర్చులో మామూలుగా ప్రణాళికలో కేటాయించిన మేరకు మాత్రమే రాష్ట్రప్రభుత్వం భరించవలసి వుంటుంది. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను ముమ్మరంగా అమలు జరపడమే ఈ పథకం లక్ష్యం. ఈ లక్ష్య సాధనకుగాను రాగల అయిదేళ్ళ కాలంలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తాలూకా ఆస్పత్రుల స్థాయిని పెంచడం కూడా జరుగుతుంది.

## పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరా, మురుగునీటి పారుదల పథకాలు

ఈ పథకాలకోసం ప్రస్తుత సంవత్సరపు సవరించిన అంచనాల ప్రకారం 10 వందల 23 లక్షల రూపాయలూ, వచ్చే సంవత్సరపు బడ్జెటులో 985 లక్షల రూపాయలూ కేటాయించడం జరిగింది.

ఈ 985 లక్షల రూపాయల్లోనూ, మంజీరా నీటిసరఫరా పథకపు రెండోదశకి, హైదరాబాదు నగర నీటిసరఫరా విధానాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కలిపి 390 లక్షల రూపాయలు కేటాయించాం. మంజీరా పథకపు రెండో దశ 1980-81 సంవత్సరాంతానికి పూర్తి కాగలదని భావిస్తున్నాం. మంజీరా పథకపు మూడో దశ, అంటే, సింగూరు ప్రాజెక్టుకయ్యే ఖర్చుకి కూడా మరో రెండుకోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మునిసిపాలిటీలో నీటిసరఫరా పథకాలకి కూడా, 1980-81 ప్రణాళికలో 3 కోట్ల 45 లక్షల రూపాయలు కేటాయించాం. ఈ మొత్తంలో జీవిత భీమా సంస్థ రెండు కోట్ల 11 లక్షల రూపాయలు రుణంగా యిస్తుంది.

### గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమాలు

గ్రామాల్లో మంచినీటి సరఫరా కార్యక్రమాలకి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. మొత్తం 88,802 గ్రామాల్లోనూ కుగ్రామాల్లోనూ, దిగుడు బావులు, గొట్టపు బావులు, రక్షిత నీటి సరఫరా పథకాలద్వారా మంచినీరు సరఫరా చెయ్యాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఈ కార్యక్రమంలో భాగంగా 1979-80 లో, 5,650 గొట్టపు బావులు త్రవ్వడం జరిగింది. చేపట్టిన 895 రక్షిత నీటి సరఫరా పథకాల్లోనూ 750 పథకాలు పూర్తయినయి. గొట్టపు బావుల తవ్వకానికి, రక్షిత నీటి సరఫరా పథకాలకి కేంద్రం నుంచి కూడా తగు సహాయం లభిస్తోంది, ఈ సహాయంతో ఇప్పటిదాకా 68 చిన్నతరహా రక్షిత నీటి సరఫరా పథకాలూ, 36 రక్షిత నీటి సరఫరా పథకాలూ పూర్తయినయి.

రాష్ట్రంలోని ఆరు జిల్లాలో నీటిలో ఫ్లోరిన్ శాతం ఎక్కువగావున్న గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసేందుగ్గాను నెదర్లాండ్స్ ప్రభుత్వ సహాయంతో మొత్తం 11కోట్ల 55 లక్షల రూపాయలు ఖర్చుకాగల ప్రత్యేక పథకాన్ని అమలు పరుస్తున్నాం. 1981-82 సంవత్సరాంతానికి ఈ పథకం పూర్తి కావలసి వుంది.

1980-81 లో గ్రామీణ నీటి సరఫరా పథకాలకోసం 925 లక్షల రూపాయలు కేటాయించాం.

## గృహ నిర్మాణ కార్యక్రమాలు

బలహీన వర్గాల వారికి ఇళ్ళు నిర్మించి యిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టింది. గ్రామ ప్రాంతాల్లో, అప్పుడే దాదాపు రెండు లక్షల 50 వేల మంది ప్రభుత్వ సహాయానికి స్వయంకృషిని జోడించి, తక్కువ ధరలో ఇళ్ళు కట్టుకున్నారు. వీరికా యిళ్ళ స్థలాలు కూడా ప్రభుత్వమే యిచ్చి ది. ఈ కాలనీలలో కావలసిన పౌర సౌకర్యాలు కూడా సమకూర్చడం జరుగుతోంది. మొత్తం 50 వేల ఇళ్ళకి ఇంటికొక బల్బు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని విద్యుచ్ఛక్తి మండలి ప్రారంభించింది. బలహీన వర్గాలవారికి యిళ్ళు కట్టించి యివ్వటంతోపాటు, కుటుంబానికొక పాడి పశువును పంపిణీచేసే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం అమలు పరుస్తోంది. దీనివల్ల ఆ ఇళ్ళలో వుండే బలహీనవర్గాలవారు తమ ఆదాయాన్నీ, జీవన ప్రమాణాన్ని పెంచుకోడానికి కూడా వీలు కలుగుతోంది. గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి విషయాల సంస్థ (HUDCO) సాధారణ భీమా సంస్థలవంటి వాటినుంచి రుణాలు తీసుకుని, తిరిగి చెల్లించగల ఆర్థికస్తోమతున్న వారికి పక్కా యిళ్లు నిర్మించి యిచ్చే బృహత్తర కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. ఈ పథకం ప్రకారం గ్రామ ప్రాంతాల్లో 10 వేల యిళ్ళు పట్టణ ప్రాంతాల్లో 20 వేల యిళ్ళు నిర్మాణంలో వున్నాయి. ఇందుకోసం (HUDCO) సంస్థనుంచి తగినంతగా రుణాలు సంపాదించటానికి ప్రభుత్వం కృషి చేసింది. 1971 నుంచి 1979 వరకు (HUDCO) నుంచి లభించిన రుణాలు మొత్తం 23 కోట్ల 75 లక్షల రూపాయలుకాగా, ఒక్క ఈ ఏడాదిలోనే, ఆ సంస్థ నుంచి 17 కోట్ల రూపాయల రుణాలు ప్రభుత్వం రాబట్టకలిగింది. తనదంటూ ఒక యిల్లు వుండాలనే ఆశలందరికీ ఫలింపజెయ్యాలనే ఉద్దేశంతో ఈ గృహ నిర్మాణ కార్యక్రమానికి కావలసిన సాంకేతిక, వ్యవస్థా పరమైన సహాయమంతా అందించగలిగే విధంగా, జిల్లా పరిపాలనా యంత్రాంగమంతటినీ సమాయత్తం చెయ్యటం జరిగింది. రాష్ట్రంలో ఇప్పటిదాకా ఇళ్ళ స్థలాలిచ్చిన 12 లక్షల కుటుంబాలు కూడా. తమ స్థలాల్లో స్వంత యిళ్ళు నిర్మించుకోవాలన్న తుది లక్ష్యంతో, ఈ కార్యక్రమాన్ని ఇదే విధంగా కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పిస్తోంది. సముద్ర తీరానికి 20 కిలోమీటర్లలోపు దూరాన వుంటూ, తుఫానులూ ఉప్పెనలూ మున్నగువాటికి గురయ్యే అవకాశమున్న వారికి కూడా, పక్కా యిళ్ళు కట్టించి యిచ్చే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కిబాధ్యత నప్పగించింది (HUDCO) రుణ సహాయంతో, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 11 వేల యిళ్ళ నిర్మాణాన్ని చేపట్టింది.

షెడ్యూల్డు జాతులవారి శీఘ్రపురోగమనం కోసంకూడా అనేక పథకాలను ప్రభుత్వం చేపట్టింది. అయితే ఆయా ప్రాంతాల్లో వుండవలసిన ప్రభుత్వ సిబ్బందికి నివాస సౌకర్యాలు లేకపోవడంతో ఈ కార్యక్రమాలు అమలు జరగటంలో అంతరాయాలు కలుగుతున్నాయి. ఈ ఇబ్బందిని తొలగించడం కోసం ఆయా ప్రాంతాలలో తాలూకా కేంద్రాలూ, సమితి కేంద్రాలూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్న చోట్ల ప్రభుత్వోద్యోగుల కోసం 3,434 యిళ్ళను గృహ నిర్మాణ మండలి వారు నిర్మిస్తారు.

పోలీసు గృహనిర్మాణ సంస్థ ఇప్పటిదాకా 7 కోట్ల 80 లక్షల రూపాయల ఖర్చుతో 3,216 ఇళ్ళను నిర్మించింది. మరో 1,690 ఇళ్ళ నిర్మాణం వివిధదశల్లో జరుగుతోంది. ఈ నిర్మాణానికి సుమారు 4 కోట్ల 21 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా.

బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాలు:—సమాజంలోని బలహీనవర్గాల వారికి—ప్రత్యేకంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల వారికి సహాయ మందించి, వారి అభ్యుదయానికి తోడ్పడి, ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుపరుస్తున్న సంగతి గౌరవసభ్యులకి తెలిసిన విషయమే.

అఖిల భారత సర్వీసులకి సంబంధించిన పరీక్షలకు హాజరయ్యే బలహీనవర్గాల అభ్యర్థులకు తగు శిక్షణా సౌకర్యాలు కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక సొసైటీని నమోదు చేసింది.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ రెండు లక్షల మందికి పైగా మొత్తం 31 కోట్ల 47 లక్షల రూపాయల మేరకు సహాయ మందించింది. కేంద్రప్రభుత్వం ఈ సంస్థ కార్యకలాపాల్లో పాలుపంచుకోవడం ప్రారంభించింది. షెడ్యూల్డు కులాలకి చెందిన యింకా అనేక కుటుంబాలవారికి తోడ్పడగలిగే విధంగా కేంద్రం ఈ సంస్థకు మరింత సహాయమందించగలదని ఆశిస్తున్నాము.

ప్రభుత్వ స్థలాలు వున్న చోటల్లా వాటిని ఇళ్ళస్థలాలుగా పంపిణీచెయ్యటం జరుగుతోంది. అవసరమైనచోట కలెక్టర్లు ప్రైవేటు స్థలాలు తీసుకొని, బలహీన వర్గాల వారికి పంపిణీ చేస్తున్నారు. 1979 సంవత్సరాంతానికి ఇళ్ళస్థలాలుగా ఇవ్వడానిగ్గాను 50 వేల 600 ఎకరాల ప్రైవేటు భూములు తీసుకోవడం జరిగింది. ఇదికాక 21 వేల 384 ఎకరాల ప్రభుత్వ భూములు ఇళ్ళస్థలాలుగా పంచడం జరిగింది. మొత్తం 11,49,741 కుటుంబాలకిప్పటివరకూ ఇళ్ళస్థలాలు లభించాయి. 1978–79 సంవత్సరం వరకూ ఈ స్థలాల పంపిణీ కోసం 23 కోట్ల 77 లక్షల రూపాయలు ఖర్చయింది. ఇళ్ళ స్థలాలకు కావలసిన భూమి కొనడానికి, స్థలాల పంపిణీకి, స్థలాలిచ్చిన వారికి ఇళ్ళు కట్టుకోవడంలో సహాయపడటానికి 11 కోట్ల రూపాయల చొప్పున 1979–80 మరియు 1980–81 సంవత్సరాలలో ఖర్చు పెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారిపై జరిగిన అత్యాచారాల్లో భారతీయ శిక్షాస్మృతి, 1955 సంవత్సరపు పౌర హక్కుల రక్షణ చట్టం క్రిందికి వచ్చే నేరాలను త్వరగా విచారించడానికిగాను తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, మహబూబ్‌నగర్, కడప, చిత్తూరుజిల్లాలలో ప్రత్యేక సంచార న్యాయస్థానాలను ప్రభుత్వం మంజూరు చేసింది. పౌరహక్కుల రక్షణచట్టాన్ని సక్రమంగా అమలు పరిచే యంత్రాంగాన్ని పటిష్టం చెయ్యడానికిగాను ప్రభుత్వం 16 లక్షల 2 వేల రూపాయలు కేటాయించింది. ఈ ఖర్చును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ భరిస్తాయి.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు మరియు వెనుకబడినతరగతులకు చెందిన వారికి పోస్ట్ మెట్రిక్ రెసిడెన్సియల్ స్కాలర్‌షిప్పుల రేట్లు, ప్రభుత్వ హాస్టళ్ళలో వుండే వారికి సబ్బులూ మొదలయినవి కొనుక్కోడానికి, ఆహార ఖర్చులకి యిచ్చే డబ్బు పెంచడం జరిగింది. షెడ్యూల్డు కులాల వారికిచ్చే స్కాలర్ షిప్పుల రేట్లు హరిజన క్రైస్తవ జాతికి చెందిన విద్యార్థులకి కూడా వర్తింప చేయటం జరిగింది. ఈ సదుపాయాలవల్ల ప్రభుత్వానికి అదనంగా సాలీనా 5 కోట్ల 25 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. వచ్చే ఏడాది మరికొన్ని ప్రభుత్వ హాస్టళ్ళు ప్రారంభించాలనీ, మరికొన్ని హాస్టల్ భవనాలు నిర్మించాలనీ సంకల్పించడం జరిగింది. బాలికల హాస్టళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది.

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, ఆ సంస్థల ద్వారానూ, సాధారణ రంగంలో ఉప ప్రణాళికా కార్యక్రమాల ద్వారానూ, గిరిజన సంక్షేమంపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఇంతే కాకుండా, ఉప ప్రణాళిక క్రిందికి రాని ప్రాంతాలలో గిరిజనులెక్కువగా వున్న చోట్ల మొత్తం 17 ప్రాంతాలను ఎన్నుకుని, సవరించిన ప్రాంతీయాభివృద్ధి పథకాల క్రింద సహాయమందించడం జరుగుతోంది, ఈ కార్యక్రమాలకి ఈఏడాది కేంద్రం నుంచి ప్రత్యేక సహాయం కూడా లభించింది. గిరిజనులలో "కొండరెడ్డి" జాతి వారికి సహాయం చెయ్యడానికి కూడా కేంద్రం తోడ్పాటుతో ఇలాంటి కార్యక్రమాలనే ఈ ఏడాది ప్రారంభించటం జరిగింది. "కోలం" జాతికి చెందిన మరో గిరిజన జాతివారికి సహాయం చెయ్యడానికి ఈ విధమైన మూడో పథకం కూడా రూపొందుతోంది,

వెనుకబడినవర్గాలవారికి, ఆర్థికంగా యితర బీదవర్గాలవారి సంక్షేమానికే ఉద్దేశించిన నిధులు కేవలము వారికోసమే వినియోగించేటట్లు చూడ్డానికిగాను 1980-81 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రత్యేక ఖాతా పద్దులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ఆదేశించింది.

సంస్థాపరమైన పెట్టుబడుల సమీకరణ

సహకార పరపతి :

1979 ఖరీఫ్ కాలంలో రాష్ట్రంలోని సహకార కేంద్ర బ్యాంకులు రైతులకి అల్పకాలిక రుణాలుగా 66 కోట్ల 11 లక్షల రూపాయలిచ్చాయి. ఈ రబీ

కాలంలో మరో 80 కోట్ల రూపాయల రుణాలివ్వాలని సంకల్పించాయి. 1978–79 లో యిచ్చిన రుణాలు 75 కోట్ల 14 లక్షల రూపాయలు కాగా, 1979-80 లో మొత్తం 96 కోట్ల 11 లక్షల రూపాయల రుణాలు రైతులకందిస్తున్నాయి. ఈ రుణాల మొత్తాన్ని 1980-81 లో 130 కోట్ల రూపాయలకి పెంచాలని సంకల్పం.

1979-80 సంవత్సరంలో, దీర్ఘకాలిక రుణాలుగా 55 కోట్ల రూపాయలు పంచాలన్నది రిజర్వు బ్యాంక్ నిర్ణయించిన లక్ష్యంకాగా, రాష్ట్రములోని వ్యవసాయాభివృద్ధి బ్యాంకులిప్పటి దాకా దాదాపు 31½ కోట్ల రూపాయల మేరకు రుణాలు పంపిణీ చేశాయి. ఈ సంవత్సరాంతానికల్లా, రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకును కోరడం జరిగింది. యంత్ర పరికరాలతో భూగర్భ జలాలను వినియోగంలోకి తెచ్చుకోడానికి, భూమి అభివృద్ధి, పాడిపరిశ్రమ అభివృద్ధి, గొర్రెల పెంపకం, తోటల పెంపకం, ఆయకట్టు అభివృద్ధి మొదలయిన అనేక వ్యవసాయ కార్యక్రమాల కోసం దీర్ఘకాలిక రుణాలివ్వడం జరుగుతోంది. ఈరుణాలలో ముఖ్యభాగం పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికిగాను రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి లభిస్తుంది. 1979-80 లో పంపిణీ చేసిన దీర్ఘకాలిక రుణాలలో 55 శాతం చిన్న రైతులకి, షెడ్యూల్డు జాతులవారికి లభించాయి. ఈ రుణ సహాయముతో 6,045 బావులు 1,245 గొట్టపు బావులు తవ్వడం జరిగింది. 4,808 ఆయిల్ ఇంజనులూ, 1,769 ఎలక్ట్రిక్ మోటార్లూ ఏర్పాటయినాయి. 2,620 పాత బావుల్ని బాగుచేశారు. 261 ట్రాక్టర్లూ రైతులకి లభించాయి.

1980-81 లో మొత్తం 60 కోట్ల రూపాయల మేరకు దీర్ఘకాలిక రుణాలు పంపిణీ చెయ్యటం జరుగుతుంది. ఇందులో 50 కోట్ల రూపాయలు అగ్రికల్చరల్ రీఫైనాన్సు అభివృద్ధి పరపతి పథకాల క్రిందా, మిగతా పదికోట్ల రూపాయలూ మామూలు కార్యక్రమాలకి పంపిణీ అవుతాయి. 1980-81 లో కూడా దీర్ఘకాలిక రుణాల పంపిణీ విషయములో చిన్నతరహా సేద్యపు నీరు, భూమి అభివృద్ధి కార్యక్రమాలకీ, వ్యవసాయంలో యంత్రాల వినియోగానికి ప్రాధాన్యం లభిస్తుంది.

వాణిజ్య బ్యాంకులు :

ప్రణాళికా కార్యక్రమాల అమలు కోసం బడ్జెట్ లో కేటాయించిన నిధులకి తోడుగా, సంస్థాపరమైన పెట్టుబడులు కూడా మనం పెద్దఎత్తున వినియోగించుకుంటున్నాం. జిల్లా పరపతి ప్రణాళికలు రెండో దఫా ఇప్పుడు రూపొందుతున్నాయి. 1980-82 సంవత్సరాల కాలంలో అమలు జరిగే ఈ ప్రణాళిక ప్రకారం 1980 లో బ్యాంకుల నుంచి మొత్తం 546 కోట్ల రూపాయల రుణాలు లభిస్తాయి సంస్థాపరమైన ఆర్థిక సహాయాన్ని సమీకరించేందుకుగాను వార్షిక ప్రణాళికలో ప్రాంతీయాభివృద్ధికి, వ్యక్తిగత సహాయం ప్రాతిపదికగల సన్నకారు

రైతుల లక్షవృద్ధి సంస్థకీ అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమాలకీ సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాలకి చెందిన కార్యక్రమాలకీ, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులు, స్త్రీలు, పిల్లల సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచే సంస్థలకి మూలధనంగా యివ్వడానికి తగు కేటాయింపులు జరిగాయి.

గ్రామ ప్రాంతాలలో వుండే సహకారిక రుణ సౌకర్యాలు సరిగా సమకూరేట్టు చూడ్డానికి, రాష్ట్రంలోని గ్రామ ప్రాంతాలలోనూ అటు పల్లెలూ, ఇటు పట్నాలూ కాని ప్రాంతాలలోనూ ఎక్కడెక్కడ బ్యాంకులు అవసరమౌతాయో జాగ్రత్తగా పరిశీలించి ఆ మేరకు లైసెన్సు లివ్వాల్సిందిగా రిజర్వు బ్యాంకు వారిని కోరడం జరిగింది. తదనుగుణంగా రాష్ట్రములోని బ్యాంకులు ఎక్కువగా ఉన్న 14 జిల్లాలలో వచ్చే ఏడాది 219 బ్యాంకు శాఖలు కొత్తగా తెరవడానికి రిజర్వు బ్యాంకు ఇటీవలే అనుమతి యిచ్చింది. అయితే బ్యాంకులు తక్కువగా వున్న ఈ 14 జిల్లాలలో యింకొక 110, మిగతా తొమ్మిది జిల్లాలలో 149, మొత్తము మరో 259 బ్యాంకు కార్యాలయాలు తెరవడానికి లైసెన్సు లివ్వాల్సిందని మేము రిజర్వు బ్యాంకు వారిని గట్టిగా కోరుతున్నాం.

1979-80 లో 'శ్రీ అనంత గ్రామీణ బ్యాంకు' పేరుతో మరో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనంతపూరు కేంద్ర స్థానంగా 1979 నవంబర్ ఒకటో తేదీన ఏర్పడింది. దీంతో కలిపి, రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకులు నాలుగైనాయి. ఈ గ్రామీణ బ్యాంకులు బాగా పని చేస్తున్నాయి. వీటి రుణాలు-డిపాజిట్ల నిష్పత్తి వంద శాతానికి పైగా వుంది, వీటిలో ఒక బ్యాంకు 307.25 శాతం రుణాలు-డిపాజిట్ల నిష్పత్తిని సాధించింది. రాష్ట్రంలో మరికొన్ని గ్రామీణ బ్యాంకులు తెరవడానికి చెందిన ప్రతిపాదనలు త్వరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబోతున్నాం. అనంతపురంలో కొత్తగా గ్రామీణ బ్యాంకు తెరవడంవల్లా, గ్రామీణ ప్రాంతాలలోనూ, పల్లెలూ పట్నాలు కాని చోట్లా ఎన్నో బ్యాంకు శాఖలు మంజూరు కావడంచేతా, ఆయా ప్రాంతాలోని రుణాల అవసరాలు చాలా మటుకు తీరుతాయి. ఇందువల్ల ముఖ్యంగా బలహీన వర్గాల వారికి మరింత లాభం సమకూరుతుంది.

1979 మేలో వచ్చిన అతి తీవ్రమైన తుఫానువల్ల దెబ్బతిన్నవారి సహాయానికీ, పునరావాసానికీ గాను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున బ్యాంకుల వారి సహాయాన్ని సమీకరించింది. తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలో సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకుల నుంచి 61 కోట్ల రూపాయల మేరకు రుణాలు రాబట్టగలిగాం. రైతులు మళ్ళీ పంటలు వేసుకోడానికీ, పాడి పశువులు కొనుక్కోడానికీ, చేనేతవారి, వృత్తి పనివారి పునరావాసానికీ ఈ రుణాలెంతగానో ఉపకరించాయి.

ప్రపంచ బ్యాంకు సహాయంతో ఏర్పడిన వ్యవసాయ పెట్టుబడి అభివృద్ధి సంస్థ రెండవ పథకం క్రింద మనకి తగినంత సహాయం సకాలంలో లభించింది.

1979 డిసెంబరులో, ఈ పథకం ముగిసేనాటికి ఈ సంస్థ మొత్తం మూడు వందల కోట్ల రూపాయలకి పైగా పంపిణీ చెయ్యగా, అందులో మన రాష్ట్రానికి 62 కోట్ల రూపాయలకి పైగా లభించింది.

భూకమతాల గరిష్ఠ పరిమితి : భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం క్రింద మొత్తం 4,44,218 డిక్లరేషన్లు దాఖలు కాగా, ఈ ఏడాది జనవరి ఒకటోతేది నాటికి, వీటిలో 4,43,785 కేసుల్ని వివాద విచారణా సంఘాలు పరిష్కరించాము. మొత్తం 11 లక్షల 8 వేల ఎకరాల భూమిని మిగులు భూమిగా నిర్ణయించాయి. అయితే ఇందులో 6 లక్షల 12 వేల ఎకరాల భూమికి సంబంధించి కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. కాగా, 4 లక్షల 95 వేల ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి వీలుగా వుంది. ఇందులో 3 లక్షల 72 వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, లక్షా 71 వేల మందికి 2 లక్షల 57 వేల ఎకరాలు ప్రభుత్వం పంపిణీ చేసింది.

పట్టణ భూముల గరిష్ఠ పరిమితి : హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం గుంటూరు, వరంగల్లు పట్టణాలలో ఈ పథకం అమలోవుంది. ఇప్పటిదాకా మొత్తం 27,046 డిక్లరేషన్లు దాఖలు కాగా, వాటిలో 15,877 డిక్లరేషన్ల విచారణ పూర్తయింది. మిగతావాటి విచారణ జరుగుతోంది 1,325 కేసులో 694 హెక్టార్ల మేరకు మిగులు భూమి వున్నట్టు తేల్చారు. ఇందులో చట్టంలోని 10 (3) సెక్షను క్రింద 9 కేసులో హైదరాబాద్‌లోని 54 హెక్టార్ల భూమి ఇప్పటికే ప్రభుత్వ స్వాధీనమైంది. మిగులు భూమిని ప్రభుత్వ శాఖలకి, గృహ నిర్మాణ మండలికి ఇతర సంస్థలకి పంపిణీ చేయుటకు ఉద్దేశించబడింది

ఉద్యోగులకు సదుపాయాలు : ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతర ఉద్యోగులకు, 1979–80 లో అనేక సదుపాయాలు కలిగించడం జరిగింది.

పే రివిజన్ కమిషనర్ సూచించినట్లు ఉద్యోగుల జీతాల స్కేళ్ళు, రిటయిర్ మెంట్ సదుపాయాలు ప్రభుత్వం అంగీకరించిన విషయం గౌరవ సభ్యులకి తెలుసు ఇందువల్ల సాలీనా అదనంగా 31 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా.

తదుపరి సవరించిన స్కేళ్ళలో ఉద్యోగుల జీతాలు నిర్ణయించే పద్ధతిలో కూడా కొన్ని మార్పులు చెయ్యడం జరిగింది. తాలూకా కేంద్రాలలో పనిచేసే ఉద్యోగులకి కాంపెన్‌సేటరీ అలవెన్సుకు బదులు జీతంలో నాలుగు శాతం చొప్పున ఇంటి అద్దె అలవెన్సును ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కొక్క ఉద్యోగికి 50 రూపాయల చొప్పున ఉదార వేతనం (Ex-gratia Payment) యివ్వడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. వీటన్నిటికీ కలిపి మరో 7 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

ఇది కాకుండా, పోలీసు సిబ్బందికి సమకూర్చిన కొన్ని సదుపాయాలవల్ల ప్రభుత్వానికి సాలీనా 5 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

వైద్య శాఖలోని డాక్టర్లకి కూడా కొన్ని సదుపాయాలు కలిగించడం జరిగింది. కొన్ని షరతులపై, వర్క్ చార్జ్డ్ (Work-charged) ఉద్యోగుల్ని ఖాయ పర్చడానికి. కొన్ని రకాల కంటింజెంట్ ఉద్యోగాలను నాలుగో తరగతి ఉద్యోగులుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఎయిడెడ్ సంస్థల్లో పనిచేసే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కూడా కొన్నిసదుపాయాలు సమకూరాయి. పే రివిజన్ కమిషనర్ సూచించిన ప్రకారం ప్రత్యేక వేతనాలు (Special Pays) యివ్వాలని కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. వీటన్నిటికి 7 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా.

1979–80 సంవత్సరంలో. 1979 నవంబరు ఒకటో తేదీ నుంచీ అమలోకి వచ్చేట్లుగా పెంచిన కరువుభత్యంవల్ల ఒక పూర్తి సంవత్సరానికి 7 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

పరిపాలనా ప్రమాణాల పెంపుదల :—1979–84 సంవత్సరాల మధ్యకాలంలో, కోర్టులు, పోలీసు, జైళ్ళు, రివిన్యూ మరియు ట్రైబల్ వాటికి సంబంధించిన పరిపాలనా ప్రమాణాలు పెంచడానిగ్గాను ఏడవ ఆర్థిక విచారణాసంఘం 19 కోట్ల 60 లక్షలరూపాయలు గ్రాంటు సిఫార్సుచేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ 182 లక్షల 60 వేల రూపాయలు మంజూరుచేసింది. ఇందులో పోలీసు సిబ్బంది ఇళ్ల నిర్మాణానికి 150 లక్షలూ, న్యాయస్థానాలు నెలకొల్పడానికి 8 లక్షల 66 వేలు, జైళ్లలో సౌకర్యాలకి 13 లక్షల 94 వేలు, గిరిజనప్రాంతాల్లో భవనాల నిర్మాణానికి 10 లక్షలు కేటాయించడం జరిగింది. 1980-81 బడ్జెట్ పోలీసుల ఇళ్ల నిర్మాణానికి 325 లక్షలు, కోర్టులకి 20 లక్షలు, జైళ్లకి 35 లక్షలు రివిన్యూ భవనాలకి, గిరిజన ప్రాంతాల్లో నివసించే ఉద్యోగుల భవనాలకి, భత్యాలకి 127 లక్షలు — మొత్తం 507 లక్షల రూపాయలు కేటాయించాం.

అకౌంటింగ్ విధానాన్ని మరింత పటిష్టం చెయ్యడానికిగాను రాష్ట్రానికి సంబంధించిన నెలవారీ అకౌంట్లన్నీ కంప్యూటర్ల ద్వారా తయారుచేస్తున్నాం. ఇందువల్ల అనేక లాభాలున్నాయి ఇందువల్ల ఖర్చుమీదా, ఆదాయ వ్యయ మార్గాలపైనా అదుపు పెరగటమే కాకుండా బడ్జెట్ మరింత బాగా రూపొందించడానికి కూడా వీలు కలుగుతుంది. ఆదాయ, వ్యయాలు ఎలావుంటున్నాయో, మనం కావాలనుకున్నప్పుడల్లా పరిశీలించి చూసుకోడానికి వీలవుతుంది. అనుభవం కొద్దీ ఈ విధానాన్ని మరింత మెరుగు పర్చగలమని మేమాశిస్తున్నాం.

వివిధ రంగాల్లో ప్రభుత్వం అమలుపరిచే వివిధ కార్యక్రమాలను స్థూలంగా వివరించాను. ఇప్పుడు సభవారికి సమర్పించిన 1980–81 బడ్జెట్‌లో వెల్లడించిన ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తాను.

1978–79 అకౌంట్లు:— 1978–79 సంవత్సరములో సవరించిన అంచనా ప్రకారం 69 కోట్ల 20 లక్షల రూపాయల మిగులు వుంటుందని భావించగా, 117 కోట్ల 13 లక్షల రూపాయల రివిన్యూ మిగులు లభించింది మన పన్నుల రాబడి ముఖ్యంగా అమ్మకంపన్ను, ఎక్సైజుపన్ను గనుల, ఖనిజాల రాబడి పెరగటంవల్ల, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో అందించిన సహాయంకూడా పెరగటంవల్లా ఇంత మిగులు సాధ్యమైంది.

1978-80 సవరించిన అంచనా :— 1979-80 బడ్జెట్ అంచనా ప్రకారం రివిన్యూ ఖాతాలో 107 కోట్ల 19 లక్షల రూపాయల మిగులు వుంటుందని భావించినా, సవరించిన అంచనాప్రకారం ఇది 56 కోట్ల 47 లక్షల రూపాయలు. భూమిశిస్తు రాబడి అనుకున్నంతగా లభించకపోవడంవల్ల, ఎన్నికలు, వడ్డీల చెల్లింపు, జీతాల హెచ్చింపు, రిటయిర్ మెంట్ సదుపాయాల పెంపుదల మొదలైనవాటి కోసం ఎక్కువ ఖర్చు అయినందువల్లా మిగులు తగ్గింది. 1979-80 సంవత్సరపు బడ్జెట్‌లో 74 కోట్ల 86 లక్షల రూపాయల తరుగుదల వుంటుందని మొదట భావించగా ఇప్పుడు 22 కోట్ల 78 లక్షల రూపాయల తరుగుదలతో ముగియగలదని ఆశిస్తున్నాం. రాష్ట్ర రిజర్వ్ నిధుల వినియోగాన్ని లెక్కలోనికి తీసుకొని యీ అంచనా వేయబడింది.

1980-81 బడ్జెటు అంచనా:- 1979-80 సంవత్సరపు సవరించిన అంచనా ప్రకారం 57కోట్ల 47లక్షల రూపాయల మిగులు చూపగా,వచ్చే ఏడాది 97 కోట్ల 27లక్షల రూపాయల మేరకు రివిన్యూ మిగులు వుంటుందని భావిస్తున్నాం.పన్నుల రాబడి పెరిగినందువల్లా, అనావృష్టి సహాయ కార్యక్రమాల కోసం 1979-80 సవరించిన అంచనాల్లోని కేటాయింపులు 1980-81 అంచనాలో లేనందున, ఈ పెరుగుదలకు అవకాశాలు ఏర్పడినాయి. వచ్చే సంవత్సరపు బడ్జెట్ అంచనా ప్రకారం మొత్తం 185 కోట్ల 72 లక్షల రూపాయల మేరకు ప్రణాళిక కార్యక్రమాలకు కేంద్ర సహాయం లభిస్తుంది మొత్తంమీద 1980-81 సంవత్సరపు బడ్జెటులో 30 కోట్ల 90 లక్షల రూపాయల లోటు వుండవచ్చు. ఈ సంవత్సర ప్రారంభంలోవున్న 22 కోట్ల 78 లక్షలు రూపాయల లోటుతో కలిపి, 1980-81 సంవత్సరాంతానికి ఈ లోటు మొత్తం 53 కోట్ల 68 లక్షల రూపాయలకి పెరిగే అవకాశముంది. రివిన్యూ బకాయిల వసూళ్ళ ద్వారానూ, ప్రణాళికేతర ఖర్చులు తగ్గించటం ద్వారానూ, అదనపు వనరుల సమీకరణ ద్వారానూ ఈ లోటును భర్తీ చెయ్యవలసి వుంది.

## ముగింపు

ఎప్పటికయినా అభివృద్ధి అనేది ఉన్న వనరుల మీద ఆధారపడి ఉంటుందని అవసరాల పెంపుదలకు గట్టి కృషి చేయవలసి వుంటుందని మనవి చేస్తూ గత సంవత్సరపు బడ్జెటు ప్రసంగాన్ని ముగించాను 1979-80లో, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విద్యుచ్ఛక్తి రేటూ, ప్రయాణపు ఛార్జీలూ పెంచడం ద్వారా, వనరుల సమీకరణకి పూనుకున్నాయి. నిర్వహణ ఖర్చులు పెరిగినందువల్ల ఈ విధంగా రేట్లూ, ఛార్జీలూ పెంచడం కొంత అవసరమైంది. అయితే, ఆయా సంస్థలు వచ్చే ఏడాది తమ ప్రణాళికా పెట్టుబడులు పెంచుకోడానికి కూడా ఈ అదనపు వనరులు వీలుకలిగిస్తున్నాము. విద్యుచ్ఛక్తి మండలి పెట్టుబడి 16 కోట్ల రూపాయలకి పైగానూ, రోడ్డు రవాణా సంస్థ పెట్టుబడి 12 కోట్ల రూపాయలకుపైగానూ పెరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వము వనరుల సమీకరణ కొరకు మోటారు వాహనాల పన్ను సవరింపు, అమ్మకం పన్ను, రాష్ట్ర ఎక్సైజు పన్నుల సర్దుబాటు చర్యలు మాత్రమే చేసినది. అయితే ఈ

చర్యలవల్ల రాష్ట్రానికవసరమైనంతగా వనర్ల సమీకరణ సాధ్యం కాలేదు. 1974 నుంచి. ప్రణాళికా పెట్టుబడులు ప్రతిసారీ తగినంతగా పెంచగలుగుతున్నామన్న సంగతి గౌరవ సభ్యులకి తెలుసు. ఒక వంక ఉద్యోగుల జీతాలు హెచ్చింపు వంటి ప్రణాళికేతరమైన ఖర్చుల్ని భరిస్తూనే, మరో వంక రిజర్వు నిధులు తగినన్ని వుండేట్టు చూసుకుంటూనే. ప్రభుత్వం ప్రణాళికా పెట్టుబడులు పెంచగలిగింది.

అయితే. ఇక ముందు కూడా ఇలాగే ఈ పరిస్థితి కొనసాగాలంటే అదనపు వనర్ల సమీకరణ ద్వారా రాష్ట్ర ఆర్థిక పునాదిని పటిష్టం చేసుకోవలసిన అవసరముంది భూమి శిస్తు విధానాన్ని మార్చుదల్చుకున్న విధంగానే, పన్నుల విధానంలో ఎన్నో మార్పులు చెయ్యాల్సిన అవసరముంది. పన్నుల భారం బలహీనవర్గాల వారిపై తక్కువగా పడేట్టుగానూ. తగు స్తోమతగలవారు, సంపన్నులూ, రాష్ట్రాభివృద్ధి కృషిలో మరింత ఎక్కువగా పాలు పంచుకునే విధాంగానూ పన్నుల విధానాన్ని అభ్యుదయకరంగా మార్చవలసివుంది. అయితే ఈ లక్ష్యసాధనతో పాటు అదనపు వనర్లు సమీకరణ లక్ష్యాన్ని మనం విస్మరించకూడదు ఆ విధంగా సమీకరించిన వనర్లు సక్రమంగా వినియోగం కావాలనీ వాటి లాభాలు సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు లభింపజెయ్యాలనీ కూడా మనం గుర్తుంచుకోవాలి. అభివృద్ధి ప్రణాళిలు రూపొందించడంలోనూ అమలు పర్చడంలోనూ ఇదే మా స్థిర లక్ష్యంగా వుంటుందని గౌరవ సభ్యులకి నేను హామి యిస్తున్నాను. రాష్ట్ర ప్రగతికి, సంపన్న సౌభాగ్యలకి, పునాదిగా చేపట్టే ఈ బృహత్తర కృషితో మాతో సహకరించవలసిందని తామందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతటితో నా ప్రసంగాన్ని ముగించి, సభవారిని యీ బడ్జెటును ఆమోదించమని కోరుచున్నాను.

జైహింద్

## ANNOUNCEMENT

re: Resignation of Sri A. Vasudeva Rao from Janatha Party.

Mr. Speaker :—I am to announce that I have received a letter from Sri A. Vasudeva Rao that he has resigned from Janatha Party and he would sit in the Assembly as an independent Member.

(Pause)

The House now stands adjourned till 8.30 a.m. on 25th February, 1980.

(The House then adjourned to meet again at 8.30 a.m. on Monday, the 25th February, 1980.)